మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 07, సంచిక: 344 | శుక్రవారం | 15-11-2024 | ఖమ్మం
Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar
పేజీలు: 12+8 | వెల రూ. 5.00

అవే చర్చలు..
అవే ప్రతిపాదనలు!

ప్రజలకు మళ్ళీ 'గడీ'ల పాలనా?

బ్రిటిషర్లను గడగడలాడించిన
బిర్సా ముండా

లోపలి పేజీల్లో

ఎమ్మెల్యే అభ్యర్థుల కనీస వయస్సు

21 ఏళ్ళకు కుదింపు

రాజ్యాంగ సవరణ జరిగేలా
అసెంబ్లీలో తీర్మానం

డిప్యూటీ సిఎం భట్టి, శాసనసభా
వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన

విద్యార్థులకు నాసిరకం భోజనం
సరఫరా చేస్తే జైలుకే

విద్యావ్యవస్థలో సమూల మార్పులు
తీసుకొచ్చి భవిష్యత్‌కు బాటలు : సిఎం

ప్రజాపక్షం/హైదరాబాద్

శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయస్సు 25 ఏళ్ల నుంచి 21వ సంవత్సరానికి తగ్గించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికి సంబంధించి రాజ్యాంగ సవరణ జరిగేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని డిప్యూటీ సిఎం భట్టి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు సిఎం సూచించారు. 21 ఏళ్లు నిండిన వారు ఐఎఎస్, ఐపిఎస్‌లుగా పని చేస్తున్నప్పుడు, 21 ఏళ్లు నిండిన వారు ఎంఎల్‌ఎలుగా కూడా రాణిస్తారని తాను బలంగా నమ్ముతున్నానని సిఎం అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్.బి స్టేడియంలో గురువారం నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, సిఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ విద్యార్థుల కోసం ప్రత్యేక యూనిఫామ్, పాఠ్యపుస్తకాలను తరువాయి 2లో

రిజర్వేషన్లు, నిధులు పెరగాలంటే

కులగణన అవసరం

జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నా, జనాభా ప్రకారం 50 శాతం రిజర్వేషన్లను పెంచాలన్నా కులగణన అవసరమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తలుపు తట్టాలంటే కులగణన చేపట్టాలని, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కులగణన సర్వే జరుగుతున్నదని వివరించారు. 2025లో కేంద్రం చేపట్టబోయే జనగణనలో కులగణన ఉండేలా ఒత్తిడి తీసుకురావాలని, తద్వారా రాజకీయంగా రిజర్వేషన్ పెరిగే అవకాశాలు ఉంటాయని వివరించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, ఉద్యోగ భర్తీలలో క్రీడాకారులకు రిజర్వేషన్లను కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కులగణన ద్వారా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండబోదని, దీనిపై తరువాయి 2లో

తొలుత జీవనోపాధి

తర్వాతే మూసీ పునరుజ్జీవం

- ప్రతి బాధితుడికీ సంపూర్ణ పరిహారం చెల్లించాలి
- ప్రభుత్వానికి మేధావులు, సామాజికవేత్తలు, సిపిఐ నాయకులు సూచన
- సర్కార్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- మూసీ ప్రక్షాళన అంటే ఇళ్లను కూలగొట్టడం కాదని ప్రభుత్వం గ్రహించాలి
- 'హైడ్రా కార్యకలాపాలు – మూసీనది ప్రక్షాళన – పేద, మధ్యతరగతి బాధితులకు ప్రత్యామ్నాయం'పై సదస్సులో వక్తలు

ప్రజాపక్షం /హైదరాబాద్

ప్రతి బాధితుడికి సంపూర్ణమైన పరిహారం చెల్లించడంతో పాటు జీవనోపాధినిచూపిన తర్వాతే మూసీ పునర్‌జ్జీవం చేపట్టాలని ప్రభుత్వానికి పలువురు మేధావులు, సామాజికవేత్తలు, సిపిఐ నాయకులు సూచించారు.మూసీ పునరుజ్జీవ ప్రక్రియతో ప్రభావితం కానున్న బాధితులతో ముందుగా ప్రభుత్వం చర్చించాలని వారు సూచించారు. ఈ సందర్భంగా బాధితుల తమ బాధలను, సమస్యలను పూర్తిగా మానవీయ కోణంలో పరిష్కరించాలన్నారు. జీవ నది అయిన మూసీ నదిని పునరుజ్జీవింప జేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే మూసీ ప్రక్షాళన అంటే కేవలం ఇళ్లను కూలగొట్టడం కాదని ప్రభుత్వం గ్రహించాలని వారు పేర్కొన్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ లోని దేశోద్ధరక భవన్‌లో సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ''హైడ్రా కార్యకలాపాలు– మూసీ నది ప్రక్షాళన– పేద, మధ్య తరగతి బాధితులకు ప్రత్యామ్నాయం' అంశంపై గురువారం సెమినార్ నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో ప్రొఫెసర్ జి.హరగోపాల్, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, మాజీ ఎంఎల్‌సి ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ప్రముఖ సంపాదకులు కె.శ్రీనివాస్, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ప్రసంగించారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్.బాలమల్లేష్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్.బోస్, తరువాయి 12లో

రెండు నెలల్లో లైఫ్ సైన్సెస్ పాలసీ

- సిఎం రేవంత్ రెడ్డి ప్రకటిస్తారని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి
- పది నెలల్లో రూ.35 వేల కోట్ల పెట్టుబడులు
- 51 వేల మందికి ఉద్యోగావకాశాలు

ప్రజాపక్షం / హైదరాబాద్

రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడి ఇంకా ఏడాది పూర్తి కాకుండానే లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించి అద్భుత విజయాలు సాధించినట్టు ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. మంగళవారం దేశ ప్రథమ ప్రధాని, ప్రజా స్వామ్య దార్శనికుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హైటెక్ సిటిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ పది నెలల కాలంలో రూ.35,820 కోట్ల పెట్టుబడు లకు ఒప్పందాలు జరిగాయని ఆయన తెలి పారు. 141 దేశీయ, బహుళ జాతి కంపెనీలు ఔషధ, టీకాలు, లైఫ్ సైన్సెస్, పరిశోధన రంగాల్లో నిర్మాణాలు మొదలు పెట్టడంతో పాటు కొన్ని వాటిని పూర్తి చేసుకుని తరువాయి 2లో

మదన్‌రెడ్డి, రాజ్‌కుమార్‌ల ఫోన్లు

చిరుమర్తి 'ట్యాప్'

విచారణలో వెలుగులోకి సంచలన విషయాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. కాంగ్రెస్ ఎంఎల్‌ఎ వేముల వీరేశం అనుచరులైన మదన్‌రెడ్డి, రాజ్‌కుమార్‌ల ఫోన్లను బిఆర్‌ఎస్ నేత, మాజీ ఎంఎల్‌ఎ చిరుమర్తి లింగయ్య ట్యాప్ చేసినట్లు విచారణలో తేలినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ నిమిత్తం చిరుమర్తి లింగయ్య గురువారం జూబ్లీహిల్స్ ఎసిపి వెంకటగిరి ముందు హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన విచారణ సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగింది. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో వేముల వీరేశం అనుచరులైన మదన్‌రెడ్డి, రాజ్‌కుమార్‌ల సెల్‌నెంబర్లను అదనపు ఎస్‌పిలు తిరుపతన్న, భుజంగరావులకు ఇచ్చినట్లు విచారణలో లింగయ్య అంగీకరించారు. లింగయ్య ఇచ్చిన ఈ రెండు సెల్‌నంబర్లను తిరుపతయ్య, భుజంగరావులు ట్యాపింగ్ చేశారని విచారణలో తేలినట్లు సమాచారం. అలాగే మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రత్యర్థుల కదలికలపై లింగయ్య తరువాయి 2లో

పార్టీ మారొద్దని ప్రభాకర్‌రావు

గన్‌తో బెదిరించాడు

ఎమ్మెల్యే వేముల వీరేశం సంచలన వ్యాఖ్యలు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు తన టేబుల్‌పై గన్ పెట్టి తనను పార్టీ మారవద్దని బెదిరించారని నకిరేకల్ ఎంఎల్‌ఎ వేముల వీరేశం సంచలన వ్యాఖ్యాలు చేశారు. గురువారం ఆయన సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరేశం మాట్లాడుతూ.. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో నల్గొండ జిల్లాలో డిస్ట్రిక్ ట్రైనింగ్ సెంటర్ (డిటిసి)లో 1300 మందిని కెటిఆర్, జగదీష్ రెడ్డి ఆదేశాలతో చిత్రహింసలకు గురిచేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ చేసింది, చేయించింది కెటిఆర్ అని స్పష్టం చేశారు. కెటిఆర్ దొంగచాటుగా ఫోన్ సంభాషణలు విన్నాడని పేర్కొన్నారు.

ఉపాధి కల్పనకు ప్రభుత్వం భూసేకరణ జరుపుతోంది...

కొడంగల్ లో దళిత,గిరిజన, బిసి బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపడానికి ,ఉపాధి కల్పనకు ప్రభుత్వం భూసేకరణ జరుపుతోందని ఎంఎల్‌ఎ వేముల వీరేశం తెలిపారు. పరిశ్రమలు వస్తే తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే అక్కసుతో కెటిఆర్ వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కెటిఆర్ కుట్ర తో అభివృద్ధిని అడ్డుకోవడానికి తరువాయి 2లో

ఢిల్లీ మేయర్, డిప్యూటీ పదవులు

మళ్ళీ 'ఆప్'కే

న్యూఢిల్లీ : ఢిల్లీ మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో ఆలస్యమైనాగానీ ఆమ్ ఆద్మీపార్టీ లేటెస్ట్ విజయాన్ని సాధించింది. ఢిల్లీ మేయర్ పదవిని, డిప్యూటీ మేయర్ పదవిని ఆమ్ ఆద్మీ పార్టీ తిరిగి స్వాధీనం చేసుకుంది. వాస్తవానికి ఎనిమిది నెలలక్రితం జరగాల్సిన మేయర్ ఎన్నికలు ఆలస్యంగా గురువారంనాడు జరిగాయి. షెడ్యూల్డు తెగకు చెందిన మహేశ్ ఖించి మేయర్ పదవిని గెలుచుకున్నారు. ఖించీకి 133 ఓట్లు వచ్చాయి. బిజెపి తరపు అభ్యర్థి కిషన్ లాల్ ఆయనపై పోటీపడి మూడు ఓట్ల తేడాతో ఓటమి చెందారు. కిషన్ లాల్‌కు 130 ఓట్లు వచ్చాయి. బిజెపికి చెందిన ఏడుగురు ఎంపీలు, ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన ఇద్దరు ఎంపీలు ఈ ఓటింగ్‌లో పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీకి తరువాయి 2లో

అధికారం కోల్పోయినప్పుడల్లా..

రెచ్చగొడుతున్నారు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ప్రజాపక్షం/హైదరాబాద్

అధికారం కోల్పోయినప్పుడల్లా బిఆర్‌ఎస్ నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ప్రభుత్వ వైఫల్యం ఏమిటో కెటిఆర్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ గురించి మాట్లాడాలంటే చాలా మాట్లాడవచ్చన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా?, రైతు రుణమాఫీ చేయడం వైఫల్యామా?, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ వైఫల్యామా? బిఆర్‌ఎస్ నేతలు చెప్పాలన్నారు. ఫార్మా క్లస్టర్స్ విస్తరణను వ్యతిరేకించడం బిఆర్‌ఎస్ బుద్ధి తక్కువ పని అన్నారు. కక్ష పూరిత రాజకీయాలకు కాంగ్రెస్ వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షంగా బిఆర్‌ఎస్ తన పాత్ర పోషించిందా అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజల చేత తరువాయి 2లో

కెటిఆర్ శిక్ష అనుభవించాల్సిందే

వికారాబాద్‌లో
అధికారులపై
దాడిచేసినవారిని
వదిలేది లేదు

టిపిసిసి చీఫ్
మహేష్‌కుమార్ గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్

వికారాబాద్‌లో అధికారులపై దాడికి పురికొల్పిన వారు శిక్ష అనుభవించాల్సిందేనని, ఈ కేసులో మొదటి ముద్దాయి మాజీ మంత్రి కె.తారకరామారావు అని, ఆయన శిక్ష అనుభవించక తప్పదని టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఫార్ములా కార్ రేస్ పేరుతో కెటిఆర్ ప్రజల డబ్బును దోచుకున్నారని, ఆయినా ఊరుకోవాలా అని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడిచేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసేక్తే లేదని, కెటిఆర్ నుండి ఫోన్ కాల్ వెళ్ళగానే పట్నం నరేందర్‌రెడ్డి తరువాయి 12లో

వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం

డెహ్రాడూన్ ఎన్ఇసి మీటింగ్‌లో
ఐజెయు అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి
డిమాండ్



శ్రీలంకలో పోలింగ్ ప్రశాంతం

బలమైన పార్లమెంట్ కావాలి: అనుర దిస్సానాయకె

కొలంబో : శ్రీలంక పార్లమెంటుకు గురువారం జరిగిన ఎన్నికల ఫలితాల్లో అధికార నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) పార్టీ ముందంజలో కొనుగుతోంది. ఉదయం ఏడుగంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగిసింది. సుమారు 65 శాతం వరకు పోలింగ్ నమోదయినట్లు శ్రీలంక ఎన్నికల కమిషన్ చైర్మన్ ఆర్.ఎం.ఎ.ఎల్.రత్నాయకె తెలిపారు. సెప్టెంబర్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పోలైన 79 శాతం కంటే ఈ సారి తక్కువ ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ ముగిసిన వెంటనే సాయంత్రం 4:15 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు ప్రారంభమైంది. పూర్తి ఫలితాలు అర్ధరాత్రికి వెలువడనున్నాయి. అయితే కడపటి వార్తలు అందేసరికి అధికార పార్టీ ముందంలో కొనసాగుతోంది. శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సానాయకె అధికార పగ్గాలు చేపట్టిన తరువాత ఆయన నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) కూటమికి పార్లమెంటు ఎన్నికలు తొలి పరీక్ష కానుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అనేక జిల్లాల్లో 50 శాతం కంటే తరువాయి 12లో

ట్రంప్‌కు ఇజ్రాయెల్ గిఫ్ట్‌గా..

లెబనాన్‌లో కాల్పుల విరమణ!



న్యూయార్క్ : లెబనాన్‌లో తాత్కాలికంగా కాల్పుల విరమణ చేపట్టి అమెరికా అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టేనాటికి డోనాల్డ్ ట్రంప్ దానిని బహుమతిగా ఇవ్వాలని ఇజ్రాయెల్ ప్రయత్నం చేస్తోందనీ, ఆ విధంగా ట్రంప్ దగ్గర మార్కులు సంపాదించేందుకు ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజిమన్ నేతన్యాహూ ప్రయత్నాలు చేస్తున్నారని 'వాషింగ్టన్ పోస్ట్' ఒక కథనం ప్రచురించింది. ఐతే ఈ సమయంలో కూడా యుద్ధం–కాల్పుల విరమణ రెండూ దాగుడుమూతల్లా కొనసాగుతాయని కూడా పరిశీలకులు భావిస్తున్నట్లు ఆ కథనం పేర్కొంది. ట్రంప్ మనసు చూరగొనేందుకు అడ్వాన్స్‌డ్ యత్నాలు చేసి విదేశాంగ విధానంలో విజయం సాధించాలని ఇజ్రాయెల్ భావిస్తోందని పేర్కొంది. సంక్లిష్టమైన పరిస్థితులు నెలకున్న మధ్యాసియా ప్రాంతంలో ఈ కాల్పుల విరమణ కేవలం తాత్కాలిక వ్యవహారంగానే ఉంటుందని కూడా పేర్కొంది. మధ్యాసియాలో యుద్ధం ముగిస్తానని ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ఆయన వైఖరి అదే. గతనెలలో నేతన్యాహూతో జరిపిన ఫోన్ సంభాషణలో ''హమాస్, హిజ్బొల్లాలతో యుద్ధం ముగించేందుకు మీరు ఏం చేస్తారో అది చేయండి'' అని ట్రంప్ కుండబద్దలుకొట్టినట్లు చెప్పారని కూడా వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో తెలియజేసింది.

అమెరికా అటార్నీ జనరల్‌గా వివాదాస్పద గాయట్

దిగువసభకు తక్షణం రాజీనామా

ట్రంప్ ఎంపికపై దిగ్భ్రాంతి



వాషింగ్టన్ : అమెరికా అటార్నీ జనరల్‌గా మట్ గాయట్ (42)ను డోనాల్డ్ ట్రంప్ నియమించారు. అత్యంత వివాదాస్పదుడైన గాయట్ పేరు ఎంపికతో సర్వత్రా దిగ్భ్రాంతి వ్యక్తమైంది. కానీ గాయట్ సంస్కరణవాది అనీ, అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్‌లో సమూల మార్పులు తీసుకువస్తాడనిభావిస్తున్నట్లు సోషల్ మీడియాలో ట్రంప్ ఒక పోస్టింగ్ పెట్టారు. అదేవిధంగా మొన్నటివరకూ డెమోక్రటిక్‌పార్టీలో పనిచేసిన కాంగ్రెస్ మహిళ తులసీ గబ్బార్డ్ (43)ను నేషనల్ ఇంటిలిజన్స్ డైరెక్టర్ పదవికి ఎంపిక చేశారు. తులసీ గబ్బార్డ్ అమెరికాకాంగ్రెస్‌లో సభ్యురాలుగా పనిచేసిన (2013–2021)మొట్టమొదటి హిందూ మహిళ. 2020లో ఆమె డెమోక్రటిక్‌పార్టీ తరపున అధ్యక్ష పదవికి అభ్యర్థిగా ఎంపికయ్యేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ ఏడాదిలోనే రిపబ్లికన్ పార్టీలో చేరారు. ఇప్పటివరకూ బైడెన్ పాలనలో మెర్రిక్ గార్లెండ్ అటార్నీ జనరల్‌గా పనిచేశారు. ఆయన స్థానంలోకి మట్ గాయట్ వస్తారు. అమెరికా ఫెడరల్ ప్రభుత్వంలో జస్టిస్ విభాగానికి అటార్నీ జనరల్‌గా వచ్చేదాది జనవరి 20 నుండీ గాయట్ వ్యవహరించే అవకాశం ఉంది. ఈ తాజా నియామకం జరగడంతో అమెరికా దిగువ సభ సభ్యుడు, ఫ్లోరిడా ఫస్ట్ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ అధికార ప్రతినిధిగా ఉన్న గాయట్ తక్షణం పదవికి రాజీనామా చేశారు. ఫ్లోరిడాలో ప్రముఖ రాజకీయవేత్త డాన్ గాయట్ కుమారుడు, నార్త్ డకోటాలో ప్రముఖ రాజకీయవేత్త జెర్రీ గాయట్ మనుమడే ఈ మట్ గాయట్. డోనాల్డ్ ట్రంప్‌కు చెక్కుచెదరని విధేయుడు గాయట్. ఐతే కాంగ్రెస్ సభ్యుడుగా ఆయన పదవీకాలమంతా అత్యంత వివాదాస్పదమైనదని 'న్యూయార్క్ టైమ్స్' తన కథనంలో తెలియజేసింది. దేశంలో తెల్లజాతీయులే ఉండాలని ట్రంప్‌తో సమానంగా బలమైన వాదనలు చేసేవ్యక్తులలో ప్రముఖుడు గాయట్. వలసలకు గాయట్ వ్యతిరేకి. దేశంలో తెల్లజాతీయులను మైనార్టీలుగా చేసే కుట్ర జరుగుతోందని ఆయన బలంగా నమ్ముతారు. ఈ సిద్ధాంతానికి యూరప్‌లో గట్టి మద్దతు ఉంది. అక్రమంగా డ్రగ్స్ ఉపయోగించేవాడని గాయట్‌పై తీవ్ర అభియోగాలు ఉన్నాయి.ఏ మాత్రంసభ్యతలేని వీడియోలను, ఫోటోలనుసభలో ఉండగానే ఆయన ప్రదర్శించేవాడని ఆరోపణలు ఉన్నాయి. తెలియని వయసులో ఉన్న పిల్లల అనుమతితోనే వారిపై చేసేవాడని, లైంగిక దోపిడీకి వారిని తరలించేవాడని కూడా ఆరోపణలున్నాయి. అనుతింపసాధ్యంగాని బహుమతులను ఆయన తీసుకునేవాడట.ఐతే అమెరికా జస్టిస్ విభాగం దర్యాప్తు చేసిన తర్వాత ఆయనపై ఎలాంటి కేసులూపెట్టలేదు.ఇప్పుడు అదేడిపార్ట్‌మెంట్ ఆఫ్‌జస్టిస్‌కు గాయట్ అటార్నీ జనరల్ కాబోతున్నారు.ట్రంప్ ఇప్పటికే ఎంతోమంది తన అనుచరులను కీలక బాధ్యతల్లో నియమిస్తున్నట్లు ప్రతిపాదనలు చేశారు. వీరిలో ఎలాన్‌మస్క్,వివేక్ రామస్వామిలాంటివారు ఉన్నారు. విదేశాంగ మంత్రిగా సేన్‌మార్కో రూబియోను నియమించారు. ఆయన మిలిటరీ ప్రముఖుడు. జాతీ య భద్రతా సలహాదారుగా మైక్ వాల్జ్‌ను ఎంపిక చేశారు. వీరిద్దరూ చైనా, ఇరాన్ వ్యతిరేకులే. ట్ర ంప్ కార్యాచరణకు ఉపయోగపడేవారే. రూబిన్ ఇప్పటికే చైనాదేశంలో చైనా వ్యతిరేకిగా ముద్రపడ్డారు.

బ్రెజిల్ సుప్రీం కోర్టుపై

ఆత్మాహుతిదాడి యత్నం

బ్రసిలియా: బ్రెజిల్ సుప్రీంకోర్టుపై ఆత్మాహుతి దాడి యత్నం జరిగింది. ఈ దాడిలో తనను తాను పేల్చుకున్న వ్యక్తి కోర్టు వెలుపల మరణించాడు. దీంతో పోలీసులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. మృతుణ్ణి ఫ్రాన్సిస్కో వాండర్‌లే లూయిస్‌గా గుర్తించారు. మాజీ అధ్యక్షుడు జైర్ బోల్స్‌నారోకు చెందిన లిబరల్ పార్టీ తరపున కౌన్సిల్ ఎన్నికల్లో నిలబడి ఓట మి చెందిన లూయిస్ తనను తాను పేల్చుకుని హింస సృష్టించేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడని భావిస్తున్నట్లు బ్రెజిల్ పోలీసు ఉన్నతాధికారులు చెప్పారు.ఈ ప్రాంతంలో రెండుసార్లు పెద్ద పెద్ద పేలు ళ్ళు సంభవించాయి. మొదట అతడు ఒక కారును పేల్చేశాడు. తర్వాత సుప్రీంకోర్టు వద్దకు వచ్చాడు. ఆ తర్వాత అతడి మృతదేహం కోర్టు బ యట పడి ఉంది. ఈ ఘటనలో ఇంకెవ్వరూ గాయపడలేదు. లూయిస్ మృతదేహాన్ని తనిఖీ చేసేందుకు రోబో సెర్చ్‌పార్టీని నియమించారు. రోబో అతడిని క్షుణ్ణంగా తనిఖీ చేసింది. టైమర్ బాంబును ఉపయోగించినట్లు రోబో సెర్చ్ పార్టీ వెల్లడించింది. ఇటీవలి సంత్సరాల్లో బోల్స్‌నారోకు చెందిన మితవాదుల నుండి సుప్రీంకోర్టుకు బెదిరింపులు పెరిగాయి.

'సెక్యులర్' పదాన్ని తొలగించండి

బంగ్లాదేశ్ అటార్నీ జనరల్ డిమాండ్

ఢాకా : బంగ్లాదేశ్ రాజ్యాంగం నుండి 'సెక్యులర్' అనే పదాన్ని తొలగించాలని ఆ దేశ ఆటార్నీ జనరల్ డిమాండ్ చేశారు. దేశంలో 90 శాతం ప్రజలు ముస్లింలే ఉన్నందువల్ల దేశ రాజ్యాంగంలో ఉన్న 'సెక్యులర్' అనే పదాన్ని తొలగించాలని అటార్నీజనరల్ మహ్మద్ అసదుజ్జామన్ కోరారు. అదేవిధంగా బంగ్లాదేశ్ జాతిపితగా షేక్ ముజిబుర్ రెహ్మాన్‌కు ఉన్న అధికారిక బిరుదును కూడా తొలగించి అందులో మార్పులు తీసుకురావాలని కూడా ఆయన ప్రతిపాదించారు. రాజ్యాంగంలో 15వ సవరణకు ఉన్న న్యాయపరమైన చెల్లుబాటును పర్యవేక్షించే జస్టిస్ ఫరహ్ మెహబూబ్, జస్టిస్ దేవాశిష్ రాయ్‌లతో కూడి కమిటీ సమావేశంలో అటార్నీ జనరల్ మాట్లాడుతూ, ఈ 15వ సవరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సవరణ బంగ్లాదేశ్ స్వాతంత్ర్య వారసత్వ స్ఫూర్తికి, విమోచన యుద్ధానికీ, 1990లో జరిగినప్రజాస్వామ్య ఉద్యమానికి గొడ్డలిపెట్టుగా ఉందని వాదించారు. రాజ్యాంగానికి చేసే మార్పులు ఏకపక్ష నియంతృత్వపాలనను ప్రోత్సహించేబదులు ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేస్తాయని అన్నారు. దేశ చారిత్రక, ప్రజాస్వామ్య విలువలతో ఈ రాజ్యాంగ సవరణలు ముడిపడి ఉన్నాయన్నారు. ''ఇంతకుముందు అల్లాపై స్థిరమైన విశ్వాసం, నమ్మకం ఉండేవి, ఇంతకుముందున్నవిధంగానే ఇప్పుడూ ఉండాలని నేను కోరుతున్నా, రాజ్యాంగంలోని 2 ఎ అధికరణ ప్రకారం దేశంలో అన్ని మతాలు తమ విశ్వాసాలు ఆచరించడానికి సమాన హక్కులు ఇచ్చామని చెబుతున్నది, కానీ రాజ్యాంగంలో 9వ అధికరణ మాత్రం ''బెంగాలీ జాతీయవాదం'' గురించి చెబుతున్నది, ఈ రెండూ చాలా పరస్పర విరుద్ధమైనవి'' అని అటార్నీ జనరల్ అసదుజ్జామన్ వాదించారు. అదేవిధంగా షేక్ ముజిబుర్ రెహ్మాన్ దేశానికి చేసిన సేవలను గుర్తించవలసిందే, కానీ బలవంతంగా చట్టం ద్వారా అందరిపై జాతిపితగా ఆయనను రుద్దడం విభజన తీసుకురావడమే అవుతుందని వాదించారు. ఇలా చేయడం భావప్రకటనాస్వేచ్ఛను పరిమితం చేయడం కాగలదన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన 7ఎ, 7బి అధికరణలు రాజ్యాంగ సవరణలను నిషేధిస్తున్నాయని, ఈ విధమైన నిషేధం ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమేనని, ప్రజాస్వామ్యాన్ని కుప్పకూల్చడమే కాగలదని విమర్శించారు. హిందువుల ఇళ్ళపైన, వారి వ్యాపారాలపైన దాడులు, హింసాత్మక చర్యలు జరుగుతున్నప్పటికీ రాజ్యాంగ సలహా మండలి పట్టించుకోవడంలేదని హిందూ నాయకుడు చారు చంద్రదాస్ బ్రహ్మచారి ఎఎఫ్‌పి వార్తా సంస్థకు చెప్పారు. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక నాయకుము మహ్మద్‌యూనుస్ హిందువులపై దాడులను ఖండించినప్పటికీ కూడా హిందువులపై జరిగే హింసాత్మక దాడులు మతపరంగా కంటే రాజకీయ దురుద్దేశంతోనే ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన అ న్నారు. 17కోట్లమంది బంగ్లాదేశ్ జనాభాలో 8శాతం హిందువులు ఉన్నారు. ఈ ఏడాదిలో ఆగస్టు నాలుగు నుండీ ఇప్పటివరకూ బంగ్లాదేశ్‌లోని హిందువులపై 2000కు పైగా దాడులు జరిగాయని ఆయన అన్నారు. గడచిన ఆగ స్టు నెలలో షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి దేశం విడిచి వెళ్ళిపోయిన తర్వాత ఈనెలారంభంలో దేశరాజధాని ఢాకాలో వేలాదిమంది నిరసన ప్రదర్శన చేశారు. హిందువులతోసహా మైనారిటీ మతస్తులకు రక్షణ ఇవ్వాలని, వారిపై హింసాత్మక దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో 15వ సవరణపై సమీక్షా సమావేశం జరిగింది.

సూడాన్‌కు ఆయుధ సరఫరా ఆపండి

అంతర్యుద్ధంలో ఊహకందని మృతులు

ఖార్టూమ్ : సూడాన్‌లో ఏడాదికాలంగా జరుగుతున్న అంతర్యుద్ధంలో మృతులు ఊహాతీతంగా ఉంటారని తాజా అధ్యయనం వెల్లడించింది. ఈ అంతర్యుద్ధంలో ఫ్రెంచ్ మిషన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఫ్రాన్స్‌లో తయారైన ఆయుధాలను ఈ యుద్ధంలో వాడుతున్నారు. ఇది ఐక్యరాజ్యసమితి విధించిన నిషేధ ఉత్తర్వులకు విరుద్ధమని 'ఆమ్నెస్టీ'అంతర్జాతీయ సంస్థ ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి 2004లోనే డార్ఫర్‌లో ఆయుధాలపై నిషేధం విధించింది. తక్షణం ఆయుధ సరఫరా నిలిపివేయాలని ఆమ్నెస్టీ కోరింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సరఫరా చేసే వాహనాలను, వాటికి ఫ్రాన్స్ సపరఫరా చేసే ఉపకరణాలను అంతర్యుద్ధంలో ప్రత్యర్థులు ఉపయోగిస్తున్నారు. వారికి ఆయుధాలు సరఫరా చేసే కంపెనీలే ఈ దారుణాలకు బాధ్యత వహించాలని విమర్శించింది. ప్రపంచంలో ఎక్కడాలేనంత దారుణమైన మానవ సంక్షోభాన్ని సూడాన్ యుద్ధం సృష్టించిందని ఐక్యరాజ్యసమితి సహాయబృందాలు ప్రకటించాయి. సూడాన్‌లో వేలాదిమంది ప్రజలు కరువు కాటకాల్లో చిక్కుకున్నారు. వారికి ప్రపంచం నుండి అరకొరగా తప్ప ఎలాంటి సహాయం లభించడంలేదు. దేశంలో మృతులను లెక్కించడానికి ఒక క్రమబద్ధమైన విధానం అమలులో లేదు. ఒక్క ఖార్టూమ్ రాష్ట్రంలోనే 61,000 మంది పైగా ప్రజ లు మరణించారని అనుకున్నదానికంటే ఆ దేశంలో మృతులసంఖ్య ఎక్కువేననీ, ప్రపంచానికి తెలియని మృతుల సంఖ్య అక్కడ పెరుగుతోందని అధ్యయనం వెల్లడించింది. ఈ అంతర్యుద్ధం కారణంగా ఆ దేశంలో లక్షలాదిమంది ఇళ్ళు వదిలిఇతర ప్రాంతాలకుపారిపోయారు. లండన్ స్కూ ల్ ఆఫ్‌హైజీన్ అండ్ ట్రోపికల్ మెడిసిన్స్ సూడాన్ రీసెర్చ్ గ్రూపు ఈ నివేదికను తాజాగా విడుదలచేసింది. ఈమృతుల్లో 21,000 మంది ప్రజలు ప్రత్యక్షయుద్ధంవల్ల మరణించారు.మిగిలినవారం తావ్యాధులు, ఆకలి బాధలతో మరణించారు. సూడాన్ పశ్చిమ ప్రాంతం డార్ఫర్‌లో ఎక్కువమంది మరణించారు. డార్ఫర్‌లో దారుణమైన హింస, జాతి వివ క్షహింస కొనసాగుతున్నది.ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్‌కు ఆర్మీకి మధ్య అంతర్యుద్ధం జరుగుతున్నది. ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ ఖార్టూమ్‌లో స్త్రీలపై అనేక అరాచకాలు చేస్తున్నది. అక్కడ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నది.

యువత రాజకీయాల్లోకి రావాలి

ప్రజాపక్షం/హైదరాబాద్ : చట్టసభల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం మున్న 25 ఏళ్ల వయసు నిబంధనను సవరించి 21ఏళ్లకు కుదిస్తే మరింత మంది యువత రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని ఎస్ఇఆర్‌టిలో నిర్వహించిన చిల్డ్రన్ మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా సిఎం మాట్లాడుతూ చైల్డ్రన్ మాక్ అసెంబ్లీని స్ఫూర్తిదాయకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సమావేశాలు సమాజానికి చాలా అవసరమని తెలిపారు. శాసన సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, సమాధానాలుఇతర అంశాలను విద్యార్థులు గమనిస్తూ ఉండాలనిసూచించారు. విపక్షాలు ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం వారి బాధ్యతా అని, లీడర్ ఆఫ్ ది హౌస్, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఇద్దరికీ సమాన అవకాశాలు ఉంటాయని సిఎం పేర్కొన్నారు. సభను సమర్ధవంతంగా నడిపే బాధ్యత స్పీకర్‌ది కాగా, విపక్షాలు ఆందోళన చేసినా ప్రభుత్వం సమన్వయంతో సభను నడిపించేలా చూడాల్సి ఉంటుందన్నారు. కానీ దురదృష్టవశాత్తు ఈరోజుల్లో కొందరు సభను ఎలా వాయిదా వేయించాలనే చూస్తున్నరన్నారు.ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

21 ఏళ్ళకు కుదింపు

(మొదటి పేజీ తరువాయి)

సిఎం విడుదల చేశారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల,ప్రభుత్వ విద్యార్థులకు నాసిరకం భోజనాన్ని, ఆహార వస్తువులను సరఫరా చేసే వారిని కటకటాలకు పంపిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. విద్యార్థులకు సన్న బియ్యంతో మంచి ఆహారాన్ని పెట్టాలని, దొడ్డుబియ్యం, కుళ్లిన కూరగాయాలతో భోజనం పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాలను, ప్రభుత్వ పాఠశాలలను ఆయా జిల్లాలకు వెళ్లే ఐఎఎస్,ఐపిఎస్,జిల్లా యంత్రంగంతో పాటు ప్రజాప్రతినిధులు పర్యవేక్షించి, విద్యార్థులతో మాట్లాడాలని సూచించారు. ఈ పద్ధతులను పాటించని అధికారులకు పదోన్నతులు, బదిలీలలో ప్రధానత్యను కల్పించే అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని హెచ్చరించారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి , భవిష్యత్‌కు బాటలు వేస్తున్నామన్నారు. త్వరలోనే విశ్వవిద్యాలయల్లో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్, టీటింగ్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో 60లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, వారంతా తెలంగాణ సమాజ నిర్మాతలని అన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలైన ఘటనలు తాను వార్తల్లో చూస్తున్నానని, ఇలాంటివి పునరావృత్తం కావొద్దని సూచించారు. గురుకుల పాఠశాలలను తక్కువ అంచనా వేయొద్దని, తనతో పాటు మంత్రులు, అనేక మంది ఎంఎల్‌ఎలు, ఉన్నతాధికారులుప్రభుత్వ పాఠశాలల నుంచే వచ్చారని సిఎం గుర్తు చేశారు. తెలంగాణ సమాజం వ్యసనాల వైపు వేగంగా వెళ్తోందని, గంజాయి , డ్రగ్స్ లాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ట దెబ్బతింటుందని, ఆ ప్రతిష్ఠ పునరుద్ధరించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని సిఎం అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని , ప్రభుత్వ పాఠశాలలపైన ఉన్న వ్యతిరేకతనుదూరం చేయాల్సిన బాధ్యత టీచర్లపైనేఉన్నదన్నారు. గురుకులాల్లో సన్నబియ్యంతో మంచి ఆహారం అందించాలనే ఉద్దేశంతోనే తాము సన్న వడ్లు పండించే రైతులకు రూ.500 బోనస్ అందిస్తున్నామన్నారు. తమ ప్రయత్నాల్లో ఎన్ని అడ్డంకులు వచ్చినా, ముళ్ల కంచెను తొలగించి విద్యార్థులకు బంగారు బాట వేసే బాధ్యతను తాను తీసుకుంటానని విద్యార్థులు తనకు అండగా ఉండాలని కోరారు.

విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేళ్లుగా డైట్ ,కాస్మోటిక్ చార్జీలను పెంచలేదని, తాము అధికారంలోనికి వచ్చిన తర్వాతనే 40 శాతం డైట్,కాస్మోటిక్ చార్జీలను పెంచామని గుర్తు చే శారు. గత ప్రభుత్వం 5 వేల పాఠశాలలను మూ సివేస్తే, తమ ప్రభుత్వం అన్ని శాసనసభ నియోజకవర్గాల్లోఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామనిపునరుద్ఘాటించారు.నాడు కెసిఆర్ మనువడు పెంచుకున్న కుక్కపిల్ల చనిపోతే డాక్టర్లను జైలులో పెట్టారని, కానీ గురుకులాల్లో పిల్లలు చనిపోతే కనీసం పట్టించుకోలేదన్నారు. గత సిఎం ను గురుకుల విద్యార్థులు ఒక్కసారైనా చూ శారా?,ఆయనతో కరచలనం చేశారా?, కనీసం 'మీ మ్మల్ని'(విద్యార్థులను'ఎల్.బి స్టేడియంకు తీసుకొచ్చారా అని విద్యార్థులను సిఎం ప్రశ్నించారు.

మీ భవిష్యత్తులోనే రాష్ట్ర భవిష్యత్తుగా చూస్తాం : భట్టి విక్రమార్క

ఎన్ని ఒడిదుడుకులనైనా ఎదుర్కొంటామని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్ని కోట్ల రూపాయాలైనా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తులోనే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును చూస్తామ న్నారు. గత పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం హాస్టల్స్‌లలో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారంకూడా అందించలేదని, మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచలేదని విమర్శించారు.

గన్‌తో బెదిరించాడు

(మొదటి పేజీ తరువాయి)

నీచాతి నీచంగా వ్యవహరిస్తున్నారన్నారు. అధికారులను అంతమొందించే కుట్ర చేశారు.మల్లన్న సాగర్ కోసం గత ప్రభుత్వం 12 గ్రామాల ప్రజలను బెదిరించి, దౌర్జన్యం చేసి భూసేకరణ చేసిందని గుర్తు చేశారు. వెయ్యి ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్టు గా కెటిఆర్ తీరు ఉందన్నారు.10 యేళ్లు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ బిఆర్ఎస్ అమలు చేసిందన్నారు. తెలంగాణ సమాజం ఎప్పటికీ బిఆర్ఎస్ పార్టీని క్షమించదన్నారు.పాపాలు, దుర్మార్గాలు చేసి కెటిఆర్ ఇప్పుడు సుద్దపూసలా మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు.అభివృద్ధి సిద్దిపేట, సిరిసిల్లలో మాత్రమే జరగాలా..? అని ప్రశ్నించారు.వెనుకబడిన నల్గొండ, రంగారెడ్డి,మహబూబ్ నగర్ జిల్లాలో అభివృద్ధి జరగొద్దా..? అని నిలదీశారు. లంబాడి లు ఎప్పటికి కెటిఆర్‌కను క్షమించరు..ఎంఎల్ఎ బాలు నాయక్‌లంబాడిలు ఎప్పటికి కెటిఆర్‌ను క్షమించరని దేవరకొండ ఎంఎల్ఎ బాలునాయక్ పేర్కొన్నారు. ఖమ్మం లో లంబాడి మిర్చి రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వాకే దక్కిందన్నారు. సూర్యాపేట జిల్లా గుర్రంపోడు మండలంలో హుజూర్ నగర్ ఎంఎల్ఎ సైదిరెడ్డి లంబాడి పైన దాడి చేయిస్తే కెటిఆర్ సమర్థించాడని అన్నారు. లగుచర్లలోకలెక్టర్, ఇతర ఉన్నతాధికారులపైన జరిగిన దాడి హేయమైన చర్య అని అన్నారు. కొడంగల్ లో గిరిజనులు, లంబాడిలకుమేలు జరగకూడదనే బిఆర్ఎస్ కుట్ర పన్నిందన్నారు. కెటిఆర్ స్వయంగా బిఆర్ఎస్ నేతలకు భరోసా ఇవ్వడం వల్లనే దాడి జరిగిందని ఆరోపించారు. కొడంగల్ ఫార్మా క్లస్టర్ లో సిఎం రేవంత్ రెడ్డి అల్లుడి కి సెంటు స్థలం కేటాయించినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం అని సవాల్ చేశారు.

నరేందర్ రెడ్డి చెప్పకపోయినా తన పేరు పెట్టారు : కెటిఆర్

ప్రజాపక్షం/హైదరాబాద్: వికారాబాద్ ఘటనలో మాజీ ఎంఎల్ఎ పట్నం నరేందర్ రెడ్డి తన పేరు చెప్పినట్టు పోలీసులు తప్పుడు రిమాండ్ రిపోర్ట్‌ను సమర్పించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఆరోపించారు. తాను కెటిఆర్ పేరును చెప్పలేదని నరేందర్ రెడ్డి స్వయంగా లేఖ రాసినట్టు తెలిపారు. ఎవరైనా ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాల కంటే ఎక్కువ సార్లు కాకుండా చట్టం తీసుకురావాలని అభిప్రా యపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కెటిఆర్ గురువారం జర్నలిస్టులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. తాము ఎవ్వరికీ భయపడబోమని, ఒక వేళ తనను అరెస్ట్ చేసినా తాను జైలు నుంచి తిరిగి వచ్చిన తర్వాత కూడా ప్రజల తరపున పోరాటం చేస్తానని తెలిపారు. పోలీసులు సిఎం రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యం తరహా వ్యవహరిస్తూ, రైతులను ఇష్టమొచ్చినట్లు కొట్టారని ఆరోపించారు. రైతులను పోలీసులు తీవ్రంగా కొట్టారని, వారికి వైద్యపరీక్షలు కూడా చేయించలేదని, ఈ విషయాన్ని తాను వదిలిపెట్టబోనని, ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ మానవ హక్కుల, మహిళా కమిషన్ వరకు తీసుకెళ్తానన్నారు.

రెచ్చగొడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చడంపైనే బిఆర్ఎస్ పార్టీ దృష్టి పెట్టిందని ఆయన విమర్శించారు. కులగణన చేస్తామని మాట ఇచ్చామని, దాని ప్రకారం చేసి చూపిస్తున్నామని, ఇది విప్లవాత్మక నిర్ణయమన్నారు. కులగణన రాష్ట్రాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దేశానికి రోల్ మోడల్ కానుందన్నారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకునే ప్రశ్నలు తయారు చేశామని భట్టి విక్రమార్క అన్నారు.

ధుంధాంగా కాంగ్రెస్ విజయోత్సవ కార్యక్రమాలు

ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్నందున భారీ ఎత్తున విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని, డిసెంబర్ 2 లేదా 3వ తేదీన బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమవుతోందని భట్టివిక్రమార్క చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం అవుతున్న సందర్భంలో పలు కార్యక్రమాలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించి ఇందు కోసం పార్టీ కసరత్తు ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేలా కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రూపొందిస్తోందని ఆయన తెలిపారు.

లైఫ్ సైన్సెస్ పాలసీ

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పాదన మొదలు పెట్టే దశల్లో ఉన్నాయని చెప్పారు. విస్తరణ పనులు చేపట్టన కంపెనీలు ఉత్పాదన ప్రారంభించాయని వివరించారు. ఇవన్నీ పూర్తి అయితే 51,086 మందికి ఉద్యోగాలు దొరుకుతాయని, మరో లక్షన్నర మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. దేశంలో ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కొత్త కంపెనీలకు హైదరాబాద్ కేంద్ర బిందువు అయిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఒకే చోట కాకుండా పలు ప్రాంతాల్లో ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ పరిశ్రమల్లో ఆధునిక కాలుష్య నియంత్రణ ప్లాంట్లు

సివిల్ సప్లయిస్ కాల్ సెంటర్లు 24 గంటలు..

రైతులకు అందుబాటులో వుండాలి

ధాన్యం కొనుగోలు తీరుతెన్నులపై మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట కలెక్టర్లతో మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్

ప్రజాపక్షం/హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, రైతు పక్షపాత ప్రభుత్వమని, ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ, సన్నాలకు ఎంఎస్‌పికి అదనంగా ఒక్కో క్వింటాల్ కు రూ.500ల బోనస్ ఇచ్చి చేతల ప్రభుత్వంగా నిరూపించుకున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. నేడు ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి హోదాలో సచివాలయం నుంచి మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లు రాహుల్ రాజ్, వల్లూరు క్రాంతి, మిక్కిలినేని మనుచౌదరిలతో ధాన్యం కొనుగోళ్ళపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్ల తీరుపై మంత్రి సురేఖ మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించారు. సివిల్ సప్లయిస్ కాల్ సెంటర్లు 24 గంటలు రైతులకు అందుబాటులో వుండాలని, సిఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకాల మేరకు ధాన్యం కొనుగోళ్ళు జరుగుతున్నాయా లేదా అని మంత్రి సురేఖ కలెక్టర్లను ప్రశ్నించారు. ధాన్యం కొనుగోళ్ళ తీరుతెన్నుల పై మంత్రి ఆరా తీశారు. ధాన్యం కొనుగోళ్ళతో బాటు రైతుల ఖాతాల్లో డబ్బులు ఎన్ని రోజుల్లో జమ అవుతున్నాయని మంత్రి సురేఖ కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మద్దతు ధర, బోనస్ చెల్లింపులు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రైతులకు అందుతున్నదీ లేనిది నేరుగా రైతులతో మాట్లాడి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఆరా తీయాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లతో మాట్లాడి వీలైనంత త్వరలో మిల్లులకు తరలించాలని మంత్రి సురేఖ కలెక్టర్లను ఆదేశించారు. ధాన్యం నిల్వకు సంబంధించిన సమస్యలుంటే తన దృష్టికి తేవాలని మంత్రి సురేఖ కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సన్న వడ్ల కొనుగోలుకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు, ప్రత్యేక కాంటాలు వుండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్లు మంత్రి సురేఖకు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి అక్రమంగా ప్రవేశించకుండా తీసుకుంటున్న చర్యలపై మంత్రి సురేఖ కలెక్టర్లను ప్రశ్నించారు. పోలీస్, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారుల సమన్వయంతో ధాన్యం అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్లు మంత్రికి వివరించారు. తేమ పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని మంత్రి వారిని ఆదేశించారు.

క్రీడాభివృద్ధిలో విద్యాసంస్థల భాగస్వామ్యం కీలకం

శాట్స్ చైర్మన్ శివసేనరెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్ : క్రీడాభివృద్ధిలో విద్యాసంస్థల భాగస్వామ్యం కీలకం అని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. తెలంగాణలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలలు క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తే రాష్ట్రంలో క్రీడాభివృద్ధి శరవేగంగా ముందుకు వెళుతుందని తెలిపారు. చైతన్యభారతి ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సిబిఐటి) నిర్వహించిన నేషనల్ లేబర్ ఇంటర్ ఇంజనీరింగ్ కాలేజ్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ క్రీడాభివృద్ధి కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదని, ప్రైవేటు సంస్థలు, ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా బాధ్యత వహించాలన్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా క్రీడా కార్యక్రమాలకు దోహదం చేస్తే క్రీడాభివృద్ధి మరింత శరవేగంగా సాధ్యమవుతుందని అన్నారు. ప్రతిష్టాత్మకమైన సిబిఐటి లాంటి సంస్థలు నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమాలు ఇతర కళాశాలలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఎసిపి రమణ గౌడ్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సివి నరసింహులు, కళాశాల లెక్చరర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ నిర్ణయాలతోనే ...

ప్రపంచ స్థాయికి భారతదేశం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నిర్ణయాలతోనే భారతదేశం అభివృద్ధిలో ప్రపంచ స్థాయికి చేరుకుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గాంధీ భవన్‌లో దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి, ఎంఎల్‌ఎ దానం నాగేందర్, మాజీ ఎంపి వి.హనుమంతరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ నెహ్రూ గురించి తెలియని కుహనా మేధావులు కొందరు అక్కడక్కడ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశ చరిత్ర, స్వాతంత్ర సంగ్రామం గురించి తెలుసుకుంటే నెహ్రూ పాత్ర ఏంటో అర్థం అవుతుందన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టిన నెహ్రూ దశాబ్దకాలం పైబడి ఈ దేశం కోసం జైల్లో మగ్గిన మహానుభావుడని కొనియడారు. నెహ్రూ ఈ దేశపు తొలి ప్రధాని కావడం మన అదృష్టమన్నారు. ఈ దేశంలో అనేక సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్లు పెద్ద ఎత్తున నెలకొల్పడంతోనే దేశం అభివృద్ధి జరుగుతుందన్నారు. చంద్రమండలం, మార్స్‌పైకి రకరకాల శాటిలైట్స్ పంపి సమాచార వ్యవస్థలో పోటీకి కారణం నాటి నెహ్రూ నిర్ణయాలే అని అన్నారు. విద్యావిధానం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు ప్రభుత్వ రంగంలోనే ఉండాలన్న ఆయన నిర్ణయం, ఆలోచనల ఫలితంగానే దేశం నేడు అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.
సైంటిఫిక్ అవగాహన లేని మూఢవిశ్వాసాలతో బతికే మోదీ వంటి వారు మొదట ప్రధానిగా ఉంటే ఈ దేశం మూఢవిశ్వాసాలతో ఎక్కడో వెనుకబడి ఉండేదన్నారు. నెహ్రూ వేసిన పునాదుల ఫలాలు నేడు మనమందరం అనుభవిస్తున్నామని అన్నారు.

రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

* కేంద్రాన్ని డిమాండ్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు

ప్రజాపక్షం / హైదరాబాద్ : రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రీజనల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెమీకండక్టర్ల పరిశ్రమల విషయంలో కేంద్రం తమకు కావాల్సిన ఒక రాష్ట్రానికే ప్రాధాన్యతనిచ్చి హైదరాబాద్ ను విస్మరించిందని ఆయన ఆరోపించారు. ఇక్కడ చిప్ తయారీ పరిశ్రమలకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. నాయకత్వ శిక్షణ, పరిశోధన, స్కిల్ డెవలప్మెంట్ ట్రెయినర్లకు శిక్షణనిచ్చే ఈ కేంద్రం వల్ల తెలంగాణకు ప్రయోజనం చేకూరుతుందని గురువారం హైటెక్ సిటిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇక్కడ స్కిల్ యూనివర్సిటిని ఏర్పాటు చేస్తున్నందున ఎక్స్‌లెన్స్ సెంటర్ వల్ల యువతకు మేలు జరుగుతుందని వెల్లడించారు. నైపుణ్యం ఉన్న ప్రతిభావంతులైన సాఫ్ట్‌వేర్ నిపుణులు, కార్మికులు తెలంగాణాలో అందుబాటులో ఉన్నారని, ఈ విషయంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నామని ఆయన వివరించారు. ముంబయిలో ఏర్పాటు చేసిన తరహాలో రాష్ట్రానికి కూడా ఒక కేంద్రాన్ని కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మొదటి మూడు నగరాల్లో హైదరాబాద్ ఒకటని ఆయన సిటి ప్రత్యేకతను వెల్లడించారు. వచ్చే సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాష్ట్ర ప్రభుత్వం గేమింగ్ పాలసీని విడుదల చేస్తుందని ఆయన తెలిపారు. గేమింగ్‌లో పరిశోధన, అభివృద్ధికి తమ ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన వెల్లడించారు. దేశంలోనే అత్యధిక వీక్షకులు ఉన్న యానిమేషన్ సిరీస్ ఛోటా భీమ్, కృష్ణ లాంటివి ఇక్కడే తయారవుతున్నాయని శ్రీధర్ బాబు అన్నారు. గేమింగ్‌లో నైతికతకు కట్టుబడి ఉండేలా నిబంధనలు రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశంలో తమిళనాడు ఐటి మంత్రి పళనివేల్ తియాగరాజన్ కూడా పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులు ఫోన్‌లో మాట్లాడినా కుట్రేనా? : కెటిఆర్

ప్రజాపక్షం/- హైదరాబాద్ : ఇద్దరు వ్యక్తులు ఫోన్‌లో మాట్లాడుకున్నా కుట్రగానే అనిపిస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు అన్నారు. పేద రైతన్నల తరపున నిలబడినందుకు తనను అరెస్టు చేస్తానంటే చేసుకోవచ్చని, వారి(రైతులు) తరపున తాను తల ఎత్తుకుని గర్వంగా జైలుకు నడుచుకుంటూ వెళ్తానన్నారు. ఈమేరకు కెటిఆర్ తన ట్విట్టర్‌లో (ఎక్స్)లో పోస్ట్ చేశారు. ప్రతి నిత్యం భయంతో బతికే సిఎంకు ఇవన్నీ కుట్రలాగానే అనిపిస్తాయని, రూ.50లక్షల లంచం డబ్బులతో దొరికిన సిఎంకు అన్నీ కుట్రగానే కనిపిస్తాయని, అల్లుని కంపెనీ కోసం స్వాధీనం చేసుకుంటున్న భూములకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న పోరాటం కూడా కుట్రగానే కనిపిస్తుందని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజలు సోషల్ మీడియాలో తమ బాధలు పోస్ట్ చేస్తే కుట్రగానే కనిపిస్తుందన్నారు. 9 నెలలపాటు సిఎం అపాయింట్‌మెంట్ కోసం వేచి చూసి, ఆయన బెదిరింపులన్నీ తట్టుకుని, చివరికి ఎదిరిస్తే అది కూడా సిఎంకు కుట్రగానే అనిపిస్తుందని పేర్కొన్నారు.

ప్రజల కోసం పరితపించిన నాయకుల

స్మరణ కోసమే స్థూపాల నిర్మాణాలు

దుడ్డెల వెంకటయ్య అమరత్వం చిరస్మరణీయం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : అనునిత్యం ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసిన నాయకుల స్మరణ కోసమే స్మారక స్థూపాలు నిర్మించబడుతాయని,ఆ కోవకే చెందిన దుడ్డెల వెంకటయ్య అమరత్వం చిరస్మరణీయమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు దుడ్డెల వెంకటయ్య స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రథమ వర్ధంతి సభకు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షత వహించారు. సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ రేకొండ శాఖ నిర్మాణంలో కీలక భూమిక పోషించిన వ్యక్తి వెంకటయ్య అని, 1974 ప్రాంతంలో రేకొండలో సిపిఐ పునర్నిర్మాణంలో భాగంగా తనతో పాటు నీల మొగులయ్య, కేశవ స్వామి, ఓదయ్య, వెంకట మల్లయ్య లాంటి అనేక మందితో కలిసి నాడు సిపిఐ బలోపేతం కోసం కృషిచేశారన్నారు. గ్రామంలో సర్పంచ్, ఎంపిటిసిలు గెలుపొందడం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి వెంకట్య అన్నారు. చాకలి ఐలమ్మ మనుమరాలు చిట్యాల శ్వేత ఐలమ్మ మాట్లాడుతూ మానవ పరిణామ క్రమంలో పుట్టుక, చావు సహజమైనప్పటికీ ప్రజల కోసం పనిచేసే వారు కొందరే ఉంటారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా దుడ్డెల వెంకటయ్య లాంటి గొప్ప వ్యక్తులు ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు. సభలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, గడిపె మల్లేష్, పల్లె నర్సింహ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పిటిసి అందె స్వామి, రజక సంఘం జాతీయ నాయకులు, లెక్చరర్ మల్లేష్, చిట్యాల ఐలమ్మ మనుమడు రామచందర్, రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ రామదుగు సంపత్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, బత్తుల బాబు, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్, అందె చిన్న స్వామి, ముద్రకోల రాజయ్య, ఇల్లందుల రాజయ్య పాల్గొన్నారు.

కులగణన సర్వేలో పాల్గొన్న చాడ

రేకొండలో కులగణనలో సర్వేలో సిపిఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి కుల గణన సర్వేలో భాగంగా గురువారం రేకొండలో తన ఇంటికి వచ్చిన అధికారులకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే వెంకటరెడ్డి కుటుంబ వివరాలను తెలియజేశారు.

మహిళా మవోయిస్టు లొంగుబాటు

రూ.20లక్షల రివార్డు అందజేసిన వరంగల్ సిపి

ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి : మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ మహిళా సభ్యురాలు లొంగుబాటు నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, సౌత్ సబ్ జోనల్ బ్యూరోగా పనిచేస్తున్న కొడి మంజుల అలియాస్ నిర్మల వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట గురువారం లొంగిపోయారు. ప్రభుత్వం ప్రకటించిన 20లక్షల రూపాయల రివార్డు చెక్కును పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన కొడిమంజులకు అందజేసారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడిస్తూ వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం, బుధరావుపేట గ్రామానికి చెందిన కొడి మంజుల ఆలియాస్ నిర్మల తన తండ్రి అప్పటి పీపుల్స్‌వార్ దళానికి సానుభూతిపరుడిగా పనిచేయడంతో పాటు, అన్నయ్య కొడి కుమార స్వామి అలియస్ ఆనంద్, దగ్గర బంధువు కొడి వెంకన్న అలియాస్ గొపన్న నర్సంపేట దళ కమాండర్‌గా పనిచేసి ఇరువురు ఎదురుకాల్పుల్లో మరణించరాని, వీరి మరణంతో పాటు, పీపుల్స్‌వార్ గ్రూప్ సిద్దాంతాలకు ప్రభావితమైన కొడి మంజుల పదవ తరగతిలోనే తన చదువును మధ్యలోనే నిలిపివేసి 1994 సంవత్సరం, జనవరి నెలలో సిపిఐ(ఎం.ఎల్) పీపుల్స్‌వార్ గ్రూప్, నర్సంపేట దళంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళిందన్నారు.

కులగణనకు, రిజర్వేషన్లకు బిజెపి అనుకూలమా? వ్యతిరేకమా?

మాజీ ఎంపి వి. హనుమంత రావు



ప్రజాపక్షం / హైదరాబాద్ : కులగణనకు , రిజర్వేషన్లకు బిజెపి పార్టీ అనుకూలమా ? వ్యతిరేకమా చెప్పాలని కాంగ్రెస్ మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. రిజర్వేషన్ల విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆ స్థాయి నుండి కిందికి దిగి మరీ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. గురువారం గాంధీ భవన్‌లో వి.హనుమంత రావు మీడియా సమావేశంలో మాట్లాడారు. రిజర్వేషన్‌లకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యతిరేకం అని ఒకసారి, రాజీవ్ గాంధీ వ్యతిరేకం అని మరోసారి చెబుతున్నారని చని పోయిన రాజీవ్ గాంధీ ఇప్పుడు వస్తాడా? అని ప్రశ్నించారు. చనిపోయిన రాజీవ్ గాంధీ పై ఇప్పుడు బిజెపి రాజకీయం ఏమిటో తేలాలన్నారు. అసలు ఒబిసి నాయకుడినని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ రిజర్వేషన్లకు అనుకూలమా? వ్యతిరేకమా ? చెప్పాలన్నారు. ఈ విషయంలో ప్రధాని స్పందించక పోతే రాష్ట్ర బిజెపి పార్టీకి చెందిన బిసి నాయకులు జి.కిషన్ రెడ్డి గానీ, లేదా బండి సంజయ్‌లు గానీ స్పందించాలన్నారు. హిందు అని దేశాన్ని విడగొట్టాలని మోదీ చూస్తుంటే అందరినీ కలపాలని రాహుల్ గాంధీ చూస్తున్నారని తెలిపారు. కులగణన సరిగ్గా జరగట్లేదని నాదెండ్ల భాస్కర్ రావు అంటున్నారని, ఆయన అగ్రకులాల నాయకుడు అని అందుకే అలా మాట్లాతున్నారని విమర్శించారు. కులగణన చేయాలా వద్దా నాదెండ్ల భాస్కర్ రావు చెప్పాలన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం

డెహ్రాడూన్ ఎన్ఇసి మీటింగ్‌లో ఐజెయు అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి డిమాండ్

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉత్తరాఖండ్ అటవీ శాఖ మంత్రి సుభోద్ అనియాల్

ప్రజాపక్షం/హైదరాబాద్ : దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో 'ఫోర్త్ ఎస్టేట్'గా పరిగణించే వ్యవస్థలో వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులపై రక్షణ లేకుండా పోతున్నదని, నిత్యం వ్యాపారులు, రాజకీయ నాయకులు, మాఫియా ముఠాల నుంచి దాడులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు లేకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు స్వేచ్ఛ కావాలని, అందుకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తున్న పాలకులు జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురాకపోవడం విచారకరమన్నారు. ఐజెయు కార్యవర్గ సమావేశాలు గురువారం ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఐజెయు అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తరాఖండ్ రాష్ట్ర అటవీశాఖ మంత్రి సుభోద్ అనియాల్ హాజరయ్యారు. తొలుత ఐజెయు అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ లేకపోవడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ప్రత్యేక రక్షణ చట్టం, వేతన చట్టం, మీడియా కమిషన్ కోసం ఐజెయు కార్యాచరణను రూపొందించి పోరాటం చేపడుతుందని ఆయన ప్రకటించారు. జర్నలిస్టులకు 1955లో ఆనాటి పార్లమెంటు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ యాక్ట్‌ను ప్రస్తుతం మరింత పటిష్టంగా రూపొందించడానికి బదులుగా అందుకు విరుద్ధంగా కార్మిక చట్టాల కోడిఫికేషన్ పేరుతో దానిని పూర్తిగా రద్దు చేయడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. కొత్తగా తెచ్చిన లేబర్ కోడ్ బిల్లును దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని, ఐజెయు కూడా దీనిపై నిరసనలు, ఆందోళనలు చేపట్టిందని శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుతానికి పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నించటం శోచనీయమన్నారు. గత చట్టం స్థానంలోనే కొత్త చట్టం వస్తుందంటే గతం కంటే ఎక్కువ ఉపయోగాలు జర్నలిస్టులకు ఉండేలా బిల్లు ఉండాలి తప్ప గతంలో ఉన్న సౌకర్యాలను, రక్షణలను తగ్గిస్తూ నిర్ణయాలు చేయడం తగదని ఆయన అన్నారు. ఎవరికోసం అయితే బిల్లు తేవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదో సంబంధిత వర్గాలైన జర్నలిస్టు సమాజాన్ని, సంఘాలను విశ్వాసంలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. కచ్చితంగా జర్నలిస్ట్ సంఘాల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. గత 15ఏళ్ల కింద వర్కింగ్ జర్నలిస్టుల వేజ్ బోర్డు రద్దు అయిందని, నాటి నుండి నేటి వరకు వేజ్ బోర్డు గురించి పాలకులు పట్టించుకోకపోవడం జర్నలిస్టుల సంక్షేమం పట్ల పాలకులకు ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలియజేస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునఃపరిశీలించడంతోపాటు జర్నలిస్టులకు మేలు చేసే విధంగా చట్టాన్ని రూపొందించాలని శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సమావేశంలో ఐజెయు సెక్రటరీ జనరల్ బల్వీందర్ సింగ్ జమ్మూ, మాజీ అధ్యక్షులు ఎస్ఎన్.సిన్హా, దేవులపల్లి అమర్, ఐజెయు కార్యదర్శి జయ్‌సింగ్ రావత్, ఉత్తరాఖండ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్ మోహతా, గిరీష్ పంత్, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఎ.మాజీద్, కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్‌కుమార్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టియుడబ్ల్యుజె) అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఎపియూడబ్ల్యూజె అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ పాల్గొన్నారు.

సన్న వడ్లకు సున్నా.. దొడ్డు వడ్లకు గుండు సున్నా పెట్టిన కాంగ్రెస్ సర్కార్

* మద్యం అమ్మకాలకు ఇచ్చిన ప్రాధాన్యత.. వడ్ల కొనుగోళ్లకు ఇస్తలేరు
* రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి * మాజీ మంత్రి హరీష్‌రావు

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని.. పత్తి, వడ్లు పండించినా తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించటం, రైస్ మిల్లులను టైఅప్ చేయటం, ఆలస్యం కావటం వల్ల డబ్బులు ఆలస్యంగా రావటం వల్ల సగానికి సగం ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్మి నష్టపోయారన్నారు. 2300 రూపాయల మద్దతు ధర ఉంటే రైతులు 1900 రూపాయలకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 500రూపాయల బోనస్ బోగస్‌గా మారిందని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. గురువారం సిద్దిపేట జిల్లా సిద్దన్నపేట వడ్లకొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వడ్లు కొనుగోలు చేయాలని, మద్దతు ధర చెల్లించాలన్నారు. సిద్దిపేట జిల్లాలో ఎక్కడ సన్నవడ్లు కొనుగోలు చేయలేదన్నారు. కాంగ్రెస్ సర్కార్ సన్న వడ్లకు సన్నా, దొడ్డు వడ్లకు గుండు సున్న పెట్టిందని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు జాప శ్రీకాంత్‌రెడ్డి, దువ్వల మల్లయ్య,కోల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే కోసం దీక్షలు, ధర్నాలు చేసినవారు గప్‌చుప్

హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపక్షం/హైదరాబాద్: గతంలో సమగ్ర కూలాల సర్వే చేపట్టాలని దీక్షలు, ధర్నాలు చేసినవారు ప్రస్తుతం సైలెంట్ అయ్యారని హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలోనే మొదటిసారిగా సమగ్ర కూలాల సర్వే తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతుందన్నారు. అన్ని కుల సంఘాల ప్రతినిధులు తమ కులస్తులను చైతన్య పరిచి సరైన సమాచారం ఇచ్చేలా ప్రోత్సహించాలని కుల సంఘాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. అన్ని కుల సంఘాలు సర్వేను స్వాగతిస్తున్నాయన్నారు. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, అదనపు కమిషనర్ స్నేహ శబరిష్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం బంజారాహిల్స్ ఎన్‌బిటి నగర్‌లోని రోషన్ బాగ్ కాలనీ అపార్ట్‌మెంట్, నాజర్ మిథాలీ నగర్ లలో ఇంటింటి కుటుంబ సర్వే తీరును పరిశీలించారు.

ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు..

ప్రజలు ఎలాంటి అపోహలు అనుమానాలు పెట్టుకోవద్దని, సమాచారం గోప్యంగా ఉంటుందని, సర్వేతో ఎవరికీ కూడా ప్రభుత్వ పథకాలలో కోత ఉండదని మంత్రి స్పష్టం చేశారు. సర్వేతో జరిగే మార్పు కనబడుతుందన్న

ఫోకస్

వ్యవసాయం

ఎరువుగా పచ్చటి ఆకులు!

ఇతర ప్రాంతాలను నుంచి పచ్చటి ఆకులను సేకరించి, వాటిని పొలంపై పరచి కలియదున్నుతున్నారు. దీనితో ఆకులే ఎరువుగా మారతాయి. ఈ పద్ధతినే హరిత ఎరువులు అంటున్నారు. వర్షాధార ప్రాంతాల్లో పచ్చి రొట్ట పంటను వేయడానికి వీలులేని చోట్ల తొందరగా పెరిగే వృక్షాలను పొలం గట్టున వేసుకుంటారు. వాటి లేత కొమ్మలు, ఆకులను తీసుకొచ్చి, ప్రధాన పంట విత్తడానికి సుమారు 15 నుంచి 20 రోజుల ముందు కలియదున్నతారు. దీని వల్ల పంట యాజమాన్య పద్ధతులు గురించి శ్రద్ధ చూపనవసరం లేదు. చీడ పీడల సమస్య ఉండదు. అన్ని కాలాల్లో లభ్యమవుతాయి. అయితే, హరిత ఎరువుల వాడకంలో అవరోధాలు లేదా ఇబ్బందులు లేకపోలేదు. ఈ విధానం అన్ని ప్రాంతాల్లో సాధ్యం కాకపోవచ్చు. పొలం గట్లపై చెట్లను పెంచిన దాని నీడ, వేరు ప్రభావం పంట ఎదుగుదల, దిగుబడిపై ఉంటుంది. ఆకులు, లేత కొమ్మలు దొరికే ప్రాంతం నుండి పొలానికి తీసుకు రావడం ఖర్చుతో కూడిన పని. కావలసినంత రొట్ట లభ్యం కాదు. అనుకొన్న మొక్కల రొట్ట లభ్యం కాకపోవచ్చు.అనగా మనకు నిర్ణయం తీసుకొనే అవకాశం లేదు. ఇలావుంటే, హరిత ఆకుల నిమిత్తం గ్లైరిసీడియా, గానుగ, సుబాబుల్, జిల్లేడు, వేప, అజోల్లా వంటి చెట్లను పెంచుతారు. హరిత మొక్కల ఎరువులు లేదా హరిత ఆకు ఎరువులు ప్రధాన పంట విత్తు టకు 15 నుండి 20 రోజుల ముందు నేలలో కలియ దున్నే సమయంలో, నేలలో తగినంత తేమ ఉందోలేదో చూసుకోవాలి. తేమలేకపోతే ఈ విధానం వల్ల ఆశించిన ఫలితం ఉండదు. కలియ దున్నేటప్పుడు తగినంత సూపర్ ఫాస్ఫేట్ నేలపై వెదజల్లిన కృళ్ళే ప్రక్రియ వేగవంత మవుతుంది. ఆకులు, లేత కొమ్మలు కలియ దున్నాలి. ముదురు కాండములు దున్నితే చివకడం ఆలస్యం అవుతుంది.

వ్యవసాయంపై చిన్నచూపు.. ఆహార భద్రత కరవు

ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో వ్యవసాయ రంగం కుదేలవుతున్నది. వ్యవసాయంపై చిన్నచూపు కారణంగా అత్యధిక దేశాల్లో ఆహార భద్రత కరవైంది. ఐక్యరాజ్య సమితి (యుఎన్) పర్యవేక్షణలో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎఒ), వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ (డబ్ల్యుఎఫ్పి) నిర్వహించిన అధ్యయనంలో కీలకాంశాలు వెలుగులోకి వచ్చాయి. 22 దేశాల్లో ఆహార భద్రత అనేదే లేకుండాపోయింది. ఈ దేశాల్లో కరువు ప్రమాదకర స్థాయికి చేరింది. నైజీరియా, సూడాన్, యెమెన్, ఇథియోపియా, హైతీ దేశాలు దారుణాతి దారుణ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. మయన్మార సిరియా, జింబాబ్వే, జాంబియా, మలావి, సొమాలియా, చాద నైజర్, మొజాంబిక్, బుర్కినా ఫాసో, పాలస్తీనీ (గాజాస్ట్రిప్), కెన్యా, మాలి, లెబనాన్, నమీబియా, లెసోతో, దక్షిణ సూడాన్ తదితర దేశాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం ఒకవైపు, నిరంతరం యుద్ధాలు లేదా అంతర్యుద్ధాలు లేదా మతపరమైన ఘర్షణల్లో మునిగితేలడం మరోవైపు ఈ దేశాలను దారుణంగా దెబ్బతీస్తున్నాయి. వ్యవసాయదారులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని దూర ప్రాంతాలకు పారిపోతున్నారు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని మొదలుపెట్టి ఏడాది దాటింది. సూడాన్‌లో హిజ్బొల్లా ఉగ్రవాద కార్యకలాపాలు, ఫలితంగా ఇతర దేశాల దాడులు నిత్య కృత్యమయ్యాయి. ఇటీవల ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్య పరస్పర దాడులు జోరందుకున్న విషయం తెలిసిందే. సొమాలియా, హైతీ, జింబాబ్వే వంటి దేశాలు కొన్ని దశాబ్దాలుగా కరువు కోరల్లా చిక్కుకొని అల్లాడుతున్నాయి. ఆహార భద్రత కొరవడిన చాలా దేశాల్లో అశాంతి నెలకొనడాన్ని చూస్తునే ఉన్నాం. ఈ ప్రాంతాల్లో 169.2 మిలియన్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొంటారని అంచనా. ఇందులో నైజీరియాలో 31.8 మిలియన్లు, సూడాన్‌లో 21.1 మిలియన్లు, యెమెన్‌లో 19 మిలియన్లు, ఇథియోపియాలో 15.8 మిలియన్లు, మయన్మార్‌లో 13.3 మిలియన్లు, సిరియన్ అరబ్ రిపబ్లిక్‌లో 12.9 మిలియన్లు, దక్షిణ సూడాన్‌లో 7.1 మిలియన్లు ఉన్నారు. వాతావరణ మార్పులు, పంటల్లో వైవిధ్యం లేకపోవడం, తగ్గుతున్న వర్షపాతం. నిత్యం పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం కూడా వ్యవసాయ రంగాన్ని వేధిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మెరుగైన వ్యవసాయ పరిస్థితులు ఉన్నప్పటికీ, రాజకీయ, ఆర్థిక స్థితిగతులు అంతంతమాత్రమే. నైజీరియా, మలావి, మొజాంబిక్ తదితర దేశాల్లోని పలు ప్రాంతాలు వినాశకరమైన వరదలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. మరోవైపు ఇథియోపియా, సొమాలియా తదితర దేశాల్లో ఉష్ణోగ్రతలు పంటలకు ఏమాత్రం అనుకూలించడం లేదు. ఈ తీవ్ర సంక్షోభాన్ని నివారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తాజా నివేదిక స్పష్టం చేసింది. ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడంతోపాటు, వాతావరణ అనుకూల విధానాలపై దృష్టి సారించాలని సూచించింది. ప్రపంచ దేశాలు, ప్రత్యేకించి అభివృద్ధి చెందిన దేశాలు ఆపన్నహస్తం అందించాలి. అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి సంస్థలు, సమాఖ్యలు, సంఘాలు కూడా సహాయసహకారాలు అందచేయాలి. లేకపోతే ఇప్పుడు కొన్ని దేశాలకే పరిమితమైన తీవ్రమైన కరువు సమీప భవిష్యత్తులో ఇతర దేశాలకు కూడా వ్యాపించే ప్రమాదం లేకపోలేదు.

పాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారతీది అగ్రస్థానం. ప్రపంచంలోనే అతిపెద్ద పశువుల మంద (గేదెలు), అలాగే గోధుమలు, బియ్యం, పత్తి సాగులో అతిపెద్ద విస్తీర్ణం కలిగి ఉంది. బియ్యం, గోధుమలు, పత్తి, చెరకు, పెంపకం చేపలు, గొర్రెలు, మేక మాంసం, పండ్లు, కూరగాయలు మరియు తేయాకులో భారతదేశం రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారు.

వ్యర్థాలతో ఆదాయం!

వ్యవసాయ వ్యర్థాలను చాలా చులకనగా చూస్తాం. అవి ఎందుకూ పనికిరావన్నది చాలా మంది అభిప్రాయం. కానీ, అహమ్మదాబాద్‌కు చెందిన ఓ యువ మహిళ వ్యవసాయ వ్యర్థాలను వస్త్ర పరిశ్రమలో ఉపయోగించే ఫైబర్‌గా మారుస్తూ ఆదాయం పొందుతున్నది. 29 ఏళ్ల శిఖా షా ఈ అద్భుతాన్ని ఆవిష్కరించి, వేలాది మందికి ఆదర్శంగా నిలుస్తున్నది. రైతుల నుంచి వ్యవసాయ అవశేషాలను కొనుగోలు చేసి, వాటిని కాల్చకుండా వస్త్రాలకు ముడిపదార్థంగా మారుస్తున్నది. ఈ వ్యర్థాలతో తయారు చేసిన ఫైబర్‌ను కిలో 650 రూపాయలకు అమ్ముతున్నది. ఆమె టర్నోవర్ ఇప్పుడు సంవత్సరానికి 30 కోట్ల రూపాయలు. విలువైన ఫైబర్‌ను ఉత్పత్తి చేస్తున్న ఆమె, ఈ ముడిసరుకును విక్రయిస్తున్నది. ఐరోపా దేశాలతోపాటు అమెరికాలోనూ ఈమెకు సుమారు 500 మంది ఖాతాదారులు ఉన్నారు. సాధారణంగా వ్యవసాయ వ్యర్థాలను రైతులు కాల్చేస్తారు. దీనివల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటున్నదని, కాలుష్యం పెరుగుతున్నదనీ నిపుణులు ఎంతోకాలంగా హెచ్చరిస్తున్నారు. వ్యవసాయ వ్యర్థాలను కాల్చకుండా రైతులను నిలవరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఇటీవల సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రపంచంలోనే అత్యధిక కాలుష్య నగరమైన లాహోర్‌కు భారత్ వల్లే ఆ దుస్థితి వాటిల్లిందని పాకిస్తాన్ ఆరోపిస్తున్నది. పంజాబ్, హర్యానా రైతులు వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల, దాని ప్రభావం లాహోర్‌సహా తమ దేశంలోని పలు నగరాలు, పట్టణాలకు కాలుష్యం విస్తరిస్తున్నదని పాక్ వాదన. దేశంలో అతి పెద్ద సమస్యగా మారిన వ్యవసాయ వ్యర్థాలకు శిఖా షా గొప్ప పరిష్కారాన్ని కనుగొంది. వ్యర్థాలతోనూ ఆదాయం సాధ్యమని నిరూపిస్తున్నది. శిఖా షా తండ్రి విష్ణు షా ఆటోమొబైల్ వ్యవర్థాలను లోహాలుగా రీసైక్లింగ్ చేసే వ్యాపారంలో ఉన్నాడు. కాబట్టి, రీసైక్లింగ్ ప్రక్రియ ఆమెకు చిన్నతనం నుంచే తెలుసు. 'వేస్ట్ టు వాల్యూ' (వ్యర్థం నుంచి విలువ) అనే కాన్సెప్ట్‌ను వింటూ పెరిగింది. అహమ్మదాబాద్‌లోని నిర్మా యూనివర్శిటీలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. వివిధ పంటల నుంచి వచ్చే వ్యర్థాలను ఉపయోగించి ఫైబర్‌ను ఉత్పత్తి చేయడం ప్రారంభించింది. వ్యవసాయ రంగంలో ఇచ్చే ప్రతిష్టాత్మక అటల్ ఇన్నోవేషన్ అవార్డును అందుకుంది. 'మేము వ్యవసాయఅవశేషాలను మాత్రమే ఉపయోగిస్తాము ఒక పంటను పండించిన తర్వాత మిగిలిపోయిన పదార్థాన్ని ఆహారం లేదా ఇతర ప్రాథమిక అవసరాల కోసం ఉపయోగిస్తాము. రైతులు భూమిని ఆహారాన్ని పండించడానికి ఉపయోగించాలని మేము కోరుకుంటున్నాము. ఇది సారవంతమైన భూమిని వివేకంతో ఉపయోగించడం. మేము వ్యవసాయ ఉపఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగించుకోవడంపై దృష్టి పెడుతున్నాము, కేవలం వస్త్ర ఉత్పత్తికి మాత్రమే అదనపు భూమి, నీరు లేదా వనరులను పెంచే పదార్థాలకు ఉపయోగించకుండా చూసుకుంటాము' అంటున్న శిఖా షా వేలాది మంది రైతులకు, రైతు కుటుంబాలకు మార్గదర్శకురాలు.

డిసెంబర్ 26న సిపిఐ ప్రజాసంఘాల ఆవిర్భావ ఉత్సవాలు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్యపద్మ

ప్రజాపక్షం/నిజామాబాద్ప్రతినిధి: సిపిఐఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 26న పార్టీ, ప్రజాసంఘాలు ఆవిర్భావ ఉత్సవాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, కామ్రేడ్ పశ్య పద్మ అన్నారు. సిపి జిల్లా కార్యవర్గ సమావేశం కె.భూమయ్య అధ్యక్షతన నిర్వహించగా పద్మ మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోని మతోన్మాద బీజేపీ దళితులపై, ఆదివాసీలపై, మహిళలపై, మైనార్టీలపై దాడులను పెంచిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేండ్లు దాటిన రాష్ట్ర పునర్విభజనచట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయలే దన్నారు. తెలుగు రాష్ట్రానికి సంబంధించిన ప్రొఫెసర్ సాయిబాబాపై నిరంకుశ చట్టాలను ప్రయోగించి ఆయన జీవితాన్ని జైలుపాలు చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఏర్పడ్డ సిపి ఆనాటి నుండి నేటి వరకు ప్రజాసమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తుందని, నాటి స్వాతంత్ర్య పోరాటంతో పాటు తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆనాటి ఆంధ్రప్రదేశ్ 23 జిల్లా ల్లో ఒకే మాట మాట్లాడిన పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని పోరాటం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆట, పాట, మాట ఉద్యమంతో ప్రజల వద్దకు వెళ్లిన పార్టీ సీపీఐ అన్నారు. సమావేశంలో నాయకులు సుధాకర్, ఓమయ్య, రాజేశ్వర్, రాజిరెడ్డి, రాజన్న, స్వరూపరాణి, రాందాస్ పాల్గొన్నారు.

కళాకారులకు సంక్షేమనిధిగా రూ.10వేల కోట్ల నిధులు కేటాయించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎం.బాల్‌నర్సింహ్మ

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ప్రతినిధి : కళాకారులకు సంక్షేమనిధిగా రాష్ట్రప్రభుత్వం రూ.10వేలకోట్ల నిధులను కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాల్‌నర్సింహ్మ అన్నారు. గురు వారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్‌లక్ష్మణాచారిభవనంలో తెలంగాణ ప్రజా నాట్య మండలి జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారులను వెలికితీసి గ్రామీణ కళాకారుల కలలను ప్రోత్సహించి కళాకా రులను ఆదు కోవాలని, ప్రతి మండల కేంద్రంలో ఓపెన్ థియేటర్‌ను ఓపెన్‌చేసి గ్రామీణ కళలను ప్రోత్సహించాల న్నారు. మినీ రవీంద్రభారతిని నిర్మించి కళాకారులను ప్రోత్సహించాలన్నారు. జానపదాలు, సుద్దు లు, హెచ్చ గానాలు, ఒగ్గుకథ, హరి భజనలు కళాకారులను గ్రామీణ ప్రాంత కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించి కలలను వెలికితీసే విధంగా గ్రామ స్థాయి నుంచి జిల్లాస్థాయి కళారూపాలను ప్రదర్శించి రాష్ట్ర స్థా యిలో ప్రదర్శించేవిధంగా తీర్చిదిద్దాలన్నారు. కళాకారులను రాష్ట్రప్రభుత్వం చిన్నచూపు చూడొద్దన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్య మం డలి నాగర్‌కర్నూల్ జిల్లా ఇంచార్జీ హెచ్.ఆనంద్‌జి, జిల్లాగౌరవ అధ్యక్షులు తన్నీరు నర్సింహ్మ, తెలంగాణ ప్రజానాట్యమండలి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, పెబ్బేటి విజయుడు, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా సమితి సభ్యులు చిన్న కొత్తపల్లి నర్సింహ్మ, శంకర్,పర్వతాలు, గాలన్న, సుధాకర్, చందు పాల్గొన్నారు.

'సొమ్ము'సింగరేణిది..'ప్రచారం'ప్రభుత్వానిది!

సింగరేణిలో రాజకీయ జోక్యం బిఆర్ఎస్ కంటే కాంగ్రెస్‌దే ఎక్కువ

కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించిన సీతారామయ్య

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : సింగరేణిలో రాజకీయ జోక్యం గత బిఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఎక్కువగా ఉందని, సింగరేణి సొమ్మును విచ్చలవిడిగా వాడుకుంటూ ప్రచారం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేసు కుంటుందని, రాష్ట్రంలో మార్పు అంటే ఇదేనా అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురు వారం గోదా వరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసిలో సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు చేరిన సంద ర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సింగరేణి రాష్ట్ర ప్రభు త్వ సంస్థ కాదని, ప్రభుత్వ రంగ సంస్థ అని, సింగరేణి సొమ్ము రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే హక్కు లేదని ఆయన అన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 33వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు వస్తెనె సింగరేణి మనుగడ కొన సాగుతుందన్నారు. సింగరేణిలో కార్మికుల సమస్య లను పరిష్కరించేందుకు స్ట్రక్చర్ మీటింగులు పెట్టాలని యాజమాన్యాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

ఎఐటియుసిలో చేరిన సివిల్ కార్మికులు

సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్‌లో పని చేస్తున్న కార్మికులు, వివిధ యూనియన్‌లో పని చేస్తున్న నాయకులు ఎఐటియుసిలో చేరారు. ఈ సందర్భంగా వారికి సీతారామయ్య కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ సలహాదారు బిట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజీసైదాలు వారి నుద్దేశించి ప్రసంగించారు.

హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు

ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి : జిల్లాలోని ఐకెపి హమాలీ కార్మిక సమస్యలు వెంటనే పరిష్క రించాలని గురువారం జిల్లా ఐకెపి కో ఆపరేటివ్ సొసైటీ సెంటర్ హమాలీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో వడ్ల కొనుగోలు ఐకెపి, డిసిఎంఎస్, పిఏసి ఎస్ సొసైటీల ద్వారా జరుగుతుండగా అందులో పనిచేస్తున్న మహిళా కార్మికుల సమస్యలు పరిష్క రించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ట్రాక్టర్, లారీ లోడ్ అయిన తర్వాత తాడు కట్టుట కూలీ ఒక టన్నుకు రూ.60 చెల్లించాలని , పనిచేస్తున్న సమయంలో ప్రమాదం జరిగితే ప్రభుత్వ ప్రమాద బీమా కల్పించాలని పేర్కొన్నారు. పనిచేసే ప్రతి కార్మికునికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడి నిండిన వారికి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, హమాలీ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, సివిల్ సప్లై మేనేజర్‌లకు వినతి పత్రం సమర్పించారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, జిల్లా ఐకెపి కో ఆపరేటివ్ సొసైటీ సెంటర్ హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెల్లి రాజేశం, ప్రధాన కార్యదర్శి కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, ఉపాధ్యక్షులు జంగం లింగయ్య, సమ్మయ్య, తదితరులున్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

హామీలను అమలు చేయాలి

ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్

ప్రజాపక్షం/హనుమకొండటౌన్ : ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేస్తూ ఈనెల 17న జరిగే ఆటో డ్రైవర్ల సంఘం జిల్లా ప్రథమ మహాసభలను విజ యవంతం చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్‌లు కోరారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ ఆటో డ్రైవర్ల సంఘం జిల్లా ప్రథమ మహాసభల కర పత్రాలను ఎఐటియుసి, ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్ లు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు మారిన ఆటో డ్రైవర్ల సమస్యలు మారడం లేదని, నిరుద్యోగులు కూడా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గత పాలకుల లాగే ఆటో కార్మిక డ్రైవర్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మి కుల కుటుంబాలను వీధిన పడవేసిందని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వ ఆదుకుంటుందని సిఎం చెప్పిన మాట ఇంతవరకు అమలుకు నోచుకోకపోవడం దారణమన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఆఫీస్ బెరర్స్ మాలోతు శంకర్ నాయక్, రామ రాజేష్ కన్నా, రేణుకుంట్ల దుర్గ ప్రసాద్, లంక దాసరి అశోక్, గుంటి రాజేందర్, ఇల్లందల రాములు, జిల్లా నాయకులు ఆర్ పూర్ణ చందర్, విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 30న సిపిఐ బహిరంగ సభ

ప్రజాపక్షం/మిర్యాలగూడ: డిసెంబర్ 26 నాటికి సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ పట్టణంలో నిర్వహించే పార్టీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సిపిఐమండల సమితి సభ్యుల నియోజకవర్గస్థాయి సమావేశం బిల్లా కనకయ్య అధ్యక్షతన నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. సిపిఐ సామాన్య, పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పని చేస్తుందని, సిపిఐ దున్నేవారికి భూమి కావాలనే నినాదంతో తెలంగాణాలో 10 లక్షల ఎకరాలను పంచిన ఘనత సిపిఐకు దక్కుతుందన్నారు.ఈసమావేశంలో మండల కార్యదర్శులు ఎండి.సయిద్, ధీరావత్ లింగా నాయక్, జిల్లా యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, మహిళా సమాఖ్య నాయకురాలు పాల్గొన్నారు.

సిపిఐ పటిష్టతలో యువజన విద్యార్థుల పాత్ర ఎనలేనిది

కమ్యూనిస్టు ఉద్యమంలో విద్యార్థులు మమేకమవ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ప్రజాపక్షం/ ఖమ్మంఅర్బన్ : వందేళ్ల ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పటిష్టతలో ఎఐఎస్ఎఫ్, యువజన, విద్యార్థుల పాత్ర ఎనలేనిదని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. గురువారం గిరిప్రసాద్ భవన్‌లో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ సభ్యత్వాన్ని ఏఐఎస్ఎఫ్ ఖమ్మంజిల్లా సమితి నాయకులకు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లా డుతూ పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని దీనిలో ఎఐఎస్ఎఫ్ పాత్ర ఎనలేనిదన్నారు. విద్యా రంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల గొంతుకగా ఎఐఎస్ఎఫ్ నిలిచిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా, కార్మికులకు కష్టం కలిగినా ప్రజల తరుపున నిలబడి పోరాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్ల కోసం, రైతు భరోసా, రుణ మాఫీ కోసం గొంతువిప్పి మాట్లాడేది ఎర్ర జెండా నాయకులేనని ఆయన గుర్తు చేశారు. సిపిఐ వందేళ్ల ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు.ఇందులో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామ కృష్ణ, ఖమ్మంజిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి, జిల్లా సహాయ కార్యదర్శి నాగుల మీరా, శివానాయక్, తదితరులు పాల్గొన్నారు.

మండుతున్న కూరగాయలు, ఆహార వస్తుధరలు

గరిష్టస్థాయిలో పెరిగిన టోకు ధరల ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ : టోకు ధరల సూచీ (డబ్ల్యుపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం గతనెలలో గరిష్టస్థాయిలో పెరిగింది. గడచిన నాలుగు నెలలలో ఎన్నడూలేనివిధంగా ఈ టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం అక్టోబరునెలలో 2.36 శాతానికి పెరిగింది. టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం వరుసగా రెండోనెలలో కూడా భారీగా పెరిగింది. కూరగాయల ధరలు, ఆహార వస్తువుల ధరలు భారీగా పెరిగిపోవడంవల్ల ఈ టోకుధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం నాలుగు నెలల గరిష్ఠస్థాయికి చేరుకుందని గురువారం ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు తెలియజేశాయి. ఊహించినదానికంటే చాలా భారీస్థాయిలో ఈ ద్రవ్యోల్బణం పెరిగిపోయిందని బార్క్‌లేస్ రీజినల్ ఎకనామిస్ట్ శ్రేయా సూఢాని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ ఏడాది సెప్టెంబరునెలలో టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 1.84 శాతంగా నమోదుకాగా, గత ఏడాది అక్టోబరులో ఇదే ద్రవ్యోల్బణం మైనస్ 0.26 శాతంగా నమోదైంది. దేశంలో ఆహార వస్తువుల ధరలు అక్టోబరునెలలో 13.54 శాతం మేరకు విపరీతంగా పెరిగిపోయాయి. ఇవే ధరలు సెప్టెంబరులో 11.53 శాతంగా మాత్రమే ఉండేవి. ఐతే ప్రధానంగా ద్రవ్యోల్బణంలో కూరగాయల ధరలు 63.04 శాతం మేరకు భారీగా పెరిగిపోవడంవల్ల టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. సెప్టెంబరునెలలో కూరగాయల ద్రవ్యోల్బణం 48.73 శాతంగా మాత్రమే ఉండేది. అక్టోబరునెల ద్రవ్యోల్బణంలో బంగాళదుంపల ధరలు వాటా భారీఎత్తున 78.73 శాతంగా ఉండగా, ఉల్లిపాయల ధరల వాటా 39.25 శాతంగా ఉండటం కూడా ప్రధాన కారణం. ఇంధనం, విద్యుత్ కేటగిరీలో గలనెలలో 5.79 శాతం మేరకు ప్రతిద్రవ్యోల్బణం సంభవించింది. ఈ రెంటి ప్రతిద్రవ్యోల్బణం అంతకుముందు సెప్టెంబరునెలలో 4.05 శాతంగా నమోదైంది. ఇక తయారీరంగ వస్తువులకు సంబంధించిన ద్రవ్యోల్బణం అక్టోబరులో 1.50 శాతంగా ఉండగా, అంతకుముందునెలలో ఇదే ద్రవ్యోల్బణం ఒకశాతంగా మాత్రమే నమోదైంది. ఈ ఏడాది జూన్‌నెలలో టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం క్రిందటినెల అంటే అక్టోబరుకంటే భారీగా 3.43 శాతంగా నమోదైంది. ఆహార వస్తువుల ధరలు, ఆహార ఉత్పత్తుల తయారీ ధరలు విపరీతంగా పెరడంవల్ల అక్టోబరులో ఈ అసాధారణ పరిస్థితి వచ్చింది. అదేవిధంగా తయారీరంగంలో యంత్రాలు, యంత్ర పరికరాల ఉత్పత్తులు, మోటారు వాహనాలు, ట్రైలర్స్, సెమీ ట్రైలర్స్ వంటి ఉత్పత్తుల ధరలు కూడా పెరిగాయని వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. కాగా బార్క్‌లేస్ రీజినల్ ఎకనామిస్ట్ శ్రేయా సూఢాని ఈ ద్రవ్యోల్బణం పెరుగుదలపై విశ్లేషణ చేస్తూ, ఉల్లిపాయలు వంటి త్వరగా పాడైపోయే ఆహార వస్తువుల ధరలు ప్రత్యేకించి కూరగాయల ధరలు అటు చిల్లరవర్తకంలోనూ, ఇటు టోకు వర్తకంలోనూ కూడా అక్టోబరునెలలో విపరీతంగా పెరిగిపోయాయని, తయారీ ఉత్పత్తుల ధరలు ఓ మోస్తరుగా పెరిగాయని అన్నారు. కూరగాయల ధరలు అక్టోబరునెలలో ఊహించినదానికంటే చాలా ఎక్కువగా పెరిగాయన్నారు. ఐసిఆర్ఎ సీనియర్ ఎకనామిస్ట్ రాహుల్ అగర్వాల్ మాట్లాడుతూ, ఆహారవస్తువుల ధరలు, కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంవల్లనే టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం ఈ ఏడాది సెప్టెంబరు–అక్టోబరు నెలలలో 63 బేసిస్ పాయింట్లు పెరిగిందన్నారు. ఏటేటా ద్రవ్యోల్బణంలో మార్పులను పరిశీలించినట్లయితే ఈ అక్టోబరునెలలో 0.3 శాతం మేరకు టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం పెరిగిందన్నారు.

కూరగాయల ధరలు భారీగా పెరగడంవల్ల రిటైల్ ద్రవ్యోల్బణం కూడా గతనెలలో పెరిగింది. గడచిన 14 నెలల్లో ఎన్నడూలేనంత గరిష్ఠస్థాయికి రిటైల్ ద్రవ్యోల్బణం పెరగడం గమనార్హం. 2024 అక్టోబరునెలలో ఆహార ద్రవ్యోల్బణం విపరీతంగా పెరగడానికి కారణం కూరగాయల ద్రవ్యోల్బణంవల్లనేనని, పండ్లు, నూనెలు, ఇతర కొవ్వు పదార్థాల ధరల పెరుగుదలే కారణమని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) తెలియజేసింది.

వచ్చే ఆరేళ్ళలో ఏటా ఒక ట్రిలియన్ డాలర్లు కావాలి

కాప్–29 నేపథ్యంలో స్వతంత్ర నివేదిక

న్యూఢిల్లీ : వాతావరణ సమస్యలు పరిష్కరించడానికి రాబోయే ఆరు సంవత్సరాలలో ప్రతి ఏడాదీ ఒక ట్రిలియన్ డాలర్లు వంతున పోగుజేసి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇవ్వాలి. అజర్‌బైజాన్‌లోని బాకులో కాప్–29 సదస్సులో చర్చలు జరుగుతున్న తరుణంలో ఒక స్వతంత్ర సంస్థ అధ్యయన నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం 2030 నాటికి ప్రతి సంవత్సరం ఒక ట్రిలియన్ డాలర్లు వంతున పోగుజెయ్యాల్సి ఉంటుంది. ఇలా చేస్తేనే పారిస్ ఒడంబడిక ప్రకారం ఆనాటి లక్ష్యాలను చేరుకోవడం సాధ్యం అవుతుంది. అత్యున్నతస్థాయి నిపుణుల బృందం ఈ మేరకు గురువారంనాడు ఒక స్వతంత్ర నివేదికను విడుదల చేసింది. ప్రభుత్వ పైవేటు వర్గాల ద్వారా ఈ నిధులను సేకరించాల్సి ఉంటుందని వాతావరణ ఆర్థిక పెట్టుబడుల అంతర్జాతీయ నిపుణుల బృందం తన నివేదికలో తెలియజేసింది. వాతావరణ మార్పుల సమస్య పరిష్కరించడానికి ధనిక దేశాల ద్వారా తక్షణం ట్రిలియన్ల డాలర్లు సేకరించాల్సిన అవసరం ఉందని జర్మనీ, కెనడా, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వంటి సంపన్నదేశాలు అంగీకరించిన నేపథ్యంలో ఈ స్వతంత్ర నివేదిక విడుదలైంది. కాప్–29 సదస్సులో తాజాగా అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు వాతావరణ సమస్యల పరిష్కారానికి నిధుల సమీకరణపైనే ప్రధానంగా చర్చలు జరగాల్సి ఉంది. ఒకవేళ 2030 నాటికి పైన పేర్కొన్న నిర్ణీత లక్ష్యం మేరకు నిధులను సమీకరించలేకపోతే వాతావరణ సమస్యల ఒత్తిడి అనూహ్యంగా పెరిగిపోతుందని కూడా అధ్యయనం హెచ్చరించింది. ఆ తర్వాత వాతావరణ సమస్యలను పరిష్కరించి పరిస్థితులను సాధారణీకరించే విషయం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిపోతుందని కూడా హెచ్చరించింది. ఇప్పుడే లక్ష్య నిర్దేశానికి ఆచరణ జరగాలని, లేకపోతే అతి తక్కువ సమయంలో ఆదరాబాదరాగా చర్యలు చేపట్టాల్సివస్తుందని హెచ్చరించింది. గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ డైరెక్టర్, వాతావరణ కార్యకర్త హర్జీత్ సింగ్ దీనిపై మాట్లాడుతూ, శిలాజ ఇంధన వనరులను తగ్గించాలని, అందుకు సంబంధించిన ఒప్పందం చేసేందుకు చొరవ చూపించాలన్నారు. ఒకవేళ హెచ్చరికలు పట్టించుకోకుండా వదిలేస్తే, వాతావరణ సమస్యల పరిష్కారం పెను సవాలుగా మారుతుందని, అతి ఖరీదైన విషయంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చాలాస్థిరంగా నిలకడగా కొనసాగించాలన్నారు.ఐతే కాప్–29 సదస్సు అధికారికంగా ఈ సమస్య గురించి వ్యాఖ్యానాలు చేయలేదు. వాతావరణ ప్రమాదాలను అరికట్టేందుకు కార్యాచరణ చేపట్టాలంటే 2030 నాటికి 6.3 ట్రిలియన్లు లేదా 6.7 ట్రిలియన్ డాలర్లు అవసరం అవుతాయని నివేదిక వెల్లడించింది. కొత్తగా రూపుదిద్దుకుంటున్న మార్కెట్లవల్ల వాతావరణ సమస్యలు రాకుండా చూడాలంటే చైనాను మినహాయిస్తే, వెలుపల క్లీన్ ఎనర్జీకి 1.6 ట్రిలియన్లు, వాతావరణ సమస్యకు 0.25 ట్రిలియన్లు నష్టాలు, డ్యామేజీల నియంత్రణకు 0.25 ట్రిలియన్లు, స్థిరమైన వ్యవసాయానికి 0.3 ట్రిలియన్లు అవసరం అవుతాయని నివేదిక పేర్కొంది.

మేఘాలయలో హెచ్ఎస్ఎల్‌సిపై ఐదేళ్ళ నిషేధం

న్యూఢిల్లీ : మేఘాలయా కేంద్రంగా పనిచేస్తున్న తిరుగుబాటు సంస్థ హైన్యూట్రెప్ నేషనల్ లిబరేషన్ కౌన్సిల్ (హెచ్ఎన్ఎల్సి)పై కేంద్ర ప్రభుత్వం గురువారం నాడు ఐదేళ్ళ పాటు నిషేధం విధించింది. భారత సార్వభౌమత్వానికి, సమగ్రతకు భంగం కలిగించే హింసాత్మక ఘటనల్లో భాగస్వామి అయిందుకు ఈ చర్య తీసుకుంది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మేఘాలయాలో ఖాసి, జైంతియా జాతుల అధికంగా ఉండే ప్రాంతాలను విడదీయాలనే లక్ష్యంతో హెచ్ఎన్ఎల్సి పని చేస్తుందని అందులో పేర్కొన్నారు. అలాగే పౌరులను బెదరించి నిధులు వసూలు చేస్తుందని కూడా వెల్లడించారు. ఈశాన్య ప్రాంతంలోని వేర్పాటువాద సంస్థలతో సంబంధాలు కొనసాగిస్తుందని, 2019 నవంబర్ నుంచి 2024 జూన్ వరకు మేఘాలయాలో బాంబు పేలుళ్ళ సహా 48 క్రిమినల్ కేసులలో భాగస్వామిగా ఉన్నదని, ఇప్పటి వరకు ఆ సంస్థకు చెందిన 73 మందిని భద్రతా దళాలు అరెస్ట్ చేసినట్లు వివరించింది.హెచ్ఎన్ఎల్సితో పాటు, అనుబంధ సంస్థలు, విభాగాలపై కూడా కూడా ఉపా, 1967 కింద ఐదేళ్ళు నిషేధం విధిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో తెలియజేశారు.

'లాటరీకింగ్' ఆస్తులపై 'ఇడి దాడులు..షురూ'

చెన్నై (తమిళనాడు) : చెన్నైకు చెందిన 'లాటరీ కింగ్ ' శాంటియాగో మార్టిన్ ఆస్తులపై వివిధ రాష్ట్రాలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) గురువారం తాజా దాడులు నిర్వహించింది. 2019–2024 మధ్య కాలంలో రూ.1300 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలుచేసి రాజకీయ పార్టీలకు విరాళంగా ఇచ్చిన ఏకైక అతిపెద్ద డోనర్ గా ఆయన వార్తలలో కెక్కారని, ఈ మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఇడి తాజా దాడుల ను నిర్వహిస్తున్నదని అధికార వర్గాలు తెలియజేశాయి. గతానికి సంబంధించి శాంటియన్ మార్టిగోపై ఉన్నటువంటి ప్రాథమిక ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ మూసివేయాలని తమిళనాడు పోలీసులు దిగువ కోర్టును అభ్యర్థించగా కోర్టు పోలీసుల అభ్యర్థనను అంగీకరించింది. అయితే తాజాగా మద్రాస్ హైకోర్ట్ శాంటియాగో మార్టిన్‌పై కేసుల విచారణకు ఇడిని అనుమతించిన నేపథ్యంలో ఈ దాడులు ప్రారంభమయ్యాయి. శాంటియాగో మార్టిన్ అల్లుడు ఆధవ్ అర్జున్ మరియు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, కోయంబత్తూర్‌లలో, హరాయనాలోని ఫరీదాబాద్, పంజాబ్‌లోని లూధియానా, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాలలో ఉన్నటువంటి ఆయన అనుచరులకు సంబంధించి దాదాపు 20 ప్రదేశాలలోని ఆయన వ్యాపార సామ్రాజ్యంపై దాడులు నిర్వహించినట్లు అధికారవర్గాల తెలియజేశాయి. ఇప్పటివరకూ శాంటియాగో మార్టిన్‌కు సంబంధించి ఆగిపోయిన పోలీస్ ఎఫ్ఐఆర్‌ల అభియోగాలు అన్నింటిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో శాంటియాగోమార్టిన్ లాటరీ వ్యాపార నెట్‌వర్క్‌కు సంబంధించిన లాటరీ అక్రమ విక్రయాలు, మోసం పై ఇడి తన తాజా దర్యాప్తు మొదలైంది. గురువారం ఉదయం ఇడి అతడికి సంబంధించి చెన్నై సహా పలు ప్రాంతాలలో ఉన్నటువంటి శాంటియాగో మార్టిన్ ఆస్తులపై దాడులు చేపట్టింది. సిక్కిం ప్రభుత్వానికి రూ.900 కోట్ల నష్టం తీసుకువచ్చిన కేసులో గత ఏడాది చేపట్టిన దాడులలో దాదాపు రూ.450 కోట్ల మేరకు ఆస్తులను అటాచ్ చేసింది.

మోదీజీ.. రాజ్యాంగాన్ని చదివారా?

నందూర్బర్ : రాజ్యాంగం 'ఎర్రబుక్'కు ప్రధాని నరేంద్రమోడీ ఖాళీ పుస్తకమని భావిస్తున్నారని, దీన్ని బట్టి చూస్తే ఆయన అసలు రాజ్యాంగాన్నే చదవనట్లుగా కనిపిస్తోందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విమర్శించారు. గురువారం మహారాష్ట్ర నందూర్బర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. మన రాజ్యాంగం భారత ఆత్మ, జాతిరత్నాలైన బిర్సాముండా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ సిద్ధాంతాలతో కూడుకున్నదని చెప్పారు. రాజ్యాంగ పుస్తకం రంగు ఎర్రగా ఉండడాన్ని బిజెపి వ్యతిరేకిస్తుందని, అయితే ఎర్రుపా, నీలమా అనేది తాము పట్టించుకోమని చెప్పారు. తాము రాజ్యాంగాన్ని రక్షించడానికి కట్టుబడి ఉన్నామని, దాని కోసం ప్రాణ త్యాగం చేయడానికైనా సిద్ధమేనన్నారు. 'మోదీజీ రాజ్యాంగ పుస్తకం ఖాళీది కాదని, అది దేశ విజ్ఞానం, ఆత్మతో కూడుతున్నది' అని రాహుల్ పేర్కొన్నారు. దానిని ఖాళీ పుస్తకంగా భావిస్తే, మన జాతిరత్నాలను అవమానించినట్లేనన్నారు. నిర్ణయాలు తీసుకునే విషయంలో తాము దళితులు, ఆదివాసీలు, ఇతర వెనుకబడిన వారిని ప్రతినిధులుగా చేయాలని భావిస్తున్నామన్నారు. కాగా, రాహుల్ ప్రదర్శిస్తున్న రెడ్‌బుక్‌ను బిజెపి నేతలు 'అర్బన్ నక్సలిజం'తో పోస్తున్నారు. దీనిపై రాహుల్ స్పందిస్తూ ప్రధాని మోడీ, బిజెపి నేతలు చేస్తున్న వ్యాఖ్యలు మన జాతిరత్నాలను అవమానపర్చేలా ఉన్నాయన్నారు. ఆదివాసీలకు బదులుగా వనవాసీ అని పిలుస్తూ గిరిజనులను బిజెపి, ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని రాహుల్ విమర్శించారు. దేశానికి తొలి యజమానులు ఆదివాసీలేనని, జల్, జంగిల్, జమీన్‌పై తొలి హక్కులు కూడా వారివేనన్నారు. అయితే ఎలాంటి హక్కులు లేకుండా ఆదివాసీలు అడవికే పరిమితం కావాలని బిజెపి భావిస్తోందని మండిపడ్డారు. గిరిజనుల హక్కుల కోసం బిర్సా ముండా పోరాటం చేశారని, ప్రాణాలు కూడా అర్పించారని చెప్పారు. మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) ఎన్నికల మేనిఫెస్టోపై స్పందిస్తూ నెలకు రూ. 3 వేల సహాయం, ఉచిత బస్సు ప్రయాణం, రూ. 3 లక్షల రుణమాఫీ, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4వేల సహాయం వంటి వాటితో మహిళలు, రైతులు, యవత ఆర్థికంగా బలోపేతమవుతారన్నారు. కులగణనపై కూడా మాట్లాడుతూ దీని వల్ల మహారాష్ట్రలో ఆదివాసీలు, దళితులు, ఇతర వెనుకబడిన తరగతలు వారికి దోహదపడుతుందని చెప్పారు.

మహారాష్ట్ర ఎన్నికల తరువాత యోగి సిఎం కుర్చీ ?: అఖిలేశ్

ప్రయాగ్‌రాజ్ : ఉత్తర్ ప్రదేశ్ ఉప ఎన్నికల్లో బిజెపికి ఓటమి ఎదుర్కోక తప్పదని ఎస్‌పి అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ అన్నారు. వారి ఆలోచనలు నెగెటివ్ (వ్యతిరేకం)గా ఉంటాయని, ఎన్‌డిఎ కూడా ఎన్ అంటే నెగెటివ్‌తో ప్రారంభమవుతుందని ఎద్దేవా చేశారు. ఆలోచనలు, మాటల ద్వారా 'యోగి' అవుతారే తప్ప ధరించే దుస్తుల ద్వారా కాదని పరోక్షంగా ఉత్తర్‌ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను విమర్శించారు. ఫూల్‌పూర్ ఉప ఎన్నికల్లో ఎస్‌పి అభ్యర్థి ముస్తాఫా సిద్ధిఖీ తరుపున ఆయన గురువారం ప్రచారం చేశారు. యుపి ప్రభుత్వం పోబోతుందని ప్రజలకు తెలుసునని, మహారాష్ట్ర ఎన్నికలతో సంబంధం లేకుండా ఆదిత్యనాథ్‌ను కుర్చీ నుంచి దింపేస్తారని అఖిలేశ్ వ్యాఖ్యానించారు. ఆదిత్యనాథ్‌కు బిజెపి కేంద్ర నాయకత్వం మధ్య కోపతాపాలు సాగుతున్నాయని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నాయని, వాటిని రక్షించే ఏకైక మార్గం బిజెపి ప్రభుత్వాన్ని లక్నో, ఢిల్లీ నుంచి తొలగించడమేనని అన్నారు.

మణిపూర్‌లోని ఆరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో

మరోసారి 'ఆఫ్‌స్పా' విధింపు

న్యూఢిల్లీ : మణిపూర్‌లో కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద సాయుధ బలగాల (ప్రత్యేక హక్కుల) చట్టం (ఆఫ్‌స్పా)ను తిరిగి విధించింది. హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న జిరిబామ్ పరిధిలోని ఆరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆఫ్‌స్పాను అమల్లోకి తీసుకువచ్చినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఆఫ్‌స్పా విధించిన ప్రాంతాలలో సాయుధ బలగాలకు విస్తృతాధికారాలు దఖలు అవుతాయి. ఎవరిపైనా వెతకేందుకు , అరెస్టు చేసేందుకు, శాంతిభద్రతల పేరుతో కాల్పులకు సైతం దిగేందుకు అధికారం లభిస్తుంది. కొనసాగుతున్న జాతుల సంఘర్షణ నేపథ్యంలో ఆఫ్‌స్పాను విధించినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇంపాల్‌లోని సెక్మాయి, లామ్సాంగ్, ఇంపాల్ తూర్పు జిల్లాలోని లామ్లా యి, జిరిబామ్ జిల్లాలోని జిరిబామ్, కంగ్‌పోక్పీలోని లీమఖాంగ్, బిష్ణుపూర్క్ లోని మొయిరాంగ్ పోలీస్ స్టేషన్‌లలో ఈ చట్టాన్నిఅమల్లోకి తీసుకువచ్చారు. అక్టోబర్ 1న మణిపూర్ ప్రభుత్వం ఈ ఆరు జిల్లాలు సహా 19 పోలీసు స్టేషన్‌లు మినహా రాష్ట్రమంతా ఆఫ్‌స్పా ను విధించింది.

ఆఫ్‌స్పాను సంపూర్ణంగా ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈశాన్య భారతదేశం, జమ్మూ కశ్మీర్‌లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. ఈ చట్టానికి వ్యతిరేకంగా మణిపూర్ ఉద్యమకారిణి ఇరోమ్ చాను షర్మిల 2016 ఆగస్టు 9 వరకు 16 ఏళ్ళ పాటు నిరాహార దీక్ష చేశారు.

శివాజీని నిర్లక్ష్యం చేస్తున్న మహాయుతి, కేంద్రం

న్యూఢిల్లీ : మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఛత్రపతి శివాజి మహరాజ్‌ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని కాంగ్రెస్ ప్రశ్నించింది. ఏడేళ్ళ క్రితం ముంబాయి సమీపంలోని అరేబియా సముత్రంలో 696 అడుగుల శివాజి మహారాజ్ విగ్రహానికి ప్రధాని శంకుస్థాపన చేశారని, అక్కడ ఖాళీగానే ఉందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ 'ఎక్స్'లో విమర్శించారు. జూలై 4న మహారాష్ట్రలో ఘోర పరాజయం తరువాత పార్లమెంటు హౌజ్‌లో కూడా శివాజిమహారాజ్ విగ్రహాన్ని ప్రముఖ స్థానం నుంచి తొలగించి బైట పెట్టారని ఆరోపించారు. మహాయుతి ప్రభుత్వం లూటీ చేసేందుకు చివరకు శివాజి విగ్రహాన్ని కూడా విడిచిపెట్టలేదని, సింధుదుర్గ్ లోని రాజ్‌కోట్ కోటో శివాజీ 35 అడుగుల శివాజీ విగ్రహం ప్రధాని ప్రారంభించిన ఏడాదిలోపే కూలిపోయిందన్నారు.

గోవాలో ఉద్యోగాల కుంభకోణంపై 'సిట్' దర్యాప్తు

విలేకరుల సమావేశంలో జిపిసిసి చీఫ్ అమిత్ పట్కర్ డిమాండ్

ఉద్యోగాలు అమ్ముకున్న కేసులో అరెస్ట్ అయినోళ్లంతా బిజెపి కార్యకర్తలేనని ఆరోపణ

పనాజీ : గోవా రాష్ట్రంలో అధికార బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలను అమ్ముకుంటోందని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. డబ్బులకు ఉద్యోగాలు అమ్ముకోవడంపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. గురువారం నాడు ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోవా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అమిత్ పట్కర్ మాట్లాడుతూ ఈ అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి ఏదో ఒక రకంగా భారతీయ జనతా పార్టీ (బిజెపి)తో సంబంధాలు ఉన్నాయని తెలిపారు. డబ్బుకు ఉద్యోగాలు అమ్ముకున్న కుంభకోణంపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేసులకు సంబంధించి దాదాపు 18మంది వ్యక్తులు అరెస్ట్ అయ్యారని అమిత్ వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని కొంతమందిని మభ్యపెట్టి నిందితులు డబ్బు తీసుకున్నారని ఆరోపించారు. ఇటీవలనే కాకుండా గతంలో కూడా ఈ విషయంపై గోవా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) అల్కో కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ వినతిపత్రాలు అందజేసిందని, దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్‌పై సిట్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ సంబంధిత కుంభకోణంపై కేసులు విచారణ చేపట్టేందుకు బాంబే హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం కూడా ఏర్పాటైందని వెల్లడించారు. 'ఈ కుంభకోణం వెలుగుచూసిన తర్వాత బిజెపి ప్రభుత్వం తన 12సంవత్సరాల పదవీ కాలంలోడబ్బు కోసం ఉద్యోగాలు అమ్ముకుంటుందనే విషయం స్పష్టమైంది' అని అమిత్ పట్కర్ ఆరోపించారు. ఒకవేళ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందితే, కాంగ్రెస్ పార్టీ తన ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని, ప్రతీ ఇంటి ముంగిటికీ ఉద్యమాన్ని తీసుకువెళుతుందని ఆయన హెచ్చరించారు. నిరుద్యోగం విషయంలో గోవా రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని ఆయన చెప్పారు. బిజెపి పరిపాలనలో సాంప్రదాయంగా వస్తున్న వ్యాపారాలు నాశనం అయ్యాయని అమిత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశానికి హాజరైన ప్రతిపక్ష నాయకుడు యురి అలేమావో మాట్లాడుతూ గోవా రాష్ట్రంలో ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను ఏ విధంగా విశ్వసిస్తారని యురి ప్రశ్నించారు. ఒకపక్క ఉద్యోగాలను లక్షల రూపాయలకు అమ్ముకుంటుంటే అధికారపార్టీ ఎమ్మెల్యేలు తమ సొంత ప్రభుత్వానికి క్లీన్ చిట్ ఇవ్వడంలో బిజీగా ఉన్నదని యురి అలెమావో ఆరోపించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తనపై ఆరోపణలను నిరూపించుకోవాలని, వీటన్నింటితో సంబంధాలు కలిగి ఉన్న విషయంలో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోవాలో 2019తర్వాత జరిగిన ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌పై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం నాడు గోవాలో పొండా పోలీసులు ప్రభుత్వం ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంత మంది అమాయక ప్రజలను మాయమాటలతో నమ్మించి మోసం చేసిన కాషాయపార్టీకి చెందిన మహిళా కార్యకర్త శ్రుతి ప్రభుగావోంకర్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. డబ్బు ఇస్తే ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామనే కుంభకోణం గోవా రాష్ట్రంలో వెలుగుచూసిన తర్వాత లంచాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలపై ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సావంత్ మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి మోసగించబడిన ప్రజలు ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని కోరారు. బుధవారం దీనిపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అలోక్‌శర్మ మాట్లాడుతూ మా ఆరోపణ కేవలం ఈ ఒక్క సంఘటనకు సంబంధించింది మాత్రమే కాదని 2019సంవత్సరం తర్వాత నుంచి జరిగిన ఉద్యోగాల నియామక ప్రక్రియకు సంబంధించి తాము మాట్లాడుతున్నామని స్పష్టం చేశారు. సరైన పద్ధతి అంటూ లేకుండా ఉద్యోగాల నియామక ప్రక్రియలో కుంభకోణం చోటుచేసుకుందని, మధ్యప్రదేశ్‌లో జరిగిన 'వ్యాపం' కుంభకోణం తరహాలోనే గోవా ఉద్యోగాల కుంభకోణం కూడా చోటుచేసుకున్నదని ఆరోపించారు. గోవా కుంభకోణంలో అరెస్ట్ అయిన వారు ఎవరైతే ఉన్నారో వారందరూ బిజెపి నాయకులే అన్న విషయం వారి ఫోటోలు చూస్తే చాలు అర్థమవుతుందని అన్నారు. గోవాలో 'వ్యాపం2' కుంభకోణం చోటుచేసుకున్నవిషయాన్ని గమనించిన బిజెపి ఈ విషయాన్ని సర్దిచెప్పే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అలోక్ శర్మ మండిపడ్డారు.

యెడ్యూరప్ప హయాంలో కొవిడ్ అక్రమాలపై సిట్

బెంగళూరు : గత ప్రభుత్వం కొవిడ్ నిర్వహణలో పాల్పడిన అక్రమాలపై విచారణ జరిపేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటు చేయాలని కర్నాటక క్యాబినెట్ నిర్ణయించింది. జస్టిస్ జాన్ మైఖేల్ డి'కన్హా కమిషన్ మధ్యంతర నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ సమావేశం అనంతరం న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్.కె.పాటిల్ మీడియాతో మాట్లాడుతూ కన్హా కమిషన్ మధ్యంతర నివేదికను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత మరింత లోతుగా విచారణ జరిపి, చర్యలు తీసుకునేందుకు క్యాబినెట్ సిట్‌ను ఏర్పాటుకు పచ్చ జెండా ఊపిందన్నారు. ఐజిపి స్థాయి పోలీసు అధికారి సిట్‌కు నేతృత్వం వహిస్తారని తెలిపారు. సిట్ కేవలం అక్రమాలపై దర్యాప్తు మాత్రమే చేస్తుందని, నగదును రికవరీ చేయదని స్పష్టం చేశారు. రికవరీ చేసే పని రెవెన్యూశాఖకు సంబంధించిన ప్రత్యేక ఏజెన్సీ చేపడుతుందన్నారు. కొవిడ్ సమయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పాటిల్ తెలిపారు. దాని జస్

తెలుగు జాతీయ దినపత్రిక
ప్రజాపక్షం
PRAJAPAKSHAM
శుక్రవారం, నవంబరు 15

లగచర్లపై సిగపట్లు

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం, దుద్యాలమండలంలోని లగచర్ల గ్రామంలో సోమవారంనాడు జిల్లా కలెక్టర్ తదితర అధికారులపై రైతులని చెప్పబడుతున్న గ్రామస్థులు జరిపిన దాడి, కార్ల ధ్వంసం ఘటన రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నది. అది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గం అయినందున అందరి దృష్టిని ఆకర్షించింది. చర్చనీయాంశమైంది. ఆ ఘటన తీవ్రమైన ఖండనకు అర్హమైంది. ఇటువంటి దౌర్జన్యకాండ ఎక్కడ జరిగినా ఖండనార్హం, నేరస్థులు శిక్షలకు పాత్రులు. ఫార్మా కంపెనీల ఏర్పాటు నిమిత్తం భూసేకరణ అవసరమైనందున బాధితులయ్యే రైతుల అభిప్రాయం తెలుసుకుని ప్రభుత్వానికి నివేదించే నిమిత్తం కలెక్టర్ మరికొందరు అధికారులతో కలిసి గ్రామానికి వచ్చారు. ఇది ముందుగా నిర్ణయించి, ప్రకటించిన కార్యక్రమం. వారేమీ బలవంతంగా భూములు లాక్కోవటానికి వెళ్లలేదు. ఏ ప్రాజెక్టుకైనా రైతులనుండి భూసేకరణ సందర్భంలో 'ప్రజాభిప్రాయ సేకరణ' చట్టబద్ధ లాంఛనం. భూములు కోల్పోయే రైతులు తమ జీవనాధారమైన పంట భూమి ఇవ్వబోమని ఆవేశపూరితంగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేయటం సర్వసాధారణం. కాని ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సమాచారం ప్రకారం లగచర్లలో జరిగిన దాడి ఘటన యాదృచ్ఛికం, ఆకస్మికం కాదని, అంతా పథకం ప్రకారమే జరిగిందని వెల్లడవుతున్నది. గ్రామసభ నిర్వహించేందుకు నిర్దేశించిన ప్రదేశానికి కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులు వచ్చారు. బిఆర్ఎస్ నాయకుడిగా చలామణీ అవుతున్న (బిఆర్ఎస్ స్థానిక నాయకుడేనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు బుధవారంనాడు ధృవీకరించారు.) భోగమోని సురేశ్ అనే వ్యక్తి రైతులాగా నెత్తికి ఆకుపచ్చ తలపాగా చుట్టుకుని కలెక్టర్ దగ్గరకు వచ్చి రైతులందరూ సుముఖంగానే ఉన్నారని, వారు గ్రామంలోనే ఉన్నందున తమరు అక్కడికి వస్తే పని అవుతుందని నచ్చజెప్పాడని చెప్పబడుతున్నది. పోలీసులు అక్కడికి వెళ్లవద్దని కలెక్టర్‌ను వారించినా, అధికార దర్పంలేని ప్రతీక్ జైన్, మన రైతులే కదా, వారున్న చోటకు మనం వెళదామంటూ, లగచర్ల గ్రామ కూడలిలోకి వెళ్లారట. అధికారులు కార్లు దిగగానే రైతులుగా చెప్పబడుతున్న ఉన్మాదులు అధికారులను చుట్టుముట్టటమేగాక, కర్రలతో, రాళ్లతో దాడి చేశారు. కార్లపై పెద్దపెద్ద రాళ్లు విసిరారు. అధికారులు బ్రతుకుజీవుడా అంటూ కార్లెక్కి వెళ్లిపోయారు. పెద్ద ప్రమాదం తప్పింది.

ఇదంతా ఉద్దేశపూర్వకంగా ముందస్తు పథకం ప్రకారం జరిగిందనేది ఆ ఘటన తీరు వెల్లడిస్తున్నది. సురేశ్ అనే వ్యక్తి పరారీలో ఉండటం ఇందుకు ఊతమిస్తున్నది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు చాలామందిని అదుపులోకి తీసుకుని విచారించి 21 మందిని అరెస్టు చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది. మరో 26మంది కోసం గాలిస్తున్నారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని బుధవారం ఉదయం హైదరాబాద్‌లో కెబిఆర్ పార్కు వద్ద మార్నింగ్‌వాక్‌లో ఉండగా పోలీసులు అరెస్టు చేశారు. అతని ఫోన్ కాల్ డేటా పరిశీలించగా అతను గత రెండు మాసాల్లో ఎ1 సురేష్‌తో 40 సార్లు మాట్లాడినట్లు బయటపడింది. ప్రాథమిక దర్యాప్తును బట్టి ఈ దాడి వెనుక 'కుట్ర' ఉందని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, హైడ్రా కూల్చివేతలు, జనగణన ఇలా ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని తూర్పారపడుతూ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్ వంటి వాటిపై రోజూ ఆరోపణలు చేస్తూ రైతు బాంధవుల్లాగా సానుభూతి పొందటానికి కెటిఆర్, హరీష్‌రావు అధికంగా శ్రమిస్తున్న తరుణంలో కెటిఆర్‌పై ఫార్ములా ఇ కార్ రేస్ అధికార దుర్వినియోగం ఇతర ఆరోపణలతో అరెస్టు తప్పదన్న వాదోపవాదాలతో కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఆ నేపథ్యంలో జరిగిన లగచర్ల దౌర్జన్యకాండతో తారాజువ్వల్లా మాటలతూటాలు పేలుతున్నాయి. నరేందర్‌రెడ్డి కాల్ డేటాలో కెటిఆర్ ఫోన్ కాల్స్ దృష్ట్యా లగచర్ల ఘటనలో కుట్ర కోణాన్ని పోలీసులు, మంత్రులు గట్టిగా అనుమానిస్తున్నారు. అయితే అపోహలు, అనుమానాలతో రాజకీయ సంవాదాలను పట్టించుకోకుండా పోలీసులు వృత్తినైపుణ్యంతో లోతుగా దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలతో కేసును పకడ్బందీగా నడిపి వాస్తవమేమిటో ప్రజలకు తెలియచేయాలి.

అవే చర్చలు.. అవే ప్రతిపాదనలు..

పర్యావరణ మార్పులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. కనీసం 180 సంవత్సరాల్లో లేనంతగా అత్యధిక ఉష్ణోగ్రతలు గత రెండేళ్లుగా అల్లాడిస్తున్నాయి. పెరుగుతున్న కాలుష్యం... భవిష్యత్ తరాలకు పొంచి ఉన్న ప్రమాదంపై అంతర్జాతీయ సదస్సులు, సమావేశాలు జరుగుతునే ఉన్నాయి. నిర్ణయాలు తీసుకుంటునే ఉన్నారు. కానీ, అమలవుతున్న దాఖలాలు లేవు. అభివృద్ధి చెందిన... చెందుతున్న దేశాలు కర్బన ఉద్ధారాలకు కేంద్రాలుగా మారాయి. సదస్సులో ఆ దేశాలే పర్యావరణ పరిరక్షణపై గగ్గోలు పెడతాయి. 'సమస్య పరిష్కారం అందరి సమష్టి బాధ్యత' అంటూ, ఏదో కొత్త విషయాన్ని కనుగొన్నట్టు ఘనంగా ప్రకటిస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలు అత్యధిక మొత్తంలో ఆర్థిక సాయాన్ని అందించాలని తీర్మానిస్తాయి. ఆ దేశాలు సైతం అంగీకరిస్తాయి. తిరిగి షరా మామూలే. పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే. బకూ (అజర్‌బైజాన్) వేదికగా జరుగుతున్న కాప్29 సదస్సు ఇందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. ఈనెల 11న ప్రారంభమైన సదస్సు 22వ తేదీ శుక్రవారం వరకూ జరుగుతున్నది. చర్చలు సాగుతున్నాయి. పర్యావరణాన్ని ఏ విధంగా పరిరక్షించాలి? గ్లోబల్ వార్మింగ్‌ను నియంత్రించాలి? కర్బన ఉద్గారాలకు ఎలా కళ్లెం వేయాలి? అనే ప్రశ్నలకు సమాధానం వెతికే ప్రయత్నంలో ప్రపంచ దేశాల ప్రతినిధులు తలమునకలై ఉన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు కీలక పాత్ర పోషించాలని భారత్ మరోసారి సూచించింది. ఇదే సమయంలో విడుదలైన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ)లో లాహోర్ (పాకిస్తాన్)అత్యధిక కాలుష్య నగరంగా మరోసారి అవతరించింది. భారత రాజధాని న్యూఢిల్లీది మూడో స్థానం. టాప్–20 కాలుష్య నగరాల్లో ఏకంగా 13 మన దేశంలోనే ఉన్నాయి. పంజాబ్, హర్యానా రైతులు వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం, తద్వారా వాతావరణానికి ముప్పు వాటిల్లడంపై సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఈనెల 23వ తేదీలోగా ఈ తతంగానికి తెరదించాలని, లేకపోతే కఠినంగా వ్యవహరించక తప్పదని సుప్రీం కోర్టు హెచ్చరించింది. అయితే, దేశంలో పర్యావరణాన్ని పరిరక్షించే చర్యలు చేపట్టకుండా, అంతర్జాతీయ వేదికలపై కట్టడి గురించి ప్రకటనలు చేయడంలో ఔచిత్యం ఏమిటో కేంద్ర ప్రభుత్వానికే తెలియాలి. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' తాజాగా విడుదల చేసిన ఉపగ్రహ చిత్రంలో గంగాసింధు మైదానంలో కాలుష్యం ప్రమాదకరంగా మారడాన్ని స్పష్టం చేస్తున్నది. తమ దేశ సరిహద్దుల్లోని భారత రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలను దగ్ధం చేయడం వల్లే లాహోర్ అత్యంత కాలుష్యనగరంగా మారిందని పాకిస్తాన్ చేస్తున్న ఆరోపణల్లో నిజం లేకపోలేదు. లాహోర్ నుంచి ఢిల్లీ వరకూ దుప్పటి మాదిరి పరచుకున్న పొగమంచు 'నాసా' ఉపగ్రహ చిత్రంలో స్పష్టంగా కనిపిస్తున్నది. కారణాలు ఏవైనా, పరిస్థితి ప్రమాదకరమే. గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి క్షీణిస్తూనే ఉన్నందున, మందపాటి విషపూరిత పొగమంచు పొర ఇప్పుడు భారత దేశం, పాకిస్తాన్‌లోని వివిధ ప్రాంతాలను కప్పేసింది. నాసా చిత్రంలో, రెండు దేశాలలో జనసాంద్రత గల గంగాసింధు మైదానంలో కాలుష్యానికి, తద్వారా వివిధ వ్యాధులు... మరణాలకు కారణమవుతున్నది. వ్యవసాయ మంటలు, వాహన ఉద్గారాలు, పారిశ్రామిక కాలుష్యం కలయికతో ఈ సంక్షోభం గతంలో ఎన్నడూలేనంత తీవ్ర స్థాయికి చేరింది. పంజాబ్‌లో వ్యవసాయ వ్యర్థాల దగ్ధం కేసులు 7000లకుపైగా నమోదయ్యాయి. ఈనెల 11వ తేదీ సోమవారం ఒక్క రోజే 418 కేసులు నమోదుకావడం గమనార్హం. కేసులతోపాటు వాయు కాలుష్యం కూడా పెరుగుతున్నది. గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతున్నది. పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో దట్టమైన పొగమంచు కారణంగా స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. బహిరంగ కార్యకలాపాలను అధికారులు నిషేధించారు. కాలుష్య సంబంధిత సమస్యలను అరికట్టడానికి దుకాణాలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్‌ను నిర్ణీత సమయానికంటే ముందుగానే మూసేస్తున్నారు. లాహోర్ కాలుష్య నగరాల్లో పాక్షిక లాక్డౌన్లు కొనసాగుతున్నాయి. కొంత అటూఇటుగా, అదే పరిస్థితి సరిహద్దుకు ఇటువైపు, మన దేశంలోనూ నెలకొంది. పంట వ్యర్థాలను తగలబెట్టడం అనేది గాలి నాణ్యత దారుణంగా పతనం కావడానికి ఒకానొక కారణం మాత్రమే. వాహనాలు వెదజల్లే పొగ, పారిశ్రామిక ఉద్గారాలు కూడా కారణాలే. తగ్గుతున్న వాయుకాలుష్యం గంగా సింధు మైదానంపై గణనీయమైన ప్రభావం చూపిస్తున్నది. ఇక్కడ శీతాకాలంలో సాధారణ ఉష్ణోగ్రత విలోమాలు భూమికి దగ్గరగా ఉన్న కాలుష్య కారకాలను బంధిస్తాయి. ఇవి ఉత్తరాన హిమాలయాలు, దక్షిణాన వింధ్య పర్వత శ్రేణులు చుట్టుముడుతున్నాయి. పొగ ముంచులో కాలుష్య కారకాలు చిక్కుకుని, ఈ ప్రాంతంపై విషపూరిత వాయు పొరలను కప్పుతున్నాయి. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ఈ కాలుష్య పొగమంచును తగ్గించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని యూనిసెఫ్ సూచించింది. కేవలం పంజాబ్ రాష్ట్రంలోనే కనీసం 11 మిలియన్ల మంది పిల్లలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్న వైనాన్ని వివరించింది. వెంటనే స్పందించకపోతే, దీర్ఘకాలిక రోగాలు తప్పకపోవచ్చని హెచ్చరించింది. యూనిసెఫ్ నివేదిక ప్రమాద ఘంటికలు మోగిస్తున్నప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. 'వేస్ట్ టు ఎనర్జీ' పేరుతో నెలకొల్పిన ప్లాంట్ వల్ల కాలుష్య సమస్య తీరకపోగా, మరింత పెరిగిందని నివేదికలు చెప్తున్నాయి. దీనివల్ల లక్షలాది మంది ప్రజలు అత్యంత విషపూరిత ఉద్గారాలకు గురవుతున్నారని, ఫలితంగా తరుణ, దీర్ఘకాలిక వ్యాధులకు గురికాక తప్పదని అంటున్నాయి. ఈ ప్లాంటు ఖర్చులు తగ్గించుకోవడం కోసం భద్రతను పణంగా పెడుతున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్లాంట్ నుంచి ప్రమాదకరమైన బూడిద గాల్లోకి చేరడం పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యాన్ని రకరకాల కంపెనీలు ఏ విధంగా వ్యాప్తి చేస్తున్నాయో చెప్పడానికి ఇదో ఉదాహరణ. వ్యర్థాలను పునర్వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన ప్లాంట్‌లోనే ఈ పరిస్థితి ఉంటే, మిగతా కంపెనీల నుంచి ఎదురయ్యే ప్రమాదాలు ఏ స్థాయిలో ఉంటాయో ఊహించడం కష్టం కాదు. వాయు, జల కాలుష్యం ఎన్నో అనర్థాలను కొనితెస్తున్నది. ఉష్ణోగ్రత లు పెరిగి, భూమిని అగ్నిగోళంగా మారుస్తున్నాయి. ధ్రువప్రాంతాల్లో మంచు పలకలు కరుగుతున్నాయి. మహాసముద్రాల్లో నీరు వెడెక్కుతున్నది. వాయు కాలుష్యానికి అంతేలేకుండా పోతున్నది. అనుమతించదగిన స్థాయిల కంటే కాడ్మియం 19 రెట్లు, మాంగనీస్ 11 రెట్లు, ఆర్సెనిక్ 10 రెట్లు, సీసం నాలుగు రెట్లు, కోబాల్ట్ మూడు రెట్లు అధికంగా ఉన్నట్టు పరీక్షల్లో వెల్లడైంది. ఇవన్నీ కొత్తగా కనుగొన్న విషయాలేమీ కాదు. ఇది వరకు చర్చకు రాని అంశాలు కావు. గణకా లు... గణాంకాలను పక్కకుపెడితే, దాదాపుగా ప్రతిసారీ సమావేశా ల్లో ఇవే అంశాలు చర్చకు వస్తున్నాయి. సుదీర్ఘ చర్చలు జరుగుతున్నా యి. మానవాళి భవిష్యత్తుపై ఆందోళనలు వ్యక్తమవుతాయి. భూమండలాన్ని రక్షించుకొని తీరాల్సిందేనని హాజరైన ప్రతి దేశం ప్రతిజ్ఞ చేస్తుంది. పేద దేశాలన్నీ సాయంకోసం అభివృద్ధి చెందిన దేశాలవైపు ఆశగా చూస్తుంటాయి. పెద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికా గంభీరమైన వాగ్దానాలిచ్చి, భూగోళాన్ని పరిరక్షించే బాధ్యత తనదేనన్న రీతిలో వ్యవహరిస్తుంది. అనుచర ఐరోపా దేశాలు హర్షధ్వానాల మధ్య సదరు సభ లేదా సదస్సు ముగుస్తుంది. ఆచరణ దిశగా ఒక అడుగు కూడా ముందుకు పడదు. తర్వాతి సమావేశం నాటికి పరిస్థితి మరికొంత సమస్యాత్మకమవుతుంది. ఇది అంతంలేని ప్రహసనం. కాప్29 కూడా అదే దారిలో వెళుతున్నట్టు కనిపిస్తున్నది. అభివృద్ధి చెందిన దేశాలు అధిక మొత్తంలో పర్యావరణ పరిరక్షణ కోసం నిధులు విడుదల చేయాలని భారత్ మరోసారి ప్రతిపాదించింది. సమష్టిగా సాధించాల్సిన లక్ష్యాల పరిమాణాన్ని నిర్దేశించే కార్యక్రమా న్ని ముమ్మరం చేయాల్సిన అవసరాన్ని ఈ సదస్సు ప్రస్తావించిందది. గ్రీన్‌హౌస్ ఉద్గారాలను అదుపు చేయడానికి ఐక్యరాజ్య సమితి చేపట్టి న యుఎన్ఎఫ్‌సిసిసికి ప్రాధాన్యం ఇవ్వాలని దాదాపు అన్ని దేశాలూ కోరాయి. వచ్చే శుక్రవారం వరకూ జరిగే కాప్29లో, ఇంకా అనేకానేక ప్రతిపాదనలు, సూచనలు, తీర్మానా లు రావడం ఖాయం. దాదాపు అన్నింటినీ ఏకగ్రీవంగా ఆమోదించ డం కూడా ఖాయమే. అయితే, ఎప్పటి మాదిరిగానే ఎవరూ బాధ్యతలు తీసుకోరు. ఒకవేళ ఆచరణలో విఫలమైతే ఎవరు బాధ్యులో ఎవరికీ తెలియదు. ఆ ఊసే ఉండదు. గ్లోబల్ వార్మింగ్ కారణాలు అందరి కీ తెలుసు. వాస్తవ పరిస్థితులు కూడా విదితమే. పిల్లి మెడలో గంట ఎవరు కడతారన్నదే ప్రశ్న. మితిమీరిన పారిశ్రామికీకరణను అదుపుచేయాలని ఏ ఒక్క దేశమూ అనుకోవడం లేదు. ప్రైవేటు చేతుల్లోకి అత్యధిక దేశాలు ఏనాడో వెళ్లిపోయాయి. కాబట్టి, దేశ ప్రయోజనాలు అంటే కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలు. దేశ నిర్ణయాలంటే, బడా వ్యాపారులు లేదా వ్యాపార సంస్థల నిర్ణయాలు. దీనితో, పారిశ్రామికీకరణ ఆగదు. కాలుష్యానికి తెరపడదు. సదస్సులు మాత్రం మళ్లీమళ్లీ జరుగుతునే ఉంటాయి. మళ్లీమళ్లీ సరికొత్తగా పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్న అంశాలు ప్రస్తావనకు వస్తాయి. చర్చలు.. తీర్మానాలు.. షరా మామూలు. కాప్29 సదస్సు నిజంగానే లక్ష్యాలను చేరాలంటే, భూగోళాన్ని రక్షించేందుకు ప్రయత్నించాలంటే, గట్టి నిర్ణయాలు తీసుకోవాలి. వాటిని ఎలాంటి పక్షపాతం లేకుండా అమలు చేయాలి. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ప్రపంచ దేశాలన్నింటినీ భాగస్వాములను చేయాలి. ఎన్ని దేశాలు హాజరయ్యాయి... ఎన్ని నిర్ణయాలు తీసుకున్నామన్నది ప్రధానం కాదు. ఎన్ని తీర్మానాలను ఆచరణలో పెట్టామన్నదే ముఖ్యం. ఈ విషయాన్ని గుర్తెరిగి, కాప్29 సదస్సు కీలక నిర్ణయాలు తీసుకుంటుందని, వాటినిఅమలు పరుస్తుందని ఆశిద్దాం.

బిఎల్

పర్యావరణ సదస్సులు సాధిస్తున్నది ఏమిటి?



ఎస్‌కె. జకీర్
9052631212
సీనియర్ జర్నలిస్ట్

ప్రజలకు మళ్ళీ 'గడీ'ల పాలనా?

''కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేశారు. తాము ఏమి కోల్పోయారో ప్రజలకు ఇప్పుడు తెలిసి వస్తోంది. అధికారం శాశ్వతం కాదు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం బిఆర్ఎస్ పార్టీదే. జిల్లాల నుంచి రిపోర్టులు వస్తున్నాయి. మేము అధికారంలోకి రాగానే వాడిని లోపలేయాలి. వీడిని లోపలేయాలని చూడబోము. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే. కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు'' అని బిఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు.

కెసిఆర్ వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీటుగా కౌంటర్ ఇచ్చారు.11నెలల్లో తెలంగాణ ప్రజలు ఏమీ కోల్పోలేదని, కెసిఆర్ కుటుంబంలోని నలుగురికి ఉద్యోగాలు ఊడిపోయాయని ఆయన అన్నారు. బిసి నాయకుడు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అయ్యారని చెప్పారు. సామాజిక, ఆర్థిక రంగాల్లో తెలంగాణ బలపడుతున్నదని సిఎం అన్నారు. నిజానికి తెలంగాణ ప్రజలు గడీల పాలనను కోల్పోయారు. అణచివేతను కోల్పోయారు. వాటిపై తిరుబాటుగానే కాంగ్రెస్ పార్టీ గెలుపుగా నిర్ధారించుకోవచ్చు.

తాము కోల్పోయిందేమిటో ఈ 11నెలల్లో ప్రజలకు అర్థమైంది అనే వ్యాఖ్య వెనుక 'ప్రజలదే తప్పు' అనే భావన ఉన్నది. బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకువస్తే వారు తప్పు చేసినట్టు కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కెసిఆర్, కెటిఆర్, హరీశ్ రావు తదితరులందరిదీ అదే మాట. 'ప్రజలు మోసపోయారు' అనేది నిరంతర ప్రచారంలో ఒక భాగం. మరో నాలుగేండ్ల తర్వాత ప్రజలు ఎవరికీ అధికారం కట్టబెడుతారో ఇంతముందుగా ఎవరు జోస్యం చెప్పలేరు. అది ఊహాజనిత వ్యవహారం. అయితే పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లేదా బిజెపి వైపుకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో కెసిఆర్ సక్సెస్ అయ్యారు.

ఎర్రవల్లి ఫార్మ్ హౌజ్‌లో 'కెసిఆర్ భరోసా' పథకం అమలు చేస్తున్నారు. 10మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇదివరకే కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ప్రస్తుతానికది సౌకర్యమైన 'గమ్యం'గా బిఆర్ఎస్ నాయకులకు కనిపించడంలో ఆశ్చర్యం ఏముంది! మరో పది, పదిహేనుమంది కూడా చేరడానికి సిద్ధపడి తమ నిర్ణయాన్ని తాత్కాలికంగా ఉపసంహరించుకున్నారంటే 'కెసిఆర్ భరోసా పథకం'లోని ఆకర్షణే కారణం కావచ్చు. ఈ పథకం గురించి అన్ని సంగతులు బహిర్గతం చేయలేము. తమ పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడమూ ఒక సమస్యగా మారడం కెసిఆర్ నాయకత్వానికి పరీక్ష. మళ్ళీ తమదే అధికారం అనే భావనలో, 'వెలమ' సామాజికవర్గానికే అధికారం అనే ధీమా కనబడుతుండవచ్చు. కెసిఆర్ లేదా కెటిఆర్ లేదా కవిత లేదా సంతోష్ కుమార్ నుంచి కెటిఆర్ కుమారుడు హిమాంశు వరకు వారసత్వ పరంపర కొనసాగాలన్న కాంక్ష బలంగావ్యక్తమవుతున్నది. వాళ్ళు కాంక్షిస్తున్నట్టు జరుగుతుందా? లేక ప్రజలు కోరుకున్నట్టు జరుగుతుందా? అన్నది భవిష్యత్తులో తేలే అంశం.

''తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో దున్నేవారికి భూమి దక్కింది. బంజరు, పోరంబోకు, ప్రభుత్వ భూములు పేద ప్రజల పరమయ్యాయి. భూస్వాములు పట్టణాలకు వలసలు వెళ్లారు. జాగీర్దారీ విధానం రద్దయ్యింది. వెట్టి చాకిరీ రద్దయ్యింది. అయితే భూములు, ఇతర వనరులు సమానంగా పంపిణీ చేయకపోతే తెలంగాణలో ఉద్యమాలు మళ్ళీ, మళ్ళీ పుడుతూనే ఉంటాయి. ఈ ప్రాంతమెప్పుడూ రణభూమిగా మిగులుతుంది'' అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి చెప్పారు.

రావి నారాయణరెడ్డి అన్నట్టుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 'వనరుల సమాన పంపిణీ' ఎలాగూ జరగలేదు. పోనీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతయినా ఆ ప్రక్రియ జరిగిందో, లేదో మనం తనిఖీ చేస్తే తెలిసిపోతుంది. భూమికోసం 1946 నుంచి 1951 వరకు జరిగిన పోరాటంలో దాదాపు నాలుగువేల మందికి పైగా సాయుధ పోరాట యోధులు ఆత్మ త్యాగం చేశారు. ప్రాంతీయ అసమానతల నిర్మూలనకుగాను 1969లో, తర్వాత 2001 నుంచి జరిగిన ఉద్యమంలో వందలాది మంది యువకుల ఆత్మబలిదానాలు జరిగాయి. 'పర'పీడనకు వ్యతిరేకంగా 1996–97లో మావోయిస్టుపార్టీ (నాటి పీపుల్స్ వార్) ఆధ్వర్యంలో 'వరంగల్ డిక్లరేషన్' కావచ్చు, భువనగిరి, సూర్యాపేట కేంద్రాలుగా ప్రారంభమైన పోరాటాలు 2001లో టిఆర్ఎస్ ఆవిర్భావానికి 'బీజ రూపం'గా ప్రజాస్వామికవాదులందరికీ అవగాహన ఉన్నది.

2014 ప్రత్యేక తెలంగాణలోనూ పదేండ్లలో 'ధనిక పేదల' మధ్య తారతమ్యం తగ్గిన దాఖలాలు లేవు. పైగా ఉమ్మడి ఎపిలో జరిగిన సహజ సంపద దోపిడీ కెసిఆర్ హయాంలో యథేచ్ఛగా సాగిందన్న విమర్శలను బిఆర్ఎస్ ఎదుర్కొంటున్నది. మూడున్నర దశాబ్దాలుగా 'వలసీకరణ' ఉధృతంగా సాగింది.'స్థానిక వనరులు, స్థానికులకే చెందాల'న్నది ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరులూదింది. మనం పదేండ్ల తర్వాత కూడా ఇదే సంగతి మాట్లాడుకోవలసి రావడం ఒక విషాదం. భూస్వామ్యమూ, భూస్వామ్య వ్యతిరేకపోరాటమూ... రెండూ తెలంగాణలో అంతర్భాగమే! భూస్వాములకు, నేటి భూస్వామ్యాని కి వ్యతిరేకంగా నేటి మావోయిస్టులు, నాటి నక్సలైట్లు పెద్దఎత్తున పోరాడుతూ వచ్చారు. ఆ పోరాటాల్లో ఎందరో యువకుల వెచ్చని నెత్తురు తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రవహించింది. భూస్వామ్య వ్యతిరేక శక్తులు, వ్యక్తులు, సంస్థలు తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్ను ఇవ్వకపోతే రాష్ట్ర సాకారం జరిగేది కాదు. ఈ వాదనతో కెసిఆర్,ఆయన పార్టీ అంగీకరించకపోయినా నిజం దాగదు.

కాగా ''తెలంగాణ ప్రజలు ఆకలినైనా భరిస్తారు కానీ స్వేచ్ఛ మీద, ఆత్మగౌరవం మీద దాడి జరిగితే సహించరు'' అని ఒక సందర్భంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అది అక్షర సత్యం. ఆయన సిఎం కాగానే 2024 ఫిబ్రవరిలో తెలంగాణ సమస్యలు, సవాళ్లపై పౌర సమాజ ప్రతినిధులతో దాదాపు రెండు గంటలు చర్చించారు. ఈ పని కెసిఆర్ సిఎం అయ్యాక ఎన్నడూ చేయలేదు. తానే గొప్ప మేధావి, జ్ఞాని అనే నమ్మకం వల్ల ఎవరి హితవులూ ఆయన చెవికెక్కలేదు. తన రాక కోసం దేశప్రజలంతా నిరీక్షిస్తున్నారనే భ్రమలో కొట్టుకుపోతూ, తెలంగాణలో ఓడిపోయి స్వయంగా చేతులు కాల్చుకున్నారు. కెసిఆర్ హయాంలో అంతరించిపోయిన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి రేవంత్ శత విధాలుగా ప్రయత్నిస్తున్నారు. కెసిఆర్ హయాంలో స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోల్పోయినందుకే ప్రజలు ఆయనను దింపివేశారు. ఈ వాస్తవాన్ని గ్రహించని కెసిఆర్,ఆయన కొడుకూ రాజ్యాధికారం' తమకే చెందాలని కోరుకుంటున్నారు. రాష్ట్రం ఏర్పాటు కాగానే 'టి.ఎస్.' అనే సంక్షిప్త నామం ప్రకటించడం వెనుక 'ఫ్యూడల్‌లక్షణం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఏ రాష్ట్రం పేరుకు ముందో వెనుకో 'స్టేట్' అని ఉండదు. కానీ కెసిఆర్ 'సిలబస్'వేరు. స్టేట్ అంటే తెలుగులో మనం 'రాజ్యం' అని పిలుస్తాం. కనుక రాజ్యాధికారం తమ హక్కు అన్నట్టుగా డటి.ఎస్'.అని నామకరణం చేశారు. దాని మర్మం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సిఎం.రేవంత్ రెడ్డి దాన్ని 'టి.జి.' గా మార్చేశారు.

''ప్రజలు మళ్ళీ గడీల పాలనను ఎందుకు ఆహ్వానిస్తారు. రేవంత్ రెడ్డి సిఎంగా ప్రమాణం చేస్తున్న వేళ ప్రగతిభవన్‌గా చెప్పుకున్న ఫ్యూడల్ భవన్ గడీల ఇనుప సంకెళ్లు తెగిన చప్పుడు లాల్ బహదూర్ స్టేడియం దాకా వినిపించింది. నైజామీ పరిమళం వద్దని,తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ పరిమళం కావాలనే కెసిఆర్ ను తిరస్కరించారు. మళ్ళీ మనదే అధికారం అంటూ అహంకారపు మాటలను బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలి'' అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం వ్యాఖ్యానించారు. తాము చేసిన తప్పిదాలను ప్రజల ముందు ఒప్పుకునే ధైర్యం కెసిఆర్‌కు ఉందా? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. తాము గడీల పాలనకు చరమగీతం పాడతామని, కోస్తాఆంధ్ర పెట్టుబడిదారులతో సహవాసాన్ని తెంచుకుంటామని, ప్రజలతో మమేకం అవుతామని, అణచివేత, నిర్బంధాలను మళ్ళీ అమలు చేయబోమని, స్థానిక వనరులను, స్థానికులకే అందేలా చర్యలు తీసుకుంటామని, రాజకీయ అధికారంలో దళితులు, బలహీనవర్గాలకు ప్రాధాన్యం ఇస్తామని, తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు,అవినీతి మరలా జరగనివ్వబోమని,తమ స

నరసింహ్మ మృతి సిపిఐకి తీరని లోటు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: గుండెపోటుతో కామ్రేడ్ చేరాల నరసింహ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. గురువారం ఆయన పోచంపల్లి పట్టణానికి చెందిన ఆ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు నరసింహ మృత దేహాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి పార్థివదేహానికి ఘనంగా జోహార్లు అర్పించారు. అంత్యక్రియల్లో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మండల ఇన్చార్జి బోడ సుదర్శన్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, జిల్లా కమిటీ సభ్యులు ఏశాల అశోక్, చెక్క వెంకటేష్‌లతో కలిసి మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఏఐటియుసి భవన కార్మిక సంఘం అధ్యక్షులుగా ప్రస్తుతం ఆయన ఉపాధ్యక్షులుగా పార్టీకి కార్మికులకు ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. ఆయన వెంట మండల పార్టీ మాజీ కార్యదర్శి పబ్బు యాదయ్య, భీమగాని నరసింహ, మండల కార్యదర్శి గోడళ్ళ భూషణ్, సహాయ కార్యదర్శి ముసునూరి రాములు, సుర్కంటి సాయిరెడ్డి, మండల కౌన్సిల్ సభ్యులు సంగెం గణేష్, వల్లందాసు సోమయ్య, గుర్రు బాలయ్య, కంటే శ్రీశైలం ఉన్నారు.

మద్దతు ధరకు మిల్లర్లు సహకరించాలి

ప్రజా పక్షం/ హాలియా: రైతులకు మద్దతు ధర అందించేలా మిల్లర్లు సహకరించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వజ్రతేజ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ మిల్లుకు కేటాయించిన క్వింటాలు ఎన్ని ప్రస్తుతం ఎన్ని కొనుగోలు చేశారు రైతులకు ఏమేర గిట్టుబాటు ధర కల్పించారు అంటూ మిల్లు యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. మిల్లులో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. కొన్ని మిల్లుల యాజమాన్యాలు రైతులను ఇబ్బందులు పెడుతున్న సంగతి నా దృష్టికి రావడంతో దానిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలుసుకోవాలని మిల్లులను తనిఖీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వెంట పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, ఎడవెల్లి నరేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, గౌని రాజా రమేష్ తదితరులు ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు రావొద్దు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ కళ్లాల వద్దనే ధాన్యంను శుభ్రం చేసి తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 48 గంటల్లో చెల్లింపులు జరగాని, వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి, రిజిస్ట్రర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎగుమతి చేసిన ధాన్యం త్వరగా దిగుమతి చేసేలా చూడాలన్నారు. మిల్లుల యాజమాన్యాలు హమాలీలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ కృష్ణయ్య, ఆర్ఐ శ్రీనివాస్, ఐకెపి సెంటర్ నిర్వహకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సదర్ సమ్మేళన్ ఉత్సవాలు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: జిల్లాలో సదర్ సమ్మేళన్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి రాంబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఐడిఓపి సమావేశ మందిరంలో జిల్లాలోని యాదవకుల పెద్దలతో సదరన్ సమ్మేళన్ ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సదర్ సమ్మేళన్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఉత్సవాల నిర్వహణ తీరు, స్థల సేకరణపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అందు కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాంమూర్తి యాదవ్, సిహెచ్ వెంకన్న, లింగమంతులస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కోడి సైదులు, పోలేబోయిన నర్సయ్య యాదవ్ పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు సహకరించండి

ప్రజాపక్షం/మానవపాడు : జోగులాంబ గద్వాల జిల్లా మానోపాడు మండలం బొరవెల్లి గ్రామంలో గురువారం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం చేస్తున్నదని దీని ద్వారా రాష్ట్ర అభివృద్ధి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తమ ఆట, పాట ద్వారా దప్పు కొడుతు ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం మానవపాడు మండలం బోరవెల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ సారథ్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సమగ్ర కుటుంబ సర్వే , డ్రగ్స్ పాన్ గుట్కా నిషేధం, అక్షరాస్యత బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. కళాకారులు మొహమ్మద్ రాహుల్, హజరత్, భూపతి, స్వామి, రమాదేవి, కేశవులు, కృష్ణ కవిత పాల్గొన్నారు.

పశుగణనకు వివరాలు తెలపాలి

ప్రజాపక్షం/వడ్డేపల్లి : వడ్డేపల్లి ,రాజోలి మండల ప్రజలు పశుగణనకు తమ వివరములు తెలిపి సహకరించగలరు. గురువారం మండల పశువైద్యాధికారి డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో శాంతినగర్ పశు వైద్య కేంద్రం నందు వడ్డేపల్లి రాజోలి మండల ఎన్యుమరేటర్స్‌తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పశుగణన ఏ విధంగా చేయాలో ఎన్యుమరేటర్స్‌కు శిక్షణ ఇవ్వడం జరిగింది. పశుగణన గోడపత్రికలను ఎన్యుమరేటర్స్‌కు ఐడి కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. పశుగణన రేపటి నుండి 28న గ్రామాలలో పశు వైద్య సిబ్బందిచే జరుగును. ప్రజలందరూ తమ వివరములను సిబ్బందికి తెలపవలసిందిగా కోరుతున్నాము.

రాష్ట్రాన్ని దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం

సిఎంను విమర్శించే అర్హత లేదు

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రజాపక్షం/సూర్యాపేట: తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం సిఎం రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామంలో అమాయక గిరిజనులను రెచ్చగొట్టి దాడులకు పురమాయిస్తున్నా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇప్పుడేమి తెలియనట్లుగా మాట్లాడుతున్నారన్నారు. తమ పదేళ్ళ పాలనలో ఆదివాసులు పోడు భూములకు పట్టాలు అడిగితే గిరిజన మహిళపై దాడులు చేసిన దుర్మాసనపర్వం ప్రజలు మరవలేదన్నారు. నాడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కెసిఆర్ ఆయన తనయుడు కెటిఆర్, అల్లుడు హరీష్, కూతురు కవితలు ఎన్ని వేల కోట్ల ఆస్తూలు కూడబెట్టారో ప్రజలకు తెలుసు అన్నారు. కెటిఆర్ తన కుమారుడు చిన్నవాడైన ఆయన పేరున 30 ఎకరాల భూమిని ఉందని అది ఏలా వచ్చిందని ప్రశ్నించారు. కొంత మంది ముసుగుదొంగలను తయారు చేసి వికారాబాద్ కలెక్టర్‌పై దాడికి పాల్పడడం దుర్మార్గమైన చర్య అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం ఆహోర్నిషలు కష్టపడి పని చేస్తుంటే ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. తన ట్విట్టర్ ద్వారా సిఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. తప్పుచేసిన వారు ఎవరైన తప్పించుకోలేరని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజత్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన సదుపాయ కల్పనకు కృషి

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

ప్రజాపక్షం/సూర్యాపేట: గ్రంథాలయంలో పాఠకులకు మధ్యాహ్న భోజన సదుపాయ కల్పనకు కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు వంగవీటి రామారావు అధ్యక్షతన నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి ప్రారంభించారు. గ్రంథాలయ పితామహులు వట్టికోట అళ్వార్ స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి సరస్వతి చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. నూతన భవన నిర్మాణ సమయంలో పాఠకులకు అనుకూలంగా ఉండేలా తాను అర్కిటెక్ అయినందున మంచి ప్లాన్ తయారు చేసి అందజేస్తానన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ గ్రంథాలయానికి రూ. 5లక్షల వ్యయంతో డిజిటలైజేషన్‌కు, మధ్యాహ్నో భోజన ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రంథాలయ పన్ను వసూళ్లకు డిఈఓకు మౌఖికంగా ఆదేశించారు. మున్సిపాలిటి నుండి కూడా గ్రంథాలయ పన్ను వసూల్లకు ఆదేశాలు ఇస్తామన్నారు. అనంతరం పాఠకులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రంథాలయ అభివృద్ధికి రూ. లక్ష అందజేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజత్ అలీ గ్రంథాల అభివృద్ధికి రూ. 10వేలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి కె నారాయణరెడ్డి, సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, బర్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, గ్రంథాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులు నింపడం సంతోషకరం

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మండలం దాతారుపల్లి గ్రామంలో గోదావరి నీళ్లతో అలుగు పోస్తున్న చెరువును సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి చెరువు వద్ద కొబ్బరికాయలు కొట్టి, పూలు, పాలు చల్లారు. ప్రభుత్వ సహకారంతో గోదావరి జలాలను తీసుకొచ్చి నియోజకవర్గ చెరువులను నింపడం చాల సంతోషమన్నారు. ఇట్టి నీళ్లతో రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరిగి పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం గొల్లగుడిసెల గ్రామం వద్ద గొలుసుకట్టు కాల్వల మరమ్మత్తుల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ కాల్నె భాస్కర్, బత్తిని ఆనంద్ గౌడ్, కర్రె సిద్దిరాజ, కర్రె వీరయ్య, బత్తిని రాజు, సత్తయ్య, రాజిరెడ్డి, పాషా బత్తిని వెంకటయ్య, బైరాగాని, రాజలింగం, మేడబోయిన స్వామి, జిన్న శ్రీకాంత్, సోకం మధు తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాపక్షం/నల్లగొండ : బాలల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని బాలసదనాన్ని సందర్శించి అక్కడున్న పిల్లలతో బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.ముందుగా బాల సదనం లోని శిశు గృహా ను సందర్శించి అక్కడ ఉన్న పిల్లలు, వారి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను బాలసదనం మేనేజర్ దుర్గా భవాని ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణిని అడిగి తెలుసుకున్నారు. నవజాత శిశువు మొదలుకొని చిన్నపిల్లలకు ఎలాంటి జబ్బులు సోకకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లి లేని పిల్లలకు పాలు పట్టించేందుకుగాను ప్రత్యేక చర్యలు చేపట్టాలని, డాక్టర్లు ఇచ్చిన సలహా ప్రకారం చిన్నపిల్లలకు పాలు పట్టాలని, నిర్దేశిత వేడిమిలో పాలను ఉంచాలని, ఇందుకు డీ ఫ్రీజర్ ను ఏర్పాటు చేస్తానని, దాని ద్వారా పిల్లలకు ఇచ్చే పాలు జాగ్రత్తగా ఉష్ణోగ్రతలు నిర్వహించి తాగించాలని, పిల్లలకు నిరంతరం డాక్టర్ పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించాలని, విటమిన్లు, అలాగే టీకాలను సకాలంలో ఇప్పించాలని ఆదేశించారు .ఈ సందర్భంగా శిశువిహార్ లో చేరిన పిల్లల పర్సనల్ రిజిస్టర్ లను ఆమె తనఖీ చేశారు. ఈ సందర్భంగా బాల సదనం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి అధ్యక్షులు చింతా కృష్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి కె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ప్రమాదవశాత్తు భవన నిర్మాణ కార్మిక యువకుడు మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జులూరు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన మృతుడు గుంజి క్రాంతి(29) తండ్రి శ్రీనివాస్ జీవనోపాధికై వలస వచ్చి బీబీనగర్ మండలంలో అద్దెకు నివాసం ఉంటూ తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వారు. మేస్త్రి శ్రీను వద్ద పని చేస్తూ గురువారం పోచంపల్లి మండల పరిధిలో జూలూరులోని కోతులారం శ్రీశైలం ఇంటి నిర్మాణం ప్లాస్టరింగ్ పనికి వచ్చి గోవాల తడకల మీద నిలబడి పనిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి తలకు తీవ్ర బలమైన గాయం కావటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి తండ్రి తల్లి సోదరుడు ఉన్నారు. కళ్ళ ముందే కొడుకు భవనం పైనుండి కిందపడి మృతి చెందడంతో తల్లి రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ధరణి మాడ్యూల్స్‌లో పెండింగ్ దరఖాస్తులపై దృష్టి

జిల్లా కలెక్టర్ హనుమంత రావు

ప్రజాపక్షం/యాదాద్రి : ధరణి మాడ్యూల్స్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి, భూ సంబంధిత, కోర్టు కేసులు, ఓటర్ సవరణ 6, 7, 8, ప్రజాపాలన పై దృష్టి పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హాల్ లో జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్ లకు మార్గ నిర్దేశం చేశారు.భూ సంబంధిత కేసులు, కోర్టు కేసులు, ధరణి, యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్, ఓటరు నమోదుసవరణ, వంటి అంశాల పై సమీక్షించారు.రెవిన్యూ యాంత్రాగం ప్రధాన భూమిక పోషించాలన్నారు.ధరణి మాడుల్స్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్‌లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని మండల తహసీల్దార్లను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు. ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఒక్కొక్క కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తూ పలు సూచనలు, సలహా లు ఇస్తూ త్వరిత గతిన పూర్తి పూర్తిచేయాలన్నారు కులధృవీకరణ, ఆదాయ ధ్రువీకరణ, మీ సేవలో ఉన్న దరఖాస్తు లను పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఫామ్ 6,7,8 లో ఉన్న దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు. చేరుప్పలు, మార్పులు, వంటి వాటి విషయంలో జాగర్తగా చూడాలన్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ)వీరారెడ్డి, భువనగిరి ఆర్డి ఓ కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, మండలం తహసీల్దార్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పదిలక్షల ఎకరాల భూపంపిణీ ఘనత సిపిఐదే

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: డిసెంబర్ 26నాటికి సీపీఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ పట్టణంలో నిర్వహించే పార్టీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ మండల సమితి సభ్యుల నియోజకవర్గస్తాయి సమావేశం కామ్రేడ్ బిల్లా కనకయ్య అధ్యక్షతన నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. సీసీఐ సామాన్య, పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పని చేస్తుందన్నారు. సీపీఐ దున్నేవారికి భూమి కావాలనే నినాదంతో తెలంగాణాలో 10 లక్షల ఎకరాలను పంచిన ఘనత సీపీఐకు దక్కుతుందన్నారు. దేశ వ్యాప్తంగా భూ ఉద్యమాలకు సీపీఐ పార్టీ నాయకత్వం వహించిందన్నారు. సీపీఐ వంద సంవత్సరాల చరిత్రలో అనేక ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేసి ప్రజల అవసరాల కోసం వారి వెంట ఉంటూ పరిష్కారమే ధ్యేయంగా నేటి వరకు కొనసాగుతుందన్నారు. సమావేశంలో మండల కార్యదర్శులు ఎండి.సయిద్, ధీరావత్ లింగానాయక్, జిల్లా యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, మహిళా సమాఖ్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ, ఎస్‌కె.షమీం, రైతు సంఘం నాయకురాలు ఎర్రబోతు పద్మ, ధీరావత్ శాంతమ్మ, శాఖ కార్యదర్శులు మామిడి మార్తమ్మ, లింగంపల్లి సైదమ్మ, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా కులగణన సర్వే

ప్రజాపక్షం/దేవరకొండ: దేవరకొండ మండల పరిధిలోని సూర్య తండాలో గురువారం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ పరిశీలించారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటూ వస్తుందని అందులో భాగంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన సర్వేను చేపట్టామని అన్నారు. అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన సర్వేను నిర్వహించింది అని అన్నారు. ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలు ఎన్యూమరేటర్లకు అందించి నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి ఇంటిని సందర్శించి సమగ్ర సమాచారం సేకరించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, గోపాల్, హన్మంత్, రెడ్య, లచ్చిరాం, రవి, దాంజిలాల్, దాస్య, కిషన్, గోపాల్, లాలు, రాజు, మణిపాల్, బాబురాం, సుభాష్, ఆర్డివో రమణారావు, ఎంపిడివో డానియల్, ఏఈ శంకర్, అధికారులు శ్రీరాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/నల్లగొండ : ఈనెల 17, 18 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గ్రూప్3 పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ ల పాత్ర కీలకమని ఆమె తెలిపారు. గ్రూప్ 3 పరీక్షల పై గురువారం ఉదయాదిత్య భవన్లో చీఫ్ సూపరింటెండెంట్ లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై సమీక్ష సందర్భంగా మాట్లాడారు జిల్లాలో 28353 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని అన్ని విషయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, పరీక్ష ముందు రోజు, పరీక్ష నిర్వహిస్తున్న రెండు రోజులు చేయాల్సిన పనులపై చెక్ లిస్టు రూపొందించుకొని, షెడ్యూల్ ప్రకారం ఎప్పుడు ఏం చేయాలో వాటిని తూ.చా తప్పకుండా, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు నిర్వహించాలని చీఫ్ సూపరింటిండెంట్‌లతో అన్నారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటిండెంట్లతో పాటు, అందరు కృషి చేయాల్సినదిగా ఆమె కోరారు. శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే, శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దశ్రు నాయక్ ,గ్రూప్ 3 పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఉపేంద్ర, నాగరాజు, సహాయ రీజనల్ కోఆర్డినేటర్లు వాసుదేవ్, ప్రసన్నకుమార్ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

గ్రంథాలయ అభివృద్ధికి సహకారం

గురువారం ఆమె జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు జరగనున్న జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు.అనంతరం పోటీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. నిర్దేశించిన సమయం కంటే ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, గ్రూప్3 పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థుల కోసం బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్,గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ జే .శ్రీనివాస్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ వినోద్ రెడ్డి,సెక్రటరీ బాలమ్మ,లైబ్రేరియన్ నాగయ్య ఉన్నారు.

నేడే ఛాయా సోమేశ్వర ఆలయంలో జ్వాలాతోరణం

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : కార్తీక మాసం పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలోని పానగల్ లో ఛాయా సోమేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజున రాత్రి 7 గంటలకు ఛాయా సోమేశ్వర ఆలయంలో జ్వాల తోరణాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. జ్వాలతోరణానికి ముఖ్

సన్మార్గంలో నడిస్తేనే ఉన్నతస్థితి

కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః పిల్లలు దైవానికి ప్రతిరూపమని, వారిని సన్మార్గంలో నడిపిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకుని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బాలల దినోత్సవం వేడుకలను గురువారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 80శాతం పిల్లల భవిత ఉపాధ్యాయుల చేతుల్లో ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని సన్మార్గంలో నడిపించాలని సూచించారు. విద్యతో పాటు నిర్దిష్ట లక్ష్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా చిన్నారుల కోసం రాసి, పాడిన పాటను ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆవిష్కరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన, చిన్నారుల వేషధారణ, మ్యూజిక్ షో ఆకట్టుకున్నాయి. దత్తత మాసం పోస్టర్‌ను అధికారులు ఆవిష్కరించారు. గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. అడిషినల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడబ్ల్యూసి చైర్మన్ ధనలక్ష్మి , ఎస్సీ వెల్ఫేర్ ఏడి నాగార్జున, నెహ్రూ యవకేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు, డిసిపిఓ పర్వీన్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ప్రజాపక్షం/గంభీరావుపేట ఃమండలం లోని సముద్రాలింగపూర్, గోరంటల గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రలను సందర్శించి విధుల్లో ఉన్న అధికరులను కొనుగోలు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రంల వద్ద ఉన్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులదృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.డిఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి,సిఐ శ్రీనివాస్, ఎస్సై శివకుమార్ ఉన్నారు.

జీనెక్స్ విత్తనాలతో అధిక దిగుబడి

ప్రజాపక్షం / ధర్మపురి ః జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నక్కలపేట గ్రామంలో గురువారం జీనెక్స్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో చిట్టిపొట్టి సన్న రకం విత్తనంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు. కంపేని ప్రతినిధులు మాట్లాడారు. చిట్టిపొట్టి సన్న రకం ఎత్తు తక్కువగా పెరగడం వల్ల రోగాలను తట్టుకుని గాలి, వానలకు పడిపోకుండా ఉండి అధిక దిగుబడిని ఇస్తుందని రైతులకు కంపేని ప్రతినిధులు టిఎస్ఎం రాజశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ స్టాఫ్ కరుణాకర్, శివకుమార్, శివ, డిస్ట్రిబ్యూటర్ శ్రీ సత్యనారాయణ ఫర్టిలైజర్స్ శ్రవణ్ కుమార్, సబ్ డీలర్లు సందీప్ సహనీత్ ఫర్టిలైజర్స్ నక్కలపేట, ఆడెపు శ్రీనివాస్ హనుమాన్ ఫర్టిలైజర్స్ జైన, రైతులు పాల్గొన్నారు.

సర్వే సిబ్బందికి సహకారం

ప్రజాపక్షం/ధర్మపురిః రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకారం అందించి సహకరించాలని జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్ కోరారు. పట్టణంలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వేలో భాగంగా గురువారం ఎన్యుమరేటర్ బ్లాక్ నెంబర్ 73లో కమిషనర్ సర్వేను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్, సిబ్బందికి గుర్తింపు కార్డులను అందిస్తున్నామని తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ గోవింద్ పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః మంథని మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడారు.విద్యారంగం గందరగోళంగా ఉందని, ఓ పక్క ఫీజు బకాయిల విడుదల కాలేదని, మరోపక్క గురుకుల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరుగుతున్నాయని, ఎన్నికల్లో విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు,ల్యాప్ టాప్ హామీల అమలు పదకొండు నెలలైనా అమలు కాలేదన్నారు. ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు ఎం చేసిందో చెప్పాలని, ఆర్థిక లోటు ఉందంటూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గురుకులాల పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అనంతరం మంథని మండల ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు రవితేజ, కాశిపేట గణేష్, ఉపాధ్యక్షులుగా సాహిత్, సహాయ కార్యదర్శులుగా అస్లాం, అఖిల్ , కోశాధికారిగా శ్రీశాంత్, కార్యవర్గ సభ్యులుగా అక్షయ , సాయి తేజ , సుప్రియ, శిరీష,విష్ణులను, ఎన్నుకోవడం జరిగింది.

'గీర్వాణి'లో బాలల దినోత్సవం

ప్రజాపక్షం/చొప్పదండిః జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. బాలల దినోత్సవ ప్రాముఖ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత విధ్యార్థులకు తెలియజేశారు. పాఠశాల కో ఆర్డినేటర్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరిచందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, అరుణ, సంజన, అనూష విద్యార్థులున్నారు.

కష్టపడి చదివితేనే విజయాలు

ఎస్‌పి అఖిల్ మహాజన్

ప్రజాపక్షం / కోనరావుపేట ః జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండాలంటే అది విద్యవల్లనే సాధ్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. దాని కోసం ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో ప్రణాళికతో కష్టపడి చదవాలని, యాంటీ డ్రగ్ క్లబ్స్‌లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి విద్యార్థిని విధ్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను చేరుకోవడానికి హర్డ్ వర్క్ యే ప్రధాన అస్త్రం అని, కష్టపడే తత్వమే విజయాల దరికి చేరుస్తుందన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తాము ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపి వేయకుండా ఆత్మవిశ్వాసంతో క్రమశిక్షణతో, ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. యాంటీ డ్రగ్స్ క్లబ్స్‌లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొనాలన్నారు. మహిళ విద్యార్థినిలు వేధింపుల నుండి బయటపడేందుకు ధైర్యంగా ముందుకు వెళ్లడమే మార్గమని, విద్యార్థినిలు పోకి రీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేధింపులకు సంబంధించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే జిల్లా షీటీంనెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేయాలన్నారు.సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ప్రశాంత్ రెడ్డి, మోడల్‌స్కూల్ అధ్యాపక బృందం ఉన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గించొద్దు : అభిషేక్‌మొహంతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః కరీంనగర్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం కరీంనగర్ టౌన్, డివిజన్, హుజురాబాద్ డివిజన్‌కు చెందిన పోలీసు అధికారులతో డివిజన్ స్థాయి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌ల యందు ఏర్పాటు చేయబడిన సిసి కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్‌ని విరివిగా ఉపయోగించాలన్నారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డ దొంగలను పట్టుకోవాలన్నారు. సమాజంలో పదే పదే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు ప్రజలను మోసం చేసే వారిపై కచ్చితంగా షీట్లను తెరవాలన్నారు. ఏసిపిలు శ్రీనివాస్, కాశయ్య, మాధవి, శ్రీనివాస్, గోపతి నరేందర్, కరీంనగర్, హుజురాబాద్ డివిజన్‌కు చెందిన ఎస్‌హెచ్‌వోలు ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

సమాజంలో సహకార సంస్థల పాత్ర కీలకం

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధిః జిల్లాలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సహకార వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సహకార ఉద్యమం ఒక శతాబ్దానికి పైగా విస్తరించి ప్రపంచంలోనే అతి పెద్ద, అత్యంత ప్రభావంతమైన సామాజిక ఆర్థిక ప్రయత్నాలలో ఒకటిగా ఉద్భవించిందని అన్నారు. వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని సహకారం చేయడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నవంబర్ 14 నుంచి నవంబర్ 20 వరకు ప్రతి సంవత్సరం సహకార వారోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు.ప్రస్తుత సంవత్సరంలో వికసిత్ భారత్ నిర్మించడంలో సహకార రంగం పాత్ర అంశంపైవారోత్సవాలు నిర్వహించాలన్నారు. నవంబర్ 14న సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో సహకార మంత్రిత్వ శాఖ చొరవ పాత్ర, నవంబర్ 15న సహకార సంస్థల్లో ఆవిష్కరణ సాంకేతికత సు పరిపాలన, నవంబర్ 16న వ్యవస్థాపకత ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి పోషించడంలో సహకార సంఘాల పాత్ర, నవంబర్ 17న సహకార సంస్థల రూపాంతం, నవంబర్ 18న సహకార సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం, నవంబర్ 19నమహిళలు యువతు బలహీన వర్గాలకు కొరకు సహకార సంఘాలు, నవంబర్ 20న స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు మెరుగైన ప్రపంచం కోసం ముందుకు సాగడంలో సహకార సంస్థల పాత్ర వంటి కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు,జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరం

ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట: డ్రగ్స్ దేశవ్యాప్త సమస్యగా మారింది. యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు. నేడు దేశం ఎదుర్కోంటున్న ప్రధాన సవాళ్ళలో ''మాదక ద్రవ్యాలు'' అత్యంత ప్రమాదకారి. మాదక ద్రవ్యాల బారినపడుతున్న వారిలో యువతే అధికం కావడం మరింత ఆందోళనకు గురిచేసే అంశం. ఈ అంశంను పురస్కరించుకుని గురువారం ధూల్మిట్ట మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విధ్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు చిలుక వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. చిలుక వెంకటయ్య, కొండూరి సతీష్‌కుమార్ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యతగా తీసుకోవాలన్నారు.నేడుచాలమంది యువత చిన్న వయస్సులో మద్యం, గంజాయికి అలవాటుపడి సమాజంలో కీడు చేస్తూ మందలిస్తున్న వ్యక్తులనే కాకుండా కన్నవారిపై దాడులకు పాల్పడుతున్న సంఘటనలుఎదురౌతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు స్మార్ట్ సెల్‌ఫోన్‌ల వల్ల సోషల్ మీడియాకు విద్యార్థులు, యువత బానిసలుగా మారుతున్నారని, మొబైల్ వ్యసనం చిన్నారుల నుండి యువత వరకు విచ్చలవిడిగా వాడడంతో తోటివారితో విలువలతో కూడిన విద్యకు, బందాలకు దూరంగా, ఒంటరితనానికి అలవాటు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండులతో పాటుగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గీత'లో ఘనంగాబాలల దినోత్సవం

ప్రజాపక్షం/చొప్పదండిః భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సంధర్భంగా మండల కేంద్రంలోని గీతా విద్యాలయం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. విధ్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలు బోధించారు. సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.లింగారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షయస్కూలులోఅలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాపక్షం/చొప్పదండిఃనేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ చేసిన వ్యాఖ్యలను అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు విధ్యార్థులకు సూచించారు. చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండలో అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుపై చేయి చేసుకున్న ఎక్సైజ్ సిఐ

వైన్‌షాప్ యజమానులకు వత్తాసు పలుకుతున్న వైనం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ః ప్రజలు కట్టే పన్నులచే జీతం తీసుకుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఒక ఉన్నత స్థాయి అధికారి తన విచక్షణను కోల్పోయారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖలో సిఐగా విధులు నిర్వహిస్తున్న ఉన్నత స్థాయి అధికారి తన పరిధిలో గల మద్య ం దుకాణాలను సందర్శిస్తూ ప్రజలకు వారు విక్రయిస్తున్న మద్యాన్ని పరిశీలిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. కానీ దీనికి భిన్నంగా సుల్తానాబాద్ ప్రొహిబిషన్,ఎక్సైజ్ సిఐ గురునాథ్ రాథోడ్ ప్రవర్తన ఉంది. నవంబర్ 6న సుల్తానాబాద్ మున్సిపల్ పట్ట ణంపరిధిలోనిపూసాలకు చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధాన కార్యదర్శి సతీష్ తన మిత్రులు కొంతమందితోకలిసి సుల్తానాబాద్‌లోని మద్య ం దుకాణాల్లో మూడు కాటాన్ల బీర్లు కొనుగోలు చేశాడు. ఆ మూడు కాటన్ల బీర్లలో ఒక బీరు సీసా లో చెత్తాచెదారం రావడంతో సతీష్ అనే వ్యక్తి సిఐ గురునాద్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. కార్యాలయానికి వచ్చి రాతపూర్వకంగా ఇవ్వాల్సిందిగా సూచించారు. దానితో సతీష్ అదేరోజు సాయంత్రం ఎక్సైజ్ కార్యాలయంలో రాతపూర్వకంగా ఫిర్యా దు చేశారు. పై విషయంపై సదర్ బీరు సీసాను ల్యాబ్ కు పంపించి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సతీష్ కు తెలిపారు. అనంతరం నవంబర్ 14 న సతీష్‌కు సిఐ గురునాథ్ రాథోడ్ స్వ యంగా ఫోన్ చేసి ఒక్కడివే ఎక్సైజ్ కార్యాలయానికి రావాల్సిందిగా సూచించారు.తాను అందుబాటులో లేనని రావ డం ఇప్పుడు కుదరదని సతీష్ చెప్పినాతప్పనిసరిగా రావాల్సిందని సిఐ సూచిం చారు. సతీష్ ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్లి సీఐ గురునాథ్ రాథోడ్‌ను బీర్ సీసా పై పరీక్షలు జరిపిన రిపోర్ట్ కాపీ ఇవ్వమని కోరారు. సదరు సిఐ మద్యం వ్యా పారస్తులకు వత్తాస్తు పలుకుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధాన కార్యదర్శి అయిన కంకణాల సతీష్‌పై దుర్భా షలాడుతూ చేయి చేసుకున్నాడు. అంతేకాకుండా సతీష్‌ను బయటికి నెట్టి వేశాడు. భారత రాజ్యాంగంలో ఎక్కడా కూడా ఫిర్యాదు చేసిన వ్యక్తులపై చేయి చేసుకోవాలని రాసి లేదని, అహంకారపు సీఐ మద్యం దుకాణాలకు వత్తాసు పలుకుతూ స్వయంగా కార్యాలయానికి పిలిచి తనని తిట్టి కొట్టిన సిఐపై చర్యలు తీసుకోవాలని సతీష్ కోరారు. దీనిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానని సతీష్ తెలిపారు.

కేంద్ర ప్రాయోజిత పథకాలతోనే ఆర్థికాభివృద్ధి

పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి ః జిల్లాలోని ప్రజలకు కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా అధికంగా లాభం కలిగే విధంగా అధికారులు పని చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమి టీ (దిశ) సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే 3 నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు తదితర అంశాల పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, విద్యుత్ శాఖ,జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లాసంక్షేమ అధికారి, జీఏం పరిశ్రమలు, జిల్లాపౌర సరఫరాలశాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, రోడ్లు భవనాల శాఖ, ఈఈ హౌసింగ్, మున్సిపల్ కమిషనర్, పిడి జాతీయ రహదారులు, వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు వివరించారు. పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ నేషనల్ హెల్త్ మిషన్ కింద వివిధ కార్యక్రమాలకు వచ్చిన నిధులు, వాటి వినియోగం వివరాలను తెలుసుకొని రోగులకు మరింత సమర్థవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 542 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం సమగ్ర శిక్ష అభియాన్‌లో అందుబాటులో ఉన్న నిధులు వినియోగం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చే యాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇండ్లు అందించాలని,పరిశ్రమల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాల పై గణాంకాలతో పక్కా నివేదిక తయారు చేయాలన్నారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా 16 సబ్ సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి టెండర్ల ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్.బి.ఎస్.కే క్రింద 10 బృందాలు ఉన్నాయని, వేరు ప్రతి రోజు పాఠశాలలను సందర్శించి పిల్లల వైద్య స్థితిగతులను పరీక్షిస్తారని , ప్రతి రోజు దాదాపు 120 విద్యార్థుల వైద్య పరీక్షలు జరుగుతాయని అన్నారు.టీబీ నియంత్రణ కోసం అధికంగా శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నామని, పాజిటివ్ వచ్చిన వారికి సకాలంలో చికిత్స అందిస్తున్నామన్నారు. విద్యాసంస్థలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అనంతరం దిశా కమిటీ సమావేశం వివరాలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాత్రికేయులకు తెలియజేశారు. గత 10 సంవత్సరాల కాలంలో ఓకే దిశ సమావేశం జరిగిందని, పెద్దపల్లి ప్రాంతం కొంత నిర్లక్ష్యానికి గురైందని, ఈ రోజు అధికారులతో రివ్యూ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించి, పెద్దపల్లి ప్రాంతానికి నిధులు తీసుకుని వచ్చే విధంగా ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, డిఆర్‌డిఓ ఆర్. రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి వైపే కాంగ్రెస్ మొగ్గు

పట్టభద్రుల ఎంఎల్‌సి సీటు ఖాయమేనంటున్న నేతలు

అతి త్వరలో ప్రకటించే అవకాశం

ప్రచారశైలిపై అధిష్టానం ఆరా



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీపై కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక దృష్టిసారించింది. ఇప్పటికే ఆశావహులు దూకుడుగానే ప్రచారం ప్రారంభించారు. ఈ క్రమంలో అధిష్టానం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డిపై ప్రత్యేక ఫోకస్ పెట్టి ఆయన ప్రచార శైలిని ఆరా తీసి కాంగ్రెస్ టికెట్ ఇచ్చేందుకు మొగ్గుచూపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే అధిష్టానం పిసిసికి నివేదిక సమర్పించగా ఆమోదించినట్లు తెలియడంతో టికెట్ రావడమే తరువాయి అని తెలుస్తోంది. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్‌లో ఊగిసలాట ఉన్నప్పటికీ పరిశీలనలో నరేందర్‌రెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. పలువురు కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించి పోటీలో దిగేందుకు ఆసక్తి చూపుతున్నప్పటికీ అధినాయకత్వంపై భారీ ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానం ఎమ్మెల్సీని ఆ పార్టీ కైవసం చేసుకోవాలని చూస్తున్న తరుణంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మరోమారు పోటీ చేయనని ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే కొందరు నేతలు తెరపైకి వచ్చి కాంగ్రెస్ ఎమ్మెల్సీ టికెట్ ఆశిస్తున్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి 3.58 లక్ష ల మంది గ్రాడ్యుయే ట్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. అత్యధికంగా కరీంనగర్ జిల్లా నుంచే ఉన్నా యి. అందులోనూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి ప్రత్యేకంగా గ్రాడ్యుయేట్ల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టిసారించి అత్యధిక ఓటర్లను నమోదు చేయించారు.

నిరుద్యోగ యువతకు ఫ్రీ యాప్

ఆయన ఎమ్మెల్సీగా గెలవక ముందే నిరుద్యోగ యువతకు ఏదో ఒకటి చేయాలని తలపించారు. పోటీ పరీక్షల కోసం నిరుద్యోగ యువతకు ఫ్రీయాప్ రూపొందించారు. తద్వారా యాప్‌లో సిలబస్ అందుబాటులో ఉంచి ఉచితంగా ప్రిపేర్ కావడానికి సహకరించారు. ఈ క్రమంలో దాదాపు 71 ఉద్యోగాలకు ప్రిపేర్ కావడానికి నాలుగు ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే 20 వేల పైచిలుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తద్వారా ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి నిరుద్యోగులకు మరింత చేరువయ్యారు. ఓటరు నమోదుకు కోసం మిస్డ్ కాల్ , ఆయా జిల్లా కేంద్రంలో 1.50 లక్షల ఓటర్ల పైచిలుకు నమోదుకు కృషి చేశారు. మొత్తం 14 జిల్లాల్లో 42 నియోజక వర్గాలను చుట్టివచ్చి ప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్లు, ఉద్యోగులను కలుసుకుని తాను సాధించాల్సిన లక్ష్యాలను వివరించి ఓటు వేయాలని అభ్యర్థించారు.

కాంగ్రెస్ సర్వేలోనూ ఓకే..

పిసిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బృందం చేసిన సర్వేలోనూ ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి పేరునే ఖరారు చేసినట్లు తెలిసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పలు పేర్లతో సర్వే చేసినప్పటికీ అన్ని చోట్ల నరేందర్‌రెడ్డి అభ్యర్థిత్వం పట్ల మాత్రమే స్పందన లభించిందని వినికిడి. నిరుద్యోగులు, పట్టభద్రులు, ఉద్యోగుల, ప్రైవేట్ టీచర్ల సమస్యలపై నరేందర్‌రెడ్డికి ఉన్నంత అవగాహన ఎవరికీ లేదని, అన్ని అంశాలపై పట్టున్న ఆయనకే మద్దతు ఉంటుందని సర్వేలో తే

పిల్లల్లో సృజనాత్మకత శక్తిని గుర్తించండి

భద్రాచలం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాపక్షం/భద్రాచలం : పిల్లలో సృజనాత్మక శక్తిని గుర్తించి వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం, బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన, జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను ఎంతగానో ప్రేమించే నెహ్రూ జ్ఞాపకార్థం బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. ప్రతీఒక్కరిలో ఏదో ఒక నైపుణ్యత ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. అనంతరం వరల్డ్ ఆఫ్ చిల్డ్రన్స్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కుసుమ అనే విద్యార్థిని చదువుల నిమిత్తం ఎన్ఆర్ఐ తోటకూర రమేష్ అందించిన రూ.1 లక్ష చెక్కును కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారిని లెనీన, భారతరాణి, సుమిత్ర దేవి, షాదిక్ పాషా, అంబేద్కర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్యాన్ని సంపూర్ణంగా ఆస్వాదించాలి

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం అర్బన్ : చిన్నారులు తమ బాల్యాన్ని సంపూర్ణంగా ఆస్వాదిస్తూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్ స్థానిక బాలల సదనంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ తొలిప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని తెలిపారు. మానవ జీవితంలో బాల్యం అపూర్వమన్నారు. ప్రస్తుత పిల్లల ఆలోచన తీరు చాలా ముందుగా ఉందన్నారు. కొత్త కొత్త ఆలోచనలు పిల్లల నుంచే వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. పిల్లలు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, పెద్దల మాట వినాలన్నారు. బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారి విష్ణువందన, బాలల సదనం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా గ్రూప్–3 పరీక్షలు

27,984 మంది అభ్యర్థులకు 87 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం జిల్లాలో గ్రూప్–3 పరీక్షలు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం ఎస్‌బిఐటి కళాశాలలో గ్రూప్– 3 పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్, శాఖాధికారులు, ఇన్విజిలేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 17 ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30వరకు, మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5.30వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 27,984 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎటువంటి అవకతవకలు లేకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగానే వెళ్లి చూసుకునేలా ప్రచారం చేయాలన్నారు. బయోమెట్రిక్ వెరిఫై చేయాలన్నారు. పోలీస్ బందోబస్తుతోనే ప్రశ్నాపత్రాల తరలింపు ఉండాలన్నా రు. చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్ప పరీక్షా కేంద్రాల్లో ఎవరికి సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఖమ్మం ఆర్‌డిఓ జి.నర్సింహారావు, ఎస్‌బిఐటి ప్రిన్సిపాల్ జి.రాజ్‌కుమార్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వి.చిన్నయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు

భద్రాచలం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

ప్రజాపక్షం/భద్రాచలం : గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలని, ఆ దేవాలయాలపై ఆధారపడి చదువులు సాగించిన వారి జీవితాలు సుంధరమయంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత, గ్రంథాలయాల పితామహుడు ఎస్ఆర్ రంగరాజన్, చాచా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారోత్సవాలు జరిపించుకోవడం అభినందనీయమన్నారు. చదువొక్కటే మనిషి మనుగడను మార్పు చేస్తుందని తెలిపారు. చిన్నారుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసి ప్రోత్సహించాలని తెలిపారు. పిల్లలు చదువుల్లో పోటీతత్వం, ఆలోచన శక్తి పెరిగే విధంగా మార్పు తెచ్చేందుకు ఈ వేదిక ప్రయత్నించాలని సూచించారు. అనతరం వివిధ పాఠశాలల చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనను కలెక్టర్ తిలకించి వారిని అభినందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ, మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం.నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జి.మణిమృదుల, జిల్లాలోని గ్రంథపాలకులు మధుబాబు, వంశీ, జాని, వాణి, రుక్మిణి, గీత తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల నిరసన

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : వికారాబాద్ కలెక్టర్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. టిజిఇజెఏసి పిలుపు మేరకు కలెక్టర్‌పై దాడిని నిరసిస్తూ గురువారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో కలెక్టరేట్‌లోని ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. దాడి చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఉద్యోగులపై ఎటువంటి దాడులు జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సకల ఉద్యోగులు, అన్ని సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వాడవాడలా సిపిఐ వందేళ్ల ఉత్సవాలు

పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా

ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి : సభ్యత్వ సేకరణనను వేగవంతంగా పూర్తిచేసి పార్టీ వంద వసంతాల ఉత్సవాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో జరిగిన పార్టీ కొత్తగూడెం పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా సభ్యత్వ సేకరణ, పునరుద్ధరణ వేగవంతంగాజరుగుతుందని, గ్రామ బస్తి, మండల శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసి మహాసభలకు సిద్ధం కావాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 26 నాటికి సిపిఐ వందేళ్ల వసంతరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని, పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించడంతో పాటు అమరులకు ఘన నివాళులు అర్పించాలని సూచించారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం శ్రమిస్తున్నారని, ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, షేక్ ఫహీమ్, నాయకులు సురేష్, యూసుఫ్, ధర్మరాజు, రమేష్, మాచర్ల శ్రీనివాస్, అనంతలక్ష్మి , బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణచారి, దుర్గ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని పంచాయతీరాజ్ కమిషనర్‌కు వినతి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, డైరెక్టర్ సృజనకు వినతిపత్రం అందజేశారు. గురువారం హైదరాబాద్‌లో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ కమిషనర్‌ను నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు రామచంద్రయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సుకు సహకార సంస్థలు

రాష్ట్ర మార్కఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

ప్రజాపక్షం/పాల్వంచ: రైతుల శ్రేయస్సు కోసమే సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నారని పాల్వంచ సొసైటీ చైర్మన్, డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 71వ సహకార వారోత్సవాల సందర్భంగా గురువారం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్వాల సహకార జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార వారోత్సవాలు నేటి నుండి ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించనున్నారన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్లు బుడగం రామ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన్‌రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూదన్‌రావు, భూక్యా కిషన్, సొసైటీ సిఇఒ లక్ష్మీ నారాయణ, సురేందర్‌రెడ్డి, లక్ష్మీ , శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

వివిసి ట్రస్టు సేవా కార్యక్రమాలు

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : వంకాయలపాటి వెంకటరమణ ప్రసాద్ 61వ జయంతి సందర్భంగా గురువారం వివిసి గ్రూప్, వివిసి ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. వివిసి గార్డెన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిసి ఉద్యోగులు, రాజేంద్రప్రసాద్ కుటుంబసభ్యులు రక్తదానం చేశారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వివిసి ట్రస్టు ద్వారా ఐదు లక్షల విలువైన మార్చురీ వాహనాన్ని ఫోరెన్సిక్ విభాగం హెచ్‌వోడి రాథోడ్‌కు అందజేశారు. నిరుపేద కుటుంబాలకు రూ.10వేల విలువ గల నూతన వస్త్రాలను వివిసి డైరెక్టర్స్ వీరేన్ చౌదరి, వికాస్ చౌదరి, విక్రమాదిత్య చేతుల మీదుగా అందజేశారు. ఖమ్మం శివారు చిన్నతండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రూ.15వేల విలువ గల స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు, పలకలు, పెన్నులు, బలపాలు అందజేశారు. కార్యక్రమాల్లో డైరెక్టర్లు వికాస్‌చౌదరి, వీరేన్ చౌదరి, విక్రమాదిత్య, ట్రస్టు చైర్మన్ ద్రౌపది, కుటుంబ సభ్యులు, పాఠశాల హెచ్ఎం రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ప్రత్యేక గుర్తింపు

జోనల్ మీట్ ముగింపు కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

ప్రజాపక్షం/వైరా : విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో నాలుగు రోజులుగా నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాయి. ఈనెల11న ప్రారంభమైన ఈ క్రీడలు 14 ముగిశాయి. చివరి రోజు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత అధ్యక్షతన ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని ఇస్తాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు కూడా అత్యంత అవసరమైనవిగా భావించాలన్నారు. కార్యక్రమంలో ముందుగా మహానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాలుగు రోజులుగా నిర్వహించిన పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్, మున్సిపాల్ కమీషనర్ సిహెచ్.వేణు, వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, డిసిఒ రాజ్యలక్ష్మి , ప్రిన్సిపాల్ సమత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివకుమారి, సీనియర్ ప్రిన్సిపాల్ చావా జ్యోతి, లిల్లీ, ఎం.పద్మావతి, గంటెల పివి పద్మావతి, టి.విజయదుర్గ, గురుకుల సూపరింటెండెంట్ టి.సాయికిరణ్, ఎండి సాకీరబేగం, పి.భాస్కర్, డి.రామకృష్ణ, పి.వాసవి, బి.వస్తం, పి.సరిత, షేక్ సాహిని, సుల్తానా, కుసుమ, నాగేశ్వరి, విజయనిర్మల, ఈవ్వరి, శ్వేత, రోహిణి, స్వప్న, దేవకి, రత్నకుమారి, రాణి, దుర్గ, విజయలక్ష్మి , స్రవంతి, మీనాకుమారి, సరళాదేవి, నీలిమ, కె.ప్రమీల, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

సత్తుపల్లి ఎమ్మెల్యే డా.రాగమయి

ప్రజాపక్షం/సత్తుపల్లి : చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పనలో నిర్వహిస్తున్న దర్శన్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని పెనుబల్లి మండలం అడవిమల్లెల గురుకుల పాఠశాల చిన్నారులను సత్తుపల్లి పట్టణంలోని జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్, వేంసూరు రోడ్డులో గల అర్బన్ పార్క్‌లకు తీసుకువచ్చారు. ఈ సందర్భం గా అర్బన్ పార్క్‌లో చిన్నారులతో కలిసి ఎమ్మెల్యే రాగమయి అర్బన్ పార్క్‌లో కలియతిరిగి పలు వృక్షాలు, వన్య ప్రాణుల గురించి వివరించారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ చదువు ఒక్కటే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు. చదువు గౌరవాన్ని పెంచుతుందన్నారు. చదువు సమాజంపై అవగాహనను పెంచటంతో పాటు మంచిచెడులను చూపుతుందన్నారు. కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల కలలను నిజం చేసే అవకాశాన్ని ఒక్క చదువు మాత్రమే కల్పిస్తుందన్నారు. ఉపాధ్యాయులను గౌరవిస్తూ సమాజంలో మంచిని స్వీకరిస్తూ చదువులో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలని చిన్నారులకు సూచించారు. కార్యక్రమంలో అడవిమల్లెల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, వైస్ ప్రిన్స్‌పాల్ జ్యోతి, విజయ, శ్యామలత, పర్విన్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నేడు సిసిఐ కేంద్రాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే కూనంనేని

ప్రజాపక్షం/పాల్వంచ : మండలపరిధిలోని సోములగూడెం గ్రామ పంచాయితీలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించనున్నారని సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, హాజరుకావాలన్నారు. పత్తి రైతులు సిసిఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అభివృద్ధికి శాశ్వత పరిష్కారం

సిపిఐ నాయకులు డిమాండ్

ప్రజాపక్షం/మణుగూరు : మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీ నారాయణ, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం సుందరనగర్ గ్రామంలో సిపిఐ శాఖ సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ మణుగూరు మున్సిపాలిటీ సమస్యలపై కమిషనర్ దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు. పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా గ్రామాల్లో సిపిఐ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా ఆధర్ల రాములు, సహాయ కార్యదర్శిగా ఎస్‌డి ఉమర్, కోశాధికారిగా గుండె యాకయ్య, గౌరవ అధ్యక్షులుగా వంగా రాములుతో పాటె 11 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

విస్తృతంగా సభ్యత్వ పునరుద్ధరణ

ప్రజాపక్షం/ఆళ్లపల్లి: కమ్యూనిజం అజేయం అజరామరమని, 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య అన్నారు. పండుగ వాతావరణంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ సభ్యత్వ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు పంచాభూతాలు ఎంత ముఖ్యమో కమ్యూనిజం అంతే ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కొమరం హన్మంతరావు, మండల నాయకులు దీకొండ మల్లేష్, రేసు సురేందర్, తాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్

ప్రజాపక్షం/ములకలపల్లి: వైఎస్ఆర్ నగర్‌లో నిర్మించిన నూతన ఆరోగ్య ఉప కేంద్రాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్, సిపిఐ శాఖ కార్యదర్శి గంటా వీర రాఘవులు ఆధ్వర్యంలో గ్రామస్తులు, మహిళలు, గ్రామపెద్దలు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించాలని స్థానిక అధికారులకు ఆదేశాలించారు. కార్యక్రమంలో నాయకులు కంట పెంటమ్మ, కందిమల్ల నాగరాజు, దొండేటి దుర్గమ్మ, గుండాల వెంకటలక్ష్మి , భక్తుల మారతమ్మ, సాదు, అలివేలు, గంటా గోపకర్ణ, గంటా నాగయ్య పాల్గొన్నారు.

పేదలకు అండ ఎర్రజెండా

సిపిఐ మండల కార్యదర్శి ఆనందరావు

ప్రజాపక్షం/బోనకల్ : పేదలకు, కష్టజీవులకు అండగా ఎర్రజెండా పోరాడుతుందని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని బోనకల్, చిరునోముల గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లస్థలాలు, సాగునీరు, తాగునీరు, పంటలకు గిట్టుబాటు ధరల కోసం పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులది తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, సిపిఐ సహాయ కార్యదర్శి ఆకెన పవన్, చిరునోములు శాఖ కన్వీనర్ గుంపుల జయరాజు, పెద్ద గౌడ్ల వెంకటేశ్వర్లు, మోర్ల వీరబాబు, తమ్మారపు దుర్గ, టి.వెంకటేశ్వర్లు, మేరమ్మ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకుమార్ సేవలు మరువలేనివి



ప్రజాపక్షం/మణుగూరు : సిపిఐ సీనియర్ నాయకులు తూముల రాజకుమార్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మి కుమారి అన్నారు. మండలంలోని విజయనగరం గ్రామంలో గురువారం సిపిఐ సీనియర్ నాయకులు తూముల రాజకుమార్ దశదినకర్మలో పాల్గొని రాజకుమార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, కామరాజు, పాయం లక్ష్మ య్య, నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్,తూముల సదానందం, శాంత కుమార్, వేముల వెంకటేశ్వర్లు, చిత్తలూరు వెంకటేశ్వర్లు, చిత్తలూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బిసి సమాజం పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఏది?

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

ప్రజాపక్షం/కాజీపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన కులగణనకు వ్యతిరేకంగా బిజెపి పార్టీ కుట్రలు చేస్తుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మండి పడ్డారు. తాను చేపట్టిన కులగణన చైతన్య యాత్రలో భాగంగా గురువారం కాజీపేట ఫాతిమా జంక్షన్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కులగణన వ్యతిరేకిస్తున్న పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు. బిజెపి పార్టీకి బిసి సమాజం పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సంక్షేమ పథకాలకు, సమగ్ర కులగనకు ఎలాంటి సంబంధం లేదని ప్రజలు భయం దోళనలు వీడాలని అన్నారు. బిసి రిజర్వేషన్ల పెంపుకే రాష్ట్రంలో సమగ్ర కులగణన జరుగుతుందని దీనివల్ల ఎవరికి నష్టం వాటిల్లబోదని తెలిపారు.కులగనన సేకరణకు వచ్చే ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కులగణనపై అగ్రకులనేతలు కుట్రలు చేస్తున్నారని బిసి సమాజం కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపించారు. బిసి కులాల లెక్కలు తేలే సమయం ఆసన్నమైందని, బిసి కులాలు తప్పనిసరిగా కులగణనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి నేతలకు చిత్తశుద్ధి ఉంటే కులగణపై కేంద్రాన్ని ఒప్పించాలన్నారు. కులగణపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మీడియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విసృత ప్రచారం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలను చైతన్యం చేసి కులగణనపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. జాతీయ అధికార ప్రతినిధి తీగల ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ...కుల గణనపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అన్ని కుల సంఘాలపైన ఉందన్నారు. కులగణనను బిసి ప్రజలు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలను మోసం చేసినట్టే అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ... స్థానిక ఎన్నికల లోపు కులగణన పూర్తి చేయాలన్నారు. కులగణనను అడ్డుకోవాలని చూస్తే దేనికైనా తెగిస్తామని హెచ్చరించారు. 30ఏళ్లుగా బిసిల కోసం పాటు పడుతున్నామని లెక్కలుతేలే కదా అడ్డు పడితే ఊరుకోబమన్నారు.ప్రొఫెసర్ కూరపాటి మాట్లాడుతూ..ప్రభుత్వం కులగణనపైన ఇంకా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. రాజ్యాధికారం సాధించేవరకు ఉద్యమాలు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదురాజ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, గౌడ రాష్ట్ర సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, బిసి సంఘం నాయకులు ఏదునూరి రాజమౌళి, అసిస్టెంట్ ప్రొఫెసర్ చిర రాజు, బిసి విద్యార్థి నాయకులు అరేగంటి నాగరాజు, డాక్టర్ కూరపాటి రమేష్, అడ్వకేట్ సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతి కుమార్, చిప్ప వెంకటేశ్వర్లు, జనగాం శ్రీనివాస్, కాసగాని అశోక్, మడిశెట్టి నాగరాజు పటేల్, తుపాకుల రవి, బిసి సంఘం మహిళ నాయకులు మాధం పద్మజ దేవి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

గురుకుల హాస్టల్‌లో పురుగుల మందు తాగిన విద్యార్థి

ప్రిన్సిపాల్ వేధింపులే కారణమా..?

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:ములుగు జిల్లా బండారుపల్లి గ్రామ సమీపంలో ఉన్న గురుకులం హాస్టల్‌లో చదువుతున్న సెకండ్ ఇయర్ విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించడం ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పటల్‌లో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బుద్దారం గ్రామానికి చెందిన తుమ్మ రాజేష్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి బండారుపల్లిలో ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేకనే పురుగుల మందు తాగారని, ప్రతి రోజు సెకండ్ ఇయర్ చదువుతుండగా ప్రిన్సిపాల్ ఒర్వలేని పరిస్థితిలో తనను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అందువల్లనే గత రెండు రోజుల క్రితం ఇంటికి వెళ్ళి మరల హాస్టల్‌కు రాగానే మనోవేదన భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు విద్యార్థి తెలిపింది. ఇప్పటికైనా బండారుపల్లి గురుకుల హాస్టల్‌లో చాలా మందికి ఇలా జరిగినప్పటికి పై అధికారులు పట్టించుకోవడం లేదని, విద్యార్థి కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఝాన్సీరాణి వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవీ బాధ్యత స్వీకరణ

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితురాలైన తౌటం ఝాన్సీ రాణి, పాలకవర్గం గురువారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి రాజు చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ తౌటం ఝాన్సీ రాణితో పాటు వైస్ చైర్మన్‌గా దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్లుగా గట్టు శ్రీధర్ గౌడ్, సముద్రాల కృష్ణ, కృష్ణమూర్తి, మిల్కూరి శ్రీనివాస్, ఎండి. యాకుబ్, అలీ, కెత్తే విజయేందర్, నిగ్గల లింగయ్య తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లడుతూ... రైతులకు సేవ చేసే ఈ అవకాశాన్ని కల్పించిన నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబుకి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. కమలాపూర్ మండలంలోని రైతులు పండించిన పంటలను విక్రయించడానికి దూరప్రాంతలైనా వరంగల్, జమ్మికుంట మార్కెట్ లోకి వెళ్ళకుండా ఇక్కడే అన్ని సౌకర్యాలు కల్పించుటకు కృషి చేస్తామని తెలిపారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, తౌటం రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆన్‌కార్ అశోక్, డాక్టర్ మౌటం కుమారస్వామి, కంభంపాటి ప్రసాద్, వైనాల సాంబయ్య, మానస, చంద్రశేఖర్, గంధసిరి బిక్షపతి, పుల్ల మహేందర్ పాల్గొన్నారు.

ఐకెపి సెంటర్‌ను పరిశీలించిన డిసిపి

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: డిసిపి రాజమహేంద్రనాయక్ గురువారం జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు చేస్తున్న ఐకెపి సెంటర్‌ను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌ను రైతుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను అడిగారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం తీసుకొచ్చి విక్రహంచాలన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా అధికారుల దృష్టికి తేవాలన్నారు. గురువారం నాలుగు వేల బస్తాలకు పైగా ధాన్యం కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ దామోదర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, సూపర్ వైజర్ శ్రీనివాస్, ఎఈఓ అనిల్, ఐకెపి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి.. అక్కడికక్కడే మృతి

ప్రజాపక్షం/రఘునాథపల్లి: అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదనే సాకుతో ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేయగా దాడికి గురైన వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గంపల పరుశరాములు (40) భవన నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అదేక్రమంలో ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన పర్వత మహేందర్ తన ఇంటి నిర్మాణం చేపట్టేందుకు పరుశరాములుకు పని అప్పజెప్పాడు. పనిచేసే సమయంలో మృతునితోపాటు మృతుని భార్య సంధ్య పనికి వెళ్లేది. ఇదే క్రమంలో సంధ్య అనారోగ్యానికి గురై ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆమెకు క్యాన్సర్ సోకినట్లు గుర్తించారు. దీంతో పరుశరాములు తరుచగా భార్యను ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందిస్తున్నాడు. అయినప్పటికి ఆమెకు వ్యాధినయం కాకపోవడంతో మహేందర్ వద్ద పనిచేసిన డబ్బులకు బదులు మరికొన్ని డబ్బులు తీసుకుని పనిచేసి అప్పును తీర్చాడు. మహేందర్ తరచుగా పరుశరాముని డబ్బులు ఇవ్వమని ఇబ్బందులకు గురిచేస్తూ ఉండేవాడు. ఇదే తరహాలో బుధవారం రాత్రి సుమారు 12:45 గంటలకు పరుశరాములుకు మహేందర్ ఫోన్ చేసి ఇంటి కి రమ్మంటూ ఫోన్‌చేసి ఇష్టం వచ్చినట్లుగా బూతులు తిట్టడంతో పరుశరాములు ఆవేశంలో భార్య ఎంత వద్దని వారించినా కూడా వినకుండా మహేందర్ ఇంటికెళ్లగా తన వద్ద ఉన్న కత్తితో పరుశరాములు తలమీద బలంగా వేటు వేయడం జరిగింది. దీంతో పరుశరాములు స్పృహతప్పి పడిపోగా వెనుకాలే వస్తున్న మృతుని భార్య, కుమారుడు ఇరుగు పొరుగుకు విషయం తెలిపినా ఎవరు సమయానికి నిద్ర లేవలేదు. అంతటితో మహేందర్ ఊరుకోక పరుశరాములు తల, మెడపై విచక్షణ రహితంగా నరకడంతో అక్కడికక్కడే అతను అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు శవాన్ని పంచనామా నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి గ్రామంలో ఎలాంటి గొడవలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు మహేందర్‌పై కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు.కాగా స్టేషన్‌ఘనపూర్ ఎసిపి భీమ్ శర్మ సైతం చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎసిపి పోలీసులకు తగు సూచనలు చేయడం జరిగింది.

మెడికల్ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/జనగామటౌన్: మెడికల్ కాలేజీలో 2024–25 విద్యా సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానించడం జరుగుతుందని జనగామ ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పారమెడికల్ బోర్డ్ సెక్రటరీ నోటిఫికేషన్‌కు అనుగుణంగా ప్రభుత్వ వైద్యకళాశాలలో 1) డిప్లమా మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్స్, 2) డిప్లొమా ఇన్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ కోర్స్‌లకు అర్హుల నుండి దరఖాస్తులను కోరడమైనదన్నారు. దరఖాస్తులను ఈనెల 11వ తేదీ నుండి 20వ తేదీలోగా సమర్పించాలన్నారు.

మార్చికల్లా కాజీపేట ఆర్‌ఒబి పనులు పూర్తి

వరంగల్ ఎంపి కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజాపక్షం/కాజీపేట : అసంపూర్తిగా ఉన్న కాజీపేట రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ ఒబి) నిర్మాణ పనులను మార్చికల్లా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం కాజీపేట ఆర్‌ఒబి వద్ద నిర్మాణ పనులకు సంబంధించి వచ్చిన గడ్డర్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఇతర అధికారులతో కలిసి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఆర్‌ఒబి నిర్మాణానికి సంబంధించిన మ్యాపును ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించి వాటిని గురించిన వివరాలను ఆర్‌అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌ఒబి నిర్మాణానికి సంబంధించిన వివరాలను సంబంధిత గుత్తేదారుతో మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆగిపోయిన కాజీపేట ఆర్‌ఒబి పనులకు జీవం పోశామని, మార్చి నాటికి నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇందుకు సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దృష్టికి తీసుకువెళ్లి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నిర్మాణానికి సంబంధించిన సామగ్రి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పది రోజుల్లోపు నిర్మాణ సామగ్రి మొత్తం రానుందన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి సమావేశాల్లోనూ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే నిర్మాణ పనులు ప్రారంభించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఇఇ సురేష్ బాబు, తహసీల్దార్ బావ్ సింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, కంగ్రెస్ నాయకులు ఇవి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫాజిల్ మరణం పార్టీకి తీరనిలోటు

పాడే మోసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి.అబ్దుల్ ఫాజిల్ ఆకస్మిక మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ ఫాజిల్ హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతిచెందగా వారి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసి మానవత్వాన్ని చాటుకున్నారు. అబ్దుల్ ఫాజిల్ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన సేవలను గుర్తు చేశారు. పట్టణంలోని ఈద్గా మైదానంలోని కబరస్థాన్ వరకు అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ఈ నెల 17, 18 తేదీల్లో జరుగనున్న గ్రూప్ త్రీ పరీక్ష పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. గురువారం ఐడిఒసి కార్యాలయ సమావేశపు హలులో పరీక్ష నిర్వహణకు విధులు కేటాయించిన డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూటు అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 3పరీక్ష నిర్వహణలో రూటు అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు విధులు అత్యంత కీలకమని తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 7 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 3707 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరువుతున్నట్లు తెలిపారు. 17 మంది పరిశీలకులు, 34 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఒక బయోమెట్రిక్ సూపర్ వైజర్ ను నియమించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పోలీస్ ఎస్కార్ట్ భద్రతతో తరలించడానికి క్లోస్డ్ వాహనాలు ఏర్పాటుతో పాటు ఐదు మంది రూటు అధికారులను నియమించామని తెలిపారు. 14 మంది దివ్యాంగ అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారిని స్క్రైబ్స్ గా నియమించనున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక గదిని కేటాయించాలని, వారికి అదనంగా 50 నిమిషాలు సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారు. ఈ నెల 17, 18 తేదీల్లో జరుగనున్న ఈ పరీక్ష 17వ ఉదయం, మధ్యాహ్నం ఉంటుందని, ఉదయం 8.30 గంటల నుండి, మధ్యాహ్నం 2 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో పరీక్ష జిల్లా నోడల్ అధికారి విజయలక్ష్మి, పోలీస్ నోడల్ అధికారి కిషన్, కో ఆర్డినేటర్ వెంకన్న, ఆర్డీఓ సంధాని, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్, ఆర్డీఓ మంగిలాల్, కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాల విశిష్టతను తెలియజెప్పేందుకే

విద్యార్థులకు టూర్

హనుమకొండ కలెక్టర్ పి. ప్రావిణ్య

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పర్యాటక ప్రదేశాల విశిష్టతను, అవగాహన కల్పించేందుకు తెలంగాణ దర్శిని ద్వారా పర్యాటక ప్రాంతాల సందర్శన కార్యక్రమాన్ని చేపట్టినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. జాతీయ బాలల దినోత్సవం నేపథ్యంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ప్రభుత్వ మర్కజి పాఠశాల విద్యార్థులకు పర్యాటక ప్రదేశాల సందర్శనకు వెళ్లే బస్సును కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పలు పర్యాటక ప్రాంతాల సందర్శనకు వెళ్లేందుకు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బస్సును కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు బస్సులో కూర్చుండగా వారితో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం.శివాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయం చదువుల నిలయం

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజాపక్షం/ములుగు ప్రతిని: గ్రంథాలయం చదువుల నిలయమని, ప్రతి రోజు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా పిల్లల దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేకత ఉందని, ప్రతీ ఒక్కరూ చదువుకొని మంచి జీవితాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లైబ్రరీ కార్యాలయంలో 57వ జాతీయ గ్రంథాలయం దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు జరిగే వివిధ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు బానోతు రవిచంద్రతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారి కుటుంబంలో పుట్టినందుకు పిల్లలు సంతోషించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశంలోని ప్రజలు కడు పేదరికంలో ఉంటూ తినడానికి తిండి దొరకక అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జవహర్‌లాల్ నెహ్రూ పిల్లలు చదువుకోవడానికి పలు కార్యక్రమాలను ప్రారంభించడంతో పిల్లల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు 22 సంవత్సరాలలోపు ఉన్నత చదువులు చదివి మంచి జీవితాన్ని ఎంచుకోవాలని, చిన్న తనంలో ఎవరికి ఏమి తెలియదని పుస్తక పఠన ద్వారానే అన్ని విషయాలు తెలుసుకోగలుగుతారని సూచించారు. మంచి అవకాశాలను వృధా చేసుకోకుండా మంచి మనిషిగా మెదులుతూ పదిమందికి సహాయపడే కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు తమ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని అన్నారు. తాను సైతం ఒక చిన్న పల్లెటూరు గ్రామంలో జన్మించారని తమ తల్లిదండ్రులు పూజా సామాగ్రి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న సమయంలో పాత పుస్తకాలను ముందు వేసుకొని పలు విషయాలు తెలుసుకొని నేడు ఈ స్థాయికి చేరుకున్నానని పిల్లలకు గుర్తు చేశారు. తమ తల్లిదండ్రులు సైతం పెద్దగా చదువుకోలేదని తాను చిన్నప్పటి నుండే ఇంగ్లీష్ మాట్లాడుకోవడం నేర్చుకున్నానని, మంచి చదువులు చదివితే ఏదైనా సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. తాను చదువుకుంటున్న సమయంలో విద్యాబోధన చేయడానికి ఇలాంటి అవకాశాలు లభించకపోయేదని, నేడు ఉన్నత చదువులు చదువుకోవడానికి అనేక అవకాశాలు మెరుగపడ్డాయని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం నూతన హంగులతో నిర్మించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అలివేలు, ప్రజా ప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది, యువతీ, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజాపక్షం / హన్మకొండ టౌన్ : పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా హనుమకొండ ఏ టు జెడ్ మెడికల్ షాప్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎదురుగా కాంప్లెక్స్ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని, సాంకేతికత ఎంతగా పెరిగినా పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సాహించాలని, పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రముఖ ప్రచురణ సంస్థలకు చెందిన అనేక రకాల పుస్తకాలు, ప్రపంచంలో పేరుపొందిన గొప్ప రచయితల పుస్తకాలు ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచారని తెలిపారు. నవతెలంగాణ బుక్ హౌస్ మేనేజర్ బండారి బాబు మాట్లాడుతూ బాలల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల చివరి వరకు 10 శాతం నుండి 50 శాతం వరకు పుస్తకాలపై ప్రత్యేక తగ్గింపు ధరలతో వీటిని పాఠకులకు అందించడం జరుగుతుందని అన్నారు. పుస్తక ప్రియులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, నవతెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతీయ ప్రతినిధి బొక్క దయాసాగర్, బ్రాంచ్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్ రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు లింగయ్య, మంద సంపత్, భాను నాయక్, బొచ్చు రవి, సతీష్, హన్మకొండ చౌరస్తా రిపోర్టర్ మండ రాజేష్ గౌడ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల ఘటనకు కెటిఆర్ మూల్యం చెల్లించక తప్పదు

పరకాల ఎంఎల్‌ఎ రేవూరి ప్రకాష్‌రెడ్డి

ప్రజాపక్షం/పరకాల : వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ సహా పలువురు అధికారులపై దాడి ఘటన బిఆర్ఎస్ కుట్రేనని తేలిందని, దీనికి కెటిఆర్ పూర్తి మూల్యం చెల్లించుకోక తప్పదని పరకాల ఎంఎల్‌ఎ రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎంఎల్‌ఎ మీడియాతో మాట్లాడుతూ లగచర్ల దాడి ఉదంతాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను అమలు చ

పారా మెడికల్ కోర్సులలో అడ్మిషన్లు

కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాపక్షం/ మంచిర్యాల టౌన్: తెలంగాణ పారామెడికల్ బోర్డు పరిధిలోని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో పారా మెడికల్ కోర్సులలో అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో పారా మెడికల్ కోర్సులైన డిఎంఎల్‌టిలో 30 సీట్లు, డిఎంఎస్‌టిలో 30 సీట్లు ఉన్నాయని, ఈ నెల 20వ తేదీ లోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్మీడియట్లో బిపిసి పూర్తి చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎంపిసి, ఇతర గ్రూపులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, 25న ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, డిసెంబర్ 2వ తేదీ నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులకు జనన ధృవీకరణ పత్రం (ఎస్.ఎస్.సి సమాన విలువ గల ధృవపత్రం), ఇంటర్మీడియట్ సమానమైన మార్స్ మెమో, ఉత్తీర్ణత పత్రము, బదిలీ ధృవపత్రం, 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, ఆధార్ కార్డు, దరకాస్తు ఫారంతో పాటు 100 రూపాయల నగదు జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..

ప్రజాపక్షం/ఖానాపూర్ : షాట్ సర్క్యూట్ తో కాలిన ఇల్లు,25 క్వింటలా పత్తి ఖానాపూర్ మండలం రాజురా గ్రామానికి చెందిన కోడిపెల్లి పోశెట్టి ఇళ్లు షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా కాలి ఇంటిలోని వస్తువులు,పొలం నుండి తీసుకుకొచ్చిన దాదాపు 25 క్వింటాళ్ల పత్తి పూర్తిగా కాలిపోయింది అని పొలం ని కూడా కౌలికి తీసుకొని చేసుకున్నానని,పోశెట్టి కి రెండు ఇండ్లు ఉండగా ఒక దానిలో వారి కుటుంబ సభ్యులు ఉంటున్నారని,ఇంకో ఇంట్లో తన కొడుకు కాపురం ఉండే వాడని ఈ మధ్య పనికోసం హైదారాబాద్ వెళ్ళాడని,కోడలు పిల్లలతో పుట్టిటికి వెళ్లిందని,అందులో పంట చేను నుండి తీసుకువచ్చిన పత్తిని ఉంచడం జరిగిందని తెలిపాడు,రాత్రి వేళలో అందులో ఉన్న కరెంట్ వైర్లను ఎలుకలు కొరికి వేయడంతో ఈ ప్రమాదం జరిగిందని అవేదనతో తెలిపారు.అందులో బీరువాలో విలువైన వస్తువులు,ఉన్నాయని తన కోడలికి సంబంధించిన 2 తులాల బంగారు చైన్,విలువైన వస్తువులు కాలిపోయాయని పోశెట్టి ఆవేదనతో తెలిపాడు.సర్వం కోల్పోయి తన కుటుంబం రోడ్డున పడ్డదని తనని తన కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని కోరడం జరిగింది.

వరి కోతల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే ఆశించిన దిగుబడి

ప్రజాపక్షం/నెన్నెల: వరి కోతల్లో నూతన పద్ధతి విధానాలు పాటిస్తే ఆశించిన దిగుబడి పొందవచ్చునని అందుకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ రైతులను కోరారు. గురువారం మంచిర్యాల జిల్లా నెన్నెల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన వరి పంట కోతలపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ముఖ్యంగా రైతులు పక్వానికి వచ్చిన తర్వాతనే పంటను కోయాలని కోత సమయంలో హార్వెస్టర్ వేగంపై మెలకువలు పాటించాలన్నారు. కోసిన పంటను పొలాల వద్ద ఆరబెట్టుకొని మార్కెట్కు తరలించాలని సూచించారు. తద్వారా రైతులకు మేలు జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి బ్రహ్మరావు, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ శ్రీకళ, ఆర్‌డిఒ హరికృష్ణ, వ్యవసాయ సహాయ సంచాలకులు భీమీని సురేఖ, తాసిల్దార్, ఎంపిడిఒ, వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాపక్షం/బైంసా: డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.గురువారం మహారాష్ట్ర లోని నాయగావ్ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి రాజేష్ సంబాజీ పవార్ తరపున ప్రచార పర్వాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు.రతనెల్లి,బాలాపూర్,గ్రామాలతోపాటు ధర్మాబాద్,పట్టణం లో ప్రచార పర్వాన్ని చేపట్టారు.కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 400 హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేశారన్నారు.రుణమాఫీ సక్రమంగా అమలు చేయకుండా,రైతులకు ముంచిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు.రైతు భరోసా కింద ఎకరానికి 15 వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తానని,మాటిచ్చి ఇప్పటికీ పెట్టుబడి సాయం ఇవ్వ లేదన్నారు.అబద్ధపు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కు మహారాష్ట్రలో మరో మారు ఇంటికి సాగనంపాలన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ హాయంలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని,కమలం గుర్తుకు ఓటేసి బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు.అయన వెంట నియోజకవర్గం నుండి పలువురు నాయకులు వెళ్లారు.

నాచగిరి క్షేత్రంలో కార్తీక వైభవం

ప్రజాపక్షం/గజ్వేల్: ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రంలో కార్తీక వైభవం సంతరించుకుంది. దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ప్రతినిత్యం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికతను సురింపజేస్తుండగా, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్తీక దీప వెలుగు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. దేవదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి అన్నపూర్ణ నేతృత్వంలో ప్రతినిత్యం నాచగిరి క్షేత్రంలో కార్తీకమాస పర్వదినాలు నిర్వహిస్తూండగా, ఆలయం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది.

విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలు

మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: విద్యార్థులు దేశ భవిష్యత్తు నిర్మాతలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ అన్నారు. గత నాలుగు రోజులుగా అందోల్‌లోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల జూనియర్ కాలేజీలో జరిగిన పదవ జోనల్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ బహుమతు ప్రధానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జోనల్ స్థాయికి చెందిన సుమారు 850 మంది విద్యార్థినీలు వివిధ క్రీడా పోటీలో పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినులకు మంత్రి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినితో కబడి అందే వారిని మంత్రి ఉత్సాహపరిచారు. బహుమతుల ప్రధానం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లలు విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలు అని అన్నారు. ఆటల్లోనైనా జీవితంలో నైనా గెలుపోటములు సహజంమన్నారు. స్పోర్ట్స్‌ఫ్‌గా తీసుకుని ముందుకెల్లాలన్నారు. భారత మొదటి ప్రధాని జవహారాలాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు అందరికి చిల్డ్రన్ డే శుభాకాంక్షలు తెలిపారు. అమ్మాయిలు ఆదైర్యం ఆభద్రతకు గురికాకూడదన్నారు. బాలికలు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో ముందుకెళ్లాలన్నారు. స్వాతంత్రం ప్రతి ఒక్కరి జన్మహక్కు అన్నారు. గేమ్స్ స్పోర్ట్స్‌లో పాల్గొన్న విద్యార్థినులందకి అభినందలు తెలిపారు. ఓడిపోయిన వారి కృంగపోకుండ మరోసారి ఆడి గెలిచేందుకు శక్తిని కూడదీసుకుని సాదన చేయాలని సూచించారు. ఇప్పుడు చదువుల్లో బడి క్రీడలను నిర్లక్ష్యం చేస్తున్నారు కాని విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక అంశాలు కూడా చాలా ముఖ్యమన్నారు. ప్రతి విద్యార్థి తమకు నచ్చిన ఆటలు ఆడాలన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్తులు శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందుతారన్నారు. క్రీడల వల్ల విద్యార్తులలో పోటీ తత్వం అలవర్చుకుంటారన్నారు. ఒత్తిడి తట్టుకునే శక్తిని నాయకత్వ లక్షణాలను సాధిస్తారన్నారు. ఇవన్నీ ఇప్పటి జీవన విధానంలో చాలా అవసరమన్నారు. జీవితంలో ఎదగటానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అమ్మాయిలు చదువుల్లో ఆటల్లో రాణించడంతో పాటు సామాజిక సాంస్కృతిక రాజకీయ, ఆర్థిక సమకాలిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గేమ్స్, స్పోర్ట్స్‌లో పాల్గొన్న విద్యార్థినులందరికి అభినందనలు తెలియజేసారు. గెలుపొందన విద్యార్థునులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు రిపేర్లను త్వరగా పూర్తి చేయాలని విద్యార్థుకు భద్రతా వాతావరణం కల్పించడంలో ఏ మాత్రం రాజీ పడకుండా చర్యు తీసుకోవాలన్నారు.

బాలల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే

ప్రజాపక్షం/బిచ్కుంద: నెహ్రూ ఆశయ సాధనను ప్రతీ ఒక్కరు ముందుకు తీసుకువెళ్ళాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. గురువారం పెద్దకొడప్‌గల్ మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, నవభారత నిర్మాత, భారతదేశ తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు నెహ్రూ చిత్రపఠానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి వారిని ఉత్తములుగా తీర్చి దిద్దాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. బాలలను సక్రమ మార్గంలో నడిచేలా వారికి దిశా నిర్దేశం చేస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకబృందం, ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

తరుగు, కడ్తా పేరిట కోతలు విధిస్తే కఠినచర్యలు

మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : తరుగు, కడ్తా పేరిట కోతలు విధిస్తే కఠిన చర్యలు తప్పవని, ఆరుంగాలం శ్రమించి పంట సాగు చేసిన రైతు పంట అమ్మకాల సందర్భంగా ఏ దశలోనూ నష్టపోకుండా తమ ప్రభుత్వం పకడ్బంధీ చర్యలు తీసుకుంటుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గురువారం ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి జూపల్లి సుడిగాలి పర్యటన నిర్వహించి డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి, ఆర్మూర్ మండలం పెర్కిట్, ఎడపల్లి మండలం ఠాణాకలాన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం అందుబాటులో ఉన్న సదుపాయాలు తనిఖీ చేశారు. మాయిశ్చర్ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని మంత్రి స్వయంగా కొలిచారు. కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులను పలకరించి ఏమైనా ఇబ్బందులున్నాయా ఆరా తీశారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి మంత్రి మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రతిష్టను దిగజారాల్చనే కుట్రతో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు.

ఇంటింటి సర్వే పరిశీలన : కాగా అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై విశ్లేషణ కోసం ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను మంత్రి జూపల్లి కృష్ణారావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లిలో సర్వే ద్వారా వివరాలు సేకరిస్తున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాల వారికి సంక్షేమాభివృద్ధి పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వం సమగ్ర సర్వే జరిపిస్తోందన్నారు. అనంతరం స్థానిక రైతు వేదికలో మంత్రి రైతులతో భేటీ అయ్యారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు పి.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతిరెడ్డి, పి.రాకేష్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఉన్నారు.

బాలల హక్కులను కాపాడుదాం

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: బాలల హక్కులను సమిష్టిగా కాపాడుదామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మాజీ దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జిల్లా మహిళా, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవ వేడుకలకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని, బాల్యం చాలా అమూల్యమైనదని అన్నారు. బాలలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవ భావం అలవర్చాలని, సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, దేశ భవిష్యత్తు అని, బాలల సంక్షేమం, సంరక్షణకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ సందర్భంగా బాలలు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి. అనంతరం ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు వివిధ పాఠశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, ఆసిఫాబాద్ సిడిపిఒ సాదియా రుక్సానా, బాల రక్షక్ భవన్ సిబ్బంది, సఖి సిబ్బంది, సూపర్వైజర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జోనల్ క్రీడోత్సవాలు...

ప్రజాపక్షం/ముధోల్: మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన 10వ జోనల్ క్రీడోత్సవాలు గురువారం తో ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వచ్చారు. క్రీడల్లో ప్రతిభా చాటిన విద్యార్థులకు వారి చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే తరం మీదేనని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు తమ ప్రతిభతో ప్రపంచ దేశాలకు ఆదర్శ క్రీడాకారులుగా నిలవాలని ఆకాంక్షించారు.విద్యారంగానికి క్రీడలు ఒక వెన్నెముక లాంటివని వీటితో విద్యార్థుల్లో సోదరభావం పెంపొందిస్తుందని వెల్లడించారు. వ్యక్తి ఉద్వేగ సమయంలో ఎంత సహనంతో ఉండాలనేది క్రీడలు నేర్పుతాయని అదేవిధంగా పోరాడే గొప్ప శక్తిని అందిస్తాయన్నారు.ప్రతి రంగంలో గెలుపోటములు సహజమని ఓడిన విద్యార్థులు చింతించవద్దని ఇదే అనుభవం విద్యార్థులకు రాబోయే రోజుల్లో గెలుపుకు మార్గాన్ని వెతికే ఒక ఆలోచన ఉపాయంల ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంత పెద్ద క్రీడోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. జోనల్ క్రీడలో మొదటి, రెండవ విజేతలుగా నిలిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గోంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా నర్సింహా రెడ్డి తెలిపారు. జోనల్ అధికారి ఫ్లోరెన్స్ రాణి క్రీడల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, ప్రశాంతి, జోనల్ అధికారి శ్రీకాంత్, కోమల్‌రెడ్డి, శ్రీకాంత్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిఈటీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

కల్యాణ మంటపాన్ని రెండు నెలల్లో వినియోగంలోకి తీసుకొస్తాం

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ప్రజాపక్షం/ఎడపల్లి:రూర్బన్ పథకంలో గంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద నిర్మిస్తున్న కల్యాణ మండపం నిర్మాణం త్వరలోనే పూర్తి చేసి రెండు నెలల్లో వినియోగంలోకి తీసుకొస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద నిర్మిస్తున్న కల్యాణ మండపాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాన్కంపేట్ గ్రామ శివారులో రూర్బన్ పథకంలో రూ.72లక్షల నిధులతో నిర్మిస్తున్న కల్యాణ మండపం పనులు పూర్తయి అందుబాటులోకి వస్తే మండల ప్రజలకు వివాహాది శుభకార్యాలకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. కల్యాణ మండపంలో పనులు అసంపూర్తిగా ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లు, మంచినీటి వసతి, రెండు గదుల నిర్మాణానికి నిధులను సమకూరుస్తామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి రెండు నెలల్లోగా ఆలయానికి అప్పగించాలన్నారు. దీంతో ఆలయానికి అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు బిల్లా రామోహ్మన్, పోల మల్కారెడ్డి, రజిత యాదవ్, ఎల్లయ్య యాదవ్, రాధాకిషన్ గౌడ్, గంగా ప్రసాద్, పాల్గొన్నారు.

ఎస్‌సి కార్పోరేషన్ ఎండిని కలిసిన అరవింద్

ప్రజాపక్షం/నిజాంసాగర్: తెలంగాణ రాష్ట్ర ఎస్‌సి కార్పోరేషన్ ఎండీ క్షితిజ(ఐఎఫ్ఎస్)ను జుక్కల్ నియోజకవర్గ ఎస్‌సి సెల్ చైర్మెన్ సౌదాగర్ అరవింద్ కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని క్షితిజ కార్యాలయంలో కలిసిన అరవింద్ ఆమెకు పుష్పగుచ్ఛం అందజేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయహస్తం ద్వారా ప రవేశపెట్టిన పథకాల గురించి చర్చించారు. అదేవిధంగా గతంలో దరఖాస్తు చేసుకున్న ఎస్‌సి కార్పోరేషన్ రుణాల గురించి సైతం ఆయన చర్చించారు.

రిజిస్ట్రేషన్ సేవలు నిలిపివేసారన్న వార్తలు అవాస్తవం: డిఐజి

ప్రజాపక్షం/నిజామాబాద్ప్రతినిధి : ఉమ్మడి జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సేవలు నిలిపివేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తవమైనవని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిజామాబాద్ డిఐజి రమేష్‌రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ ప్రసూనలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని పది రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సేవలందించటానికి అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యాలయ సిబ్బంది ఎలాంటి బంద్‌లు పాటించటం లేదని స్పష్టం చేశారు. కొందరు దస్తావేజు లేఖర్లు మాత్రమే సేవలు నిలిపివేసినట్లు వారి దృష్టికి వచ్చింది దానికి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలన్ని తెరిచి ఉన్నాయని కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి నేరుగా సంబంధిత సబ్‌రిజిస్ట్రార్లను సంప్రదించి యధావిధిగా రిజిస్ట్రేషన్ సేవలు పొందవచ్చని వారు వెల్లడించారు.

రైతుల సంక్షేమానికి కృషి

ఎంఎల్ఎ వెడ్మ బొజ్జు పటేల్

ప్రజాపక్షం/ఆసిఫాబాద్/జైనూర్ : రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఖానాపూర్ ఎంఎల్ఎ వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసినా జైనూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి సయ్యద్ అష్ఫాక్ అహేమద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కుడ్మేత విశ్వనాథ్, వైస్ చైర్మన్ బానోత్ జైవంత్ లను ప్రమాణస్వీకారం చేయించారు. అగ్రికల్చర్ ఎడి వెంకటి పాలకవర్గ డైరెక్టర్లను ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఖానాపూర్ ఎంఎల్ఎ వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన జైనూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని, నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సుగుణక్క, అసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్యామ్ నాయక్, మార్కెట్ కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్, ఆసిఫాబాద్, ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ హన్ను పటేల్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు బట్టీ చదువు మానుకోవాలి

కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాపక్షం/మెదక్ప్రతినిధి: జిల్లాలో అన్ని ఉన్నత పాఠశాలలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని ప్రారంభించేలా పగడ్బందీగా ప్రణాళికలు తయారు చేయాలని విద్యాధికారులను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. గురువారం తెలంగాణ గురుకుల బాలికల కళాశాల,పాఠశాలలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ , జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల కళాశాలలో 9వ తరగతి విద్యార్థినిలకు భౌతిక శాస్త్రంలోని దూరం స్థానభ్రంశం,వడి వేగం అనే అంశంపై ఉపాధ్యాయుడిగా మారి వారికి అర్థమయ్యే రీతిలో బాలికలకు బోధించారు. అనంతరం ప్రశ్నలతో వారి సామర్థ్యాలను పరీక్షించి వారిని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు చదువులలో బట్టి విధానాన్ని పక్కనపెట్టి మన శాస్త్రవేత్తలు కనుగొన్న చక్కటి సూత్రాలతో అర్థం చేసుకొని సులభతరంగా విద్యను అభ్యసించాలని తద్వారా ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చు అని చెప్పారు. త్వరలో జిల్లాలో ఉన్న సైన్స్ గణిత ఉపాధ్యాయులకు గ్రౌండ్ బేస్ లెర్నింగ్ పై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని వీరి శిక్షణ పొందిన అనంతరం అన్ని ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లయితే విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచి భవిష్యత్తుకు పునాదులుగా వేసిన వాళ్లమవుతామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం అగస్త్య ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న సైన్స్ మేళాను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ సైన్స్ మేళాలో విద్యార్థులు స్వయంగా సరికొత్త ప్రయోగం తయారు చేసే విధంగా వారిని ప్

క్రీడ

మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ..
భారత్ 'హ్యాట్రిక్' విజయం

రాజ్‌గిర్ (బీహార్): మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ అదర గొడుతోంది. గురువారం జరిగిన మ్యాచ్‌లో 13–0 తేడాతో థాయ్‌లాండ్‌ను చిత్తుగా ఓడించి హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది. ఈ క్రమంలోనే భారత్ సెమీ ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. పూర్తి ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో థాయ్‌లాండ్ ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది. యువ స్ట్రైకర్ దీపిక (3వ, 19వ, 43వ 45వ, 45వ నిమిషం) ఐదుసార్లు గోల్స్‌తో సత్తా చాటింది. ప్రీతి దూబే (9వ, 40వ), లాల్‌రెమ్‌సియామి (12, 56వ), మనీషా చౌహాన్ (55వ, 58వ), తలో రెండు గోల్స్ చేశారు. బ్యూటీ డంగ్‌డంగ్ (30వ), నవ్‌నీత్ కౌర్ (53వ) చెరో గోల్ సాధించారు. అంతకుముందు భారత్.. మలేసియాను 40, దక్షిణ కొరియాను 3–2 తేడాతో ఓడించింది. మన అమ్మాయిలు తర్వాతి మ్యాచ్‌లో (శనివారం) ఒలింపిక్స్‌లో రజతం సాధించిన చైనా జట్టుతో తలపడనున్నారు. గురువారం జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో మలేషియా 2–1తో కొరియాను ఓడించగా, చైనా కూడా 2–1 తేడాతో జపాన్‌పై గెలిచింది. ప్రస్తుతం టోర్నీ పాయింట్ల పట్టికలో చైనా 9 పాయింంట్లతో అగ్రస్థానంలో ఉంది. భారత్ ఖాతాలో కూడా 9 పాయింట్లే ఉన్నప్పటికీ ఎక్కువ గోల్స్ ఉండటంతో చైనా టాప్‌లో నిలిచింది.

మ్యాక్స్‌వెల్ విధ్వంసం.. పాక్‌పై ఆసీస్ ఘన విజయం!

సొంతగడ్డపై పాకిస్థాన్‌తో వన్డే సిరీస్ కోల్పోయిన ఆస్ట్రేలియా.. మూడు టీ20ల సిరీస్‌లో మాత్రం శుభారంభం చేసింది. గురువారం జరిగిన తొలి టీ20లో 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను 7 ఓవర్లకు కుదించగా.. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 4 వికెట్లకు 93 పరుగుల భారీ స్కోర్ చేసింది. విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్‌వెల్(19 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43), మార్కస్ స్టోయినీస్ (7 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 21 నాటౌట్) దూకుడుగా ఆడారు. ఓపెనర్లు మాథ్యూ షార్ట్(7), జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్(9), టీమ్ డేవిడ్10) విఫలమైనా.. మ్యాక్సీ, స్టోయినీస్ విధ్వంసకర బ్యాటింగ్‌తో భారీ స్కోర్ అందించారు.పాకిస్థాన్ బౌలర్లలో అబ్బాస్ అఫ్రిది రెండు వికెట్లు తీయగా.. హారీస్ రౌఫ్, నసీమ్ షా తలో వికెట్ తీసారు. అనంతరం పాకిస్థాన్ నిర్ణీత 7 ఓవర్లలో 9 వికెట్లకు 64 పరుగులే చేసి ఓటమిపాలైంది. ఆసీస్ బౌలర్ల ధాటికి పాక్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్, ఇర్ఫాన్ ఖాన్ డకౌటవ్వగా.. సహిబ్జాదా ఫర్హాన్(8), బాబర్ ఆజామ్(3), ఉస్మాన్ ఖాన్(4), సల్మాన్ అఘా(4) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. అబ్బాస్ అఫ్రిది(10 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 20 నాటౌట్), హసీబుల్లా ఖాన్(8 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 12), షాహిన్
షా అఫ్రిది(6 బంతుల్లో సిక్స్‌తో 11) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్ చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లలో గ్లేవియర్ బార్ట్‌లెట్(3/13), నాథన్ ఎల్లిస్(3/9) మూడేసి వికెట్లు తీయగా.. ఆడమ్ జంపా రెండు వికెట్లు పడగొట్టాడు. స్పెన్సర్ జాన్సన్‌కు ఓ వికెట్ దక్కింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు మ్యాక్సీ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించాడు. గత సీజన్ వరకు ఆర్‌సీబీకి ఆడిన అతన్ని ఈ సారి రిటైన్ చేసుకోలేదు. వేలంలో మ్యాక్సీ కోసం ఫ్రాంచైజీలు పోటీ పడే ఛాన్స్ ఉంది. ఆర్‌సీబీ ఆర్‌టీఎమ్ ద్వారా తిరిగి కొనుగోలు చేయవచ్చు.

రిషభ్ పంత్‌కు రూ. 20.5 కోట్లు.. శ్రేయస్ అయ్యర్‌కు రూ. 9.5 కోట్లు..!

ఐపీఎల్ 2025 మెగా వేలానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఏర్పాట్లు చేస్తోంది. సౌదీ అరెబీయాలోని జెద్దా వేదికగా నవంబర్ 24, 25 తేదీల్లో మెగా వేలం నిర్వహించనున్నారు. ఇప్పటికే 10 ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను ప్రకటించాయి. వేలంలో కొనుగోలు చేసే ఆటగాళ్లకు సంబంధించి వ్యూహాలు రచిస్తున్నాయి. మెగా వేలంలో టీమిండియా స్టార్ క్రికెటర్లు రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇప్పటికే ఐపీఎల్ మెగా వేలంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ఆసక్తిని రెట్టింపు చేసేలా టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.. మాక్ ఆక్షన్ నిర్వహించాడు. చెన్నై ఆటగాళ్లు, అభిమానుల సాయంతో నిర్వహించిన ఈ మాక్ ఆక్షన్‌లో అశ్విన్ ఆక్షనీర్‌గా వ్యవహరించాడు. ఈ వేలానికి సంబంధించి 20 మంది ఆటగాళ్లు ఏయే జట్టుకు వెళ్లారో ఓ వీడియోను అశ్విన్ తన యూట్యూబ్ చానెల్ వేదికగా పంచుకున్నాడు. ఈ వీడియో ప్రకారం స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 20.50 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. రాజస్థాన్ రాయల్స్ వదిలేసిన జోస్ బట్లర్‌ను గుజరాత్ టైటాన్స్ రూ. 16 కోట్లకు తీసుకుంది. అదేవిధంగా కగిసో రబడాను పంజాబ్ కింగ్స్ రూ. 10 కోట్లకు ఎంచుకోగా.. కేఎల్ రాహుల్‌ను ఢిల్లీ క్యాపిట్స్ రూ. 18 కోట్లకు కొనుగోలు చేసింది. విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్‌వెల్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 9.5 కోట్లకు తీసుకోగా.. దీపక్ చాహర్‌ను ఆర్‌సీబీ రూ. 5.5 కోట్లకు, డేవిడ్ మిల్లర్ రూ. 8 కోట్లకు లక్నో సూపర్ జెయింట్స్ కొనుగోలు చేసింది. అర్ష్‌దీప్ సింగ్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 13.52 కోట్లకు ఆర్‌టీఎమ్ కార్డ్‌తో దక్కించుకుంది. కేకేఆర్ మాజీ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను అదే జట్టు రూ. 9.5 కోట్లకు తిరిగి కొనుగోలు చేయగా.. ఆల్‌టైమ్ రికార్డ్ ధర పలికిన మిచెల్ స్టార్క్‌ను ముంబై ఇండియన్స్ రూ. 14 కోట్లకు తీసుకుంది. రవిచంద్రన్ అశ్విన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ. 8.5 కోట్లకు కొనుగోలు చేసింది. స్టార్ ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినీస్‌ను రూ. 12 కోట్లకు ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా లక్నో తిరిగి దక్కించుకుంది. ట్రెంట్ బౌల్ట్‌ను ఆర్‌సీబీ రూ. 13 కోట్లకు కొనుగోలు చేయగా.. మహమ్మద్ షమీని గుజరాత్ టైటాన్ రూ. 12 కోట్లకు తీసుకుంది. ఈ మాక్ ఐపీఎల్ వేలం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది.

రీల్

పవర్‌ఫుల్‌గా 'రాబిన్‌హుడ్' టీజర్..

టాలీవుడ్ హీరో నితిన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రాబిన్‌హుడ్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఇప్పటికే షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాను దర్శకుడు వెంకీ కుడుముల డైరెక్ట్ చేయడంతో ఈ సినిమాపై అభిమానుల్లో మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇక ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్స్ ఈ సినిమాపై అంచనాలు పెరిగేలా చేశాయి. అయితే, తాజాగా ఈ మూవీ టీజర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఆద్యంతం ఆకట్టుకునే యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ టీజర్ కట్ ఉంది. రాబిన్‌హుడ్ పాత్రలో నితిన్ సాలిడ్ పర్ఫార్మెన్స్ ఇవ్వనున్నట్లు ఈ టీజర్ చూస్తే అర్థమవుతోంది. అతడు చేసే దొంగతనాలు ఈ సినిమాలో వేరే లెవెల్‌లో చూపెట్టనున్నట్లు ఈ టీజర్ కట్ చెబుతోంది. పలు వైవిధ్యమైన గెటప్స్‌లో నితిన్ ఆడియెన్స్‌ను ఇంప్రెస్ చేయనున్నాడు. ఈ సినిమాలో అతడు ఏజెంట్‌గా ఉంటూనే దొంగతనాలు చేయనున్నాడని తెలుస్తోంది. ఇక అందాల భామ శ్రీలీల తన గ్లామర్‌తో ఈ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుంది. భారీ క్యాస్టింగ్‌తో పాటు డైలాగ్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. మొత్తానికి దర్శకుడు వెంకీ కుడుముల ఈ రాబిన్‌హుడ్ సినిమాతో నితిన్‌కి సాలిడ్ హిట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ టీజర్ కట్ చూస్తే అర్థమవుతోంది. జివి.ప్రకాష్ కుమార్ మరోసారి తనదైన మ్యూజిక్, బీజీఎంతో ఈ సినిమాకు మేజర్ అసెట్‌గా మారనున్నాడు. సినిమాటోగ్రఫీ కూడా ఈ సినిమాకు అదనపు బలంగా మారనున్నట్లు టీజర్‌లో స్పష్టమవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్న ఈ సినిమాను డిసెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు.

మహేష్ బాబు చేతుల మీదుగా 'కుబేర' గ్లింప్స్

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న మూవీ 'కుబేర'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాను దర్శకుడు శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేస్తుండగా.. అక్కినేని నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న వంటి స్టార్ క్యాస్టింగ్ ఇందులో నటిస్తున్నారు. దీంతో ఈ సినిమా ఎలాంటి కథ తో రాబోతుందా అనే ఆసక్తి అందరిలో నెలకొంది.ఇక ఈ సినిమా నుండి ఇప్పటికే పలు పోస్టర్స్ రిలీజ్ అయ్యాయి. అయితే, ఈ చిత్రానికి సంబంధించిన వీడియో గ్లింప్స్‌ని నవంబర్ 15న రిలీజ్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే వెల్లడించింది. తాజాగా ఈ వీడియో గ్లింప్స్‌ను సూపర్ స్టార్ మహేష్ బాబు చేతుల మీదుగా రిలీజ్ చేయనున్నట్లు చిత్ర యూనిట్ అనౌన్స్ చేసింది. దీంతో ఈ వీడియో గ్లింప్స్ ఎలా ఉం డబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసా ద్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

సమ్మర్‌లో 'కన్నప్ప'

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న ప్రెస్టిజియస్ చిత్రాల్లో 'కన్నప్ప' కూడా ఒకటి. మంచు విష్ణు హీరోగా నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని బాలీవుడ్ దర్శకుడు ముఖేష్ కు మార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. పూర్తి మైథలాజికల్ చిత్రంగా రానున్న ఈ సినిమాలో భారీ క్యాస్టింగ్ నటిస్తోంది. ఇక మంచు విష్ణు ఈ చిత్రాన్ని ప్రెస్టిజియస్‌గా తీసు కోవడంతో అన్ని విషయాల్లోనూ పర్ఫెక్ట్‌గా ఉండేలా చూసుకుంటున్నాడు. అయితే, 'కన్నప్ప' చిత్రాన్ని డిసెంబర్‌లో రిలీజ్ చేస్తామని చిత్ర యూనిట్ గతంలో వెల్ల డించింది. కానీ, ఇప్పుడు ఈ సినిమాను డిసెంబర్‌లో రిలీజ్ చేయడం లేదని మంచు విష్ణు క్లారిటీ ఇచ్చాడు. తాజాగా ఆయన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ''కన్నప్ప చిత్రాన్ని డిసెం బర్‌లోనే రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాం.. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ చి త్రాన్ని సమ్మర్ 2025లో తీసుకొస్తున్నాం'' అని మంచు విష్ణు తెలిపాడు. ఇక ఈ సినిమాలో మో హన్ బాబు, శరత్ కుమార్, ముఖేష్ రిషి, బ్రహ్మానందం వంటి స్టార్స్ ప్రధాన పా త్రల్లో నటిస్తుండగా.. మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వం టి వారు క్యామియో రోల్స్ చేస్తున్నారు. రీసెంట్‌గా ప్రభాస్‌కి సంబంధించిన లుక్ సోషల్ మీడియాలో లీక్ అవడంతో ఎలాంటి రచ్చ జరిగిందో అందరికీ తెలిసిందే.

తొలుత జీవనోపాధి

(మొదటి పేజీ తరువాయి)

ఈటి నరసింహా వేదికపై ఆశీనులయ్యారు.

ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనా అవసరం : ప్రొఫెసర్ హరగోపాల్

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధి నమూనా అనేది పెట్టుబడి వ్యవస్థ చుట్టూ తిరుగుతోందని , ఆ వ్యవస్థే పాలకులను శాసిస్తున్నదని, ప్రస్తుతం తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం ప్రభుత్వాన్ని నడుపుతోందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూ సీ ప్రక్షాళనలో కనీసం ప్రభుత్వం తమతో చర్చలు జరిపిందని, మూ సీ పునరుజ్జీవనం ఎంత అవసరమే ప్రజలకు ముందు అవగాహన కల్పించి, వారిని చైతన్యం చేయాలని, ఎదురయ్యే సమస్యలను ముం దుగా అంచనా వేసేందుకు ప్రజలతో చర్చించాలని సూచించామని ఆయన వెల్లడించారు. గత పదేళ్ళలో హైదరాబాద్ విధ్వంసం జరిగిందన్నారు. నాటి పాలకుల అభివృద్ధికి ప్రత్యామ్నాయాన్ని చూఆలన్నా. ప్రజలు నిజంగానే మురికి కూపంలో జీవిస్తున్నారని, ఇది సరైంది కాదని, వారికి ప్రత్యామ్నాయం చూపడంతో పాటు జీవనోపాధి లభించే వరకు నెలకు రూ.10 వేల చొప్పున అంజేయాలని సూచించామని, అయితే ఇవేమి పట్టించుకోకుండా ప్రభుత్వం తొందరపాటు చర్యలతో సమస్య మరింత జఠిలమైందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, పారిశ్రామికాభివృద్ధి, ఎథనాల్, ఫార్మాకంపెనీల విషయాలలో తెలంగాణ ప్రభుత్వం మొత్తంగా అభివృద్ధి నమూనాపై పునరాలోచన చేయాలన్నారు. పెద్ద పరిశ్రమలే అభివృద్ధి కాదని, కుటీర,చిన్న పరిశ్రమల ద్వారా ప్రజలకు ఉపాధి, సంపద సమకూరుతుందన్నారు.

నగర సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలి : ప్రొఫెసర్ కోదండరామ్

ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలందరికీ ఇక్కడ జీవించే హక్కు (రైట్ టు సిటీ) ఉందని, అయితే ఆ జీవనం మురికి కూపంలో కాకుండా ఆహ్లాదకరమైన కాలుష్యం లేని వాతావరణంలో స్వచ్ఛమైన గాలి, నీరు, విద్య, వైద్యంతో కూడిన సౌకర్యాలతో కూడినదై ఉండాలన్నారు. ''సరళీకృత విధానాలు అమల్లోకి వచ్చినప్పటి నుంచి నగర అభివృద్ధి అనేది ప్రజల కోసం కాకుండా పెట్టుబడులను ఆకర్షించడం కోసమే అన్నట్లుగా మారిపోయింది. నగరంలో ఒక సుస్థిర అభివృద్ధి జరగాలి. అది అందరికీ ఆమోదయోగ్యమైనదిగా ఉండాలి. ఆ అభివృద్ధిలో తాను కూడా ఓ భాగస్వామిని అనే భావన కలగాలి' అని కోదండరామ్ అన్నారు. మూసీ పునరుజ్జీవానికి ముందు ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి బాధిత ప్రజలను ఒప్పించి, మెప్పించాలన్నారు.

మూసీ నది దుస్థితికి మూడు ప్రభుత్వాలూ కారణమే: కె.శ్రీనివాస్

మూసీ నది ప్రస్తుత దుస్థితికి ఒక్కరే కారణం కాదని, గత 70 ఏళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలే ప్రధాన కారణమని కె.శ్రీనివాస్ అన్నారు. పాలకులు ఎలాంటి ప్రణాళిలు లేకుండా తమ ఇష్టానుసారంగా హైదరాబాద్ రూపు రేఖలు, భవిష్యత్‌ను నిర్ణయించే విధానాలు అమలు చేసిన కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. మూసీని హైదరాబాద్‌ను విడదీసి చూడలేమని, హైదరాబాద్ జల వ్యవస్థ అంతా మూసీపై ఆధారపడి ఉందని, దీంతో మూసీ ప్రక్షాళనను హైడ్రాను వేరు చేసి కూడా చూడలేమని ఆయన చెప్పారు. మూసీని ప్రక్షాళనకు వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం ఎవరు అడ్డం వచ్చినా వారిని తొక్కుకుంటూ ముందుకు వెళ్లాతామనే ధోరణిలో ఉండడం సరైంది కాదని శ్రీనివాస్ అన్నారు. నల్లగొండ రైతులు ఇటు హైదరాబాద్ ప్రజల మధ్య తగదాలు సృష్టించే విధంగా ప్రభుత్వం చర్యలు ఉండడం ఎవరికీ మంచింది కాదన్నారు. ఈ అంశంలో సిపిఐ మరింత కీలక పాత్ర పోషించడం ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించాలని శ్రీనివాస్ కోరారు.

పీపుల్స్ హైదరాబాద్ ప్లాన్ అవసరం :కె. నాగేశ్వర్

ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ ప్రాజెక్ట్ చేపట్టాలన్నా ముందు డిపిఆర్ రూపొందించాల్సి ఉండగా అవేమి చేపట్టకుండా నేరుగా ప్రాజెక్టు అమలుకు చర్యలు తీసుకోవడం అవివేకమన్నారు. మూసీ ప్రాజెక్టు డిపిఆర్‌ను ముందు రూపొందించి, దానిని ప్రజల మధ్య పెట్టి దానిపై విస్తృతస్థాయిలో చర్చించి, తద్వారా వచ్చిన ప్రజాభిప్రాయం మేరకు మూసీ పునరుజ్జీవనం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. హైడ్రా కమిషనర్ కంటే ముందు రిహాబిలిటేషన్ (పునరావాస) కమిషనర్‌ను ప్రభుత్వం నియమించాల్సిందన్నారు. పౌరసమాజం, అనుభవజ్ఞులతో చర్చించి పీపుల్స్ హైదరాబాద్ ప్లాన్‌ను ప్రభుత్వం రూపకల్పన చేసి సమాజం ముందు చర్చకు పెట్టాలని సూచించారు.



బాధితులకు అండగా ఉంటాం : కె.నారాయణ

డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కోసం సిపిఐ ఇరవై ఏళ్లుగా పోరాడుతోందన్నారు. మూసీ నది ప్రక్షాళనకు సిపిఐ ఎంత చిత్తశుద్ధితో కట్టుబడి ఉందో ఈ ప్రక్రియలో ఒక్క కుటుంబానికి కూడా అన్యాయం జరిగినా అంతే ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

మూసీపునరు జ్జీవనానికి సమగ్ర ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందిస్తాం : కూనంనేని సాంబశివరావు

కూనంనేని సాంబశివరావు అధ్యక్ష పన్యాసం చేస్తూ మూసీ పునరుజీవానికి సిపిఐ కట్టుబడి ఉందని, ఇదే సమయంలో బాధితులకు సరైన న్యాయం జరగాల్సిందేనన్నారు. మూసీ బాధితులు, హైడ్రా బాధితులను అన్ని విధాలుగా ఆదుకున్న తర్వాతే ఏ చర్యలైనా తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన పలు ప్రతిపాదనలను సిపిఐ ఇప్పటికే సిద్ధం చేసిందని ఆయన వెల్లడించారు. ''నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న ఇళ్లను తొలగించి నిరుపేదలకు సమగ్రమైన పరిహారం అందజేయాలి. స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లను కట్టుకున్న మధ్యతరగతి ప్రజలకు పూర్తి నష్ట పరిహారం ఇవ్వాలి. ముందుగా బాధితులతో ప్రభు త్వం చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలి. అక్రమంగా పాట్లు, ఇళ్లు అమ్మిన వారిపై చర్యలు తీసుకుని వారి నుంచి ఆ సొమ్మును రికవరీ చేసి బాధితులకు అందజేయాలి'' అనే తదితర పలు ప్రతిపాదనలను సిపిఐ ఇప్పటికే సిద్ధంచేసిందన్నారు. సదస్సు ద్వారా వక్తలు, బాధితులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను క్రోడీకరించి మరింత సమగ్రమైన ప్రతిపాదనలను రూపొందించి సిపిఐ నాయకులు, మేధావులతో కూడిన ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని స్వయంగా కలిసి అందజేయనున్నట్లు సాంబశివరావు చెప్పారు.

ముందు ప్రభుత్వం మాగోడు పట్టించుకోవాలి : పలువురు బాధితులు

తొలుత మూసీ బాధితుడు ప్రసాద్ మాట్లాడుతూ చైతన్యపురిలో 20 ఏళ్ల కింద తాను కొనుగోలు చేసిన స్థలం మూసీ పరివాహక ప్రాంతం(ఎఫ్‌టిఎల్)లోకి వస్తుందా లేదా అని అధికారుల వద్దకు వెళ్లి విచారించానని, ఇందుకు సంబంధించి ఏలాంటి సమచారం లేదని అధికారులు సమాధానం చెప్పారన్నారు. ఈ తర్వాతే తాను ఇళ్లు కట్టుకున్నానని, ఇప్పుడు అధికారులు వచ్చి ఇది అక్రమం అంటూ మార్కు చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. మరో బాధితుడు చంద్ నాయక్ మాట్లాడుతూ 'మా బతుకులు బాగు పడకున్నా కోట్ల మంది జీవితాలు బాగుపడుతారంటే తాము త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నాం. తనకు 600 గజాలు స్థలం ఉంది. దీనికి నష్ట పరిహారంగా ఏమి ఇస్తుందో ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికలు సిద్ధంచేసి న్యాయబద్ధమైన పరిహారంఅందజేస్తే వదిలివేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని చెప్పారు. అమీన్‌పూర్‌కు చెందిన హైడ్రా బాధితుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తాను స్థలం కొనుగోలు చేసే ముందు 40 ఏళ్ల కింద నుంచి ఉన్న ఈసిలను పరిశీలించిన తర్వాత ఇళ్లు కొన్నానని, ఇప్పుడు అధికారులు అకస్మాత్తుగా వచ్చి అక్రమమని నోటీసులు ఇచ్చిన మరసటి రోజే తమ ఇంటిని కూల్చివేసి తమ కుటుంబాన్ని రోడ్డు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పరిరక్షణ అసోసియేషన్ కన్వీనర్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టనున్న మూసీ పునరుజ్జీవనం కార్యక్రమంలో నగరం వెలుపల ఉన్న ప్రాంతాల రైతులను, మూసీ పరిరక్షణ నాయకులను భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ పసుపుబోర్డు ఏర్పాటు చేయాలి

కేంద్రానికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్ : నిజామాబాద్ జిల్లాలో తక్షణమే జాతీయ పసుపుబోర్డు ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు కేంద్రానికి లేఖ రాసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు అనేది పసుపు రైతుల చిరకాల ఆకాంక్ష అన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర పసుపు రైతుల ప్రయోజనాలపై సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో పసుపు బోర్డు ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం చేసిందని తెలిపారు. రాష్ట్రంలో పసుపు పండించే జిల్లాలలో ప్రధానమైన నిజామాబాద్ పసుపు రైతులు గత 10 ఏళ్లుగా పసుపు మద్ధతు ధర కోసం , జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతునే ఉన్నారని మంత్రి చెప్పారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర పసుపు రైతులను బలోపేతం చేయడం కోసం పసుపు సాగు విస్తీర్ణం పెంచడానికి, పసుపు అనుబంధ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారుచేసి, ఎగుమతి అవకాశాలు పెంచడానికి, పసుపు రైతులు కోరుకుంటున్నట్లుగా రైతుల సంక్షేమం కోసం జాతీయ పసుపు బోర్డును తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో 3,300 ఎకరాలలో కొబ్బరి తోటలు సాగులో ఉన్నాయని, అందులో అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడం జిల్లా (1757 ఎకరాలలో), ఖమ్మం జిల్లా (696 ఎకరాలలో)ల నుండే 75 శాతం కొబ్బరితోటలు సాగులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ జిల్లాలలోని కొబ్బరి రైతులు కొబ్బరి ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, అక్కడ కొబ్బరితోటల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడంలో ప్రత్యేకంగా రీజనల్ కొకనట్ డెవలప్ మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని లేఖ ద్వారా కోరడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వీటితో పాటు 91,200 హెక్టార్లలో పామ్ ఆయిల్ సాగు చేయడమే కాకుండా ప్రతి ఏటా కొత్తగా 40వేల హెక్టార్లలో సాగు చేసేందుకు ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. పామ్ ఆయిల్ సాగులో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యేకంగా ప్రాంతీయ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసి, పామ్ ఆయిల్ రంగంలో రైతులకు అవసరమైన శాస్త్రీయ,సాంకేతిక సలహాలు సూచనలు అందించాలని మంత్రి లేఖ ద్వారా కేంద్రాన్ని కోరారు.

శ్రీలంకలో పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

తక్కువ ఓట్లు పోలైనట్లు అంచనా, దేశవ్యాప్తంగా 13,314 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ జరిగింది. శ్రీలంక ద్వీపంలోని 2.1 కోట్ల జనాభాలో 1.7 కోట్లకు పైగా అర్హులైన ఓటర్లు ఉన్నారు. వీ